అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

ఆదివారం 08-01-2023 సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 8 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు వెల : 6.50


మాట్లాడుతున్న మరియం ధావలే

మహిళా పోరాటాలు మరింత పెరగాలి

ఐద్వా మహాసభలో నాయకుల పిలుపు

వివరాలు 10లో..

రాజ్యాంగ విలువలన్నీ నిర్వీర్యం

'హిందూ రాష్ట్ర' దిశగా....





- సెక్యులర్ డెమోక్రటిక్ రిపబ్లిక్ భావనకు తీవ్ర ముప్పు
- "రాజ్యాంగం పరిరక్షణ-ప్రజాస్వామ్య పరిరక్షణ" సదస్సులో జస్టిస్ గోపాల గౌడ

న్యూఢిల్లీ : దేశంలో మతోన్మాద హిందూ శక్తులు అధికారంలోకి వచ్చిన ఎనిమిదేండ్లలో ఫెడరలిజంతో సహా రాజ్యాంగ ప్రాథమిక విలువలు నిర్వీర్యం చేశారని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ విమర్శించారు. ఫాసిస్ట్ హిందూ దేశాన్ని సృష్టించే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. సెక్యులర్ డెమోక్రటిక్ రిపబ్లిక్ భావనకు కూడా తీవ్ర ముప్పు పొంచి ఉందన్నారు. శనివారం నాడిక్కడ ఇండియన్ సొసైటీ ఆఫ్ ఇంటర్నేషనల్ లాలోని వికె కృష్ణ మీనన్ భవన్‌లో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు), ఢిల్లీ జర్నలిస్ట్ యూనియన్ (డీయూజే), డెమోక్రటిక్ టీచర్స్ ఫ్రంట్ (డీటీఎఫ్) సంయుక్తంగా నిర్వహించిన "రాజ్యాంగం పరిరక్షణ-ప్రజాస్వామ్య పరిరక్షణ" జాతీయ సదస్సును జస్టిస్ గోపాల గౌడ ప్రారంభించారు. రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలుగా కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు నిర్వచించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే భావనలు తీవ్రమైన ముప్పును ఎదుర్కొంటున్నాయని అన్నారు. మతపరమైన మైనారిటీలు, దళితులు, వెనుకబడిన వర్గాలు, గిరిజనులు కూడా భయంతో జీవిస్తున్నారని తెలిపారు. మతం ఆధారంగా పౌరసత్వం, అయోధ్య తీర్పు నుంచి శక్తివంతమై జ్ఞాన్‌వాపి మసీదుతో సహా తమ హక్కులను స్థాపించడానికి మతోన్మాద హిందూ శక్తుల ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని, కోవిడ్ కాలంలో దేశంలో మిలియనీర్ల సంఖ్య కూడా పెరిగిందని తెలిపారు. గవర్నర్లు కేంద్రానికి సాధనాలుగా మారారనీ, ఫెడరలిజాన్ని తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. కొలీజియం వ్యవస్థను నాశనం చేయడమే కేంద్ర ప్రయత్నమని అన్నారు. దేశంలో స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికలను చూడలేమని జస్టిస్ గౌడ అన్నారు. ఇటీవల జరిగిన గుజరాత్, యూపీ, బీహార్ ఎన్నికలు తటస్థంగా ఉన్నాయని చెప్పలేమనీ, గుజరాత్‌లో ప్రధాని మోడీ ర్యాలీలకు కూడా ఎన్నికల షెడ్యూల్ ఇవ్వకుండా కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎన్నికల కమిషన్‌తో పాటు సిబిఐతో సహా అన్ని రాజ్యాంగ సంస్థలు కూడా కేంద్ర ప్రభుత్వానికి సాధనాలుగా మారాయని విమర్శించారు.

పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్నారు

హత్రాస్ ఘటనను నివేదించేందుకు వెళ్లిన మలయాళీ జర్నలిస్టు సిద్ధిక్ కప్పన్‌కు అన్యాయం జరిగిందని గౌడ స్పష్టం చేశారు. బాంబే హైకోర్టులో బెయిల్ పిటిషన్ పెండింగ్‌లో ఉండగా, బీజేపీ మద్దతుదారు అర్నాబ్ గోస్వామికి సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిందనీ, తొలిత సిద్ధిక్ కప్పన్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా అలహాబాద్ హైకోర్టుకు వెళ్లమని సుప్రీంకోర్టు చెప్పిందని జస్టిస్ గౌడ తెలిపారు. దేశంలో పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి భయపడి చాలా మీడియా సంస్థలు మౌనంగా ఉన్నాయని, 2014కి ముందు సీబీఐని పంజరంలో బంధించిన చిలుక అని చెప్పిన సుప్రీంకోర్టు ఆ తరువాత చలించలేదన్నారు. ఎనిమిదేండ్ల సుప్రీంకోర్టు కార్యకలాపాలపై కూడా తాను అసంతృప్తిగా ఉన్నానని మాజీ న్యాయమూర్తి జస్టిస్ గౌడ అన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్, ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రేఖా శర్మ, మాజీ అడిషనల్ సొలిసిటర్ జనరల్ రాజు రామచంద్రన్, లాయర్స్ యూనియన్ ఆల్ ఇండియా అధ్యక్షుడు, రాజ్యసభ ...5లో

2.2 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు

దేశ రాజధాని ఢిల్లీని వణికిస్తున్న చలితీవ్రత



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో చలితీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నది. ఢిల్లీలో శనివారం రోజు 2.2 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్టు భారత వాతావరణశాఖ వెల్లడించింది. ఉష్ణోగ్రతలు పడిపోవడంతో.. ఢిల్లీని దట్టమైన పొగమంచు కప్పేస్తున్నది. తీవ్రమైన చలి కారణంగా... 36 రైళ్లు గంట నుంచి ఏడుగంటల ఆలస్యంగా నడవనున్నాయని రైల్వే అధికారి వెల్లడించారు. దట్టమైన పొగమంచు వల్ల ఇందిరిగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో 25 మీటర్లు, నైరుతి ఢిల్లీలోని పలంలో 50 మీటర్ల దృశ్యమాన స్థాయిని నమోదు చేసినట్టు ఐఎండీ పేర్కొంది. అలాగే ఢిల్లీలోని లోధి రోడ్‌లో 2, అయనగర్ 3.4, రిడ్జ్ వాతావరణ కేంద్రం 1.5 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్టు వాతావరణశాఖ వెల్లడించింది.

రాష్ట్రంలో పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో రెండు, మూడు రోజుల నుంచి చలితీవ్రత బాగా పెరుగుతున్నది. రాష్ట్రం మీదుగా ఈశాన్యం దిశ నుంచి గాలులు వీస్తున్నాయి. రాత్రిపూట ఉష్ణోగ్రతలు భారీ స్థాయిలో పడిపోతున్నాయి. వచ్చే మూడు రోజుల పాటు చాలా జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు ఐదు నుంచి పది డిగ్రీల మేరకే నమోదయ్యే అవకాశం ఉంది. తెలంగాణ ప్లానింగ్,డెవలప్‌మెంట్ సొసైటీ నివేదిక పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. సోమ, ఆదివారాల్లో చలితీవ్రత మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది... 5లో

ఉన్నత విద్యా రంగాన్ని దెబ్బ తీసే చర్యలు

విదేశీ విద్యపై యూజీసీ చర్యల పట్ల సీపీఐ(ఎం) ఖండన



న్యూఢిల్లీ : విదేశీ విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థలు భారత్‌లో క్యాంపస్‌లను ఏర్పాటు చేసుకునేందుకు, 90 రోజుల అప్రూవల్ క్రమం పూర్తయిన తర్వాత టీచర్లను రిక్రూట్ చేసుకోవడానికి, ఫీజులు నిర్ణయించుకోవడానికి వాటికి స్వేచ్ఛను కల్పిస్తూ యూజీసీ అనుమతినివ్వడాన్ని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో తీవ్రంగా వ్యతిరేకించింది. ఇది, అధిక ఫీజులను వసూలుచేసే కేంద్రాలను, దేశంలో ఉన్నత విద్యా వ్యవస్థ నిర్మాణాన్ని మరింతగా దెబ్బతీసే సంస్థలను స్థాపించడానికి దారి తీస్తుందని హెచ్చరించింది. ఇటువంటి క్యాంపస్‌ల ఏర్పాటుకు సంబంధించిన కార్యాచరణ వివరాలను చూసినట్లైతే, దేశీయ, విదేశీ విద్యార్థులను చేర్చుకోవడానికి అవి, తమ సొంత అడ్మిషన్ క్రమాన్ని, ప్రామాణికాలను తామే రూపొందించుకోవచ్చు. తమ ఫీజుల వ్యవస్థ ఎలా వుండాలో అవే నిర్ణయించుకోగలిగే స్వయంప్రతిపత్తి వాటికి వుంటుంది. భారతీయ విద్యా సంస్థలపై విధించిన ఎలాంటి పరిమితులు విదేశీ క్యాంపస్‌లకు ...5లో

అభ్యంతరాలు ఇవ్వండి..

ఆందోళనలు వద్దు

ఇది డ్రాఫ్ట్ మాత్రమే.. మార్పులు, చేర్పులకు అవకాశం

- మాస్టర్‌ప్లాన్‌పై కలెక్టర్ జితేశ్ పాటిల్ ప్రెస్‌మీట్



నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

మాస్టర్‌ప్లాన్‌పై అభ్యంతరాలు ఉంటే జనవరి 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు వరకు ఇవ్వొచ్చుని.. ఆందోళనలు చేయొద్దని కామారెడ్డి కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ తెలిపారు. ఇది డ్రాఫ్ట్... 5లో


మెస్రం వంశీయులు నాగోబా మహాపూజకు గంగాజలం కోసం గోదావరి హస్తిన మడుగుకు బయలుదేరారు. పాదయాత్రలో భాగంగా జైనూర్ మండలంలోని లేండిజాలలో బస చేసి శనివారం అక్కడి నుంచి బయలుదేరారు.

ఫాసిజంపై పోరుకు

అవకాశాలు


పోరాటాలతో పాలకుల వెనకడుగు



- పోరాటాలన్ని ఒకే వేదికగా జరగాల్సిన పని లేదు
- విరసం సాహిత్య పాఠశాలలో ఆకార్ పటేల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'ఫాసిజంపై పోరాటానికి భారతదేశంలో అవకాశాలింకా ఉన్నాయి. పలు పోరాటాల సందర్భంగా హిందుత్వ పాలకులు వెనకడుగు... 5లో



ఎంసెట్ కన్వీనర్‌గా బి డీన్‌కుమార్

- ఎడ్‌సెట్ మినహా అన్ని సెట్లకూ కొత్త కన్వీనర్లు
- ఉన్నత విద్యామండలి వెల్లడి


బి డీన్‌కుమార్


శ్రీరామ్ వెంకటేశ్


పి వరలక్ష్మి


బి రవీంద్రరెడ్డి


బి విజయలక్ష్మి


ఎ రామకృష్ణ


రాజేశ్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ సహా వివిధ వృత్తి విద్యా, ఉన్నత విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ప్రవేశ పరీక్షలను నిర్వహించే విశ్వవిద్యాలయాలు, కన్వీనర్లను ఉన్నత విద్యామండలి ఖరారు చేసింది. ఎడ్‌సెట్ మినహా అన్ని సెట్లకూ కొత్త కన్వీనర్లను నియమించింది. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయినా ఉన్నత విద్యామండలి కన్వీనర్లను మార్చడం చర్చనీయాంశంగా మారింది. ప్రవేశ పరీక్షలు నిర్వహించే విశ్వవిద్యాలయాలు, కన్వీనర్ల పేర్లను ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి శనివారం ప్రకటించారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్ నిర్వహణ బాధ్యతను జేఎన్టీయూ హైదరాబాద్‌కు మళ్లీ అప్పగించారు. అయితే గతేడాది కన్వీనర్‌గా కొనసాగిన ఎ గోవర్ధన్ స్థానంలో జేఎన్టీయూ హైదరాబాద్ సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ బి డీన్‌కుమార్‌ను నియమించారు. ఎంటెక్, ఎంఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్ గతేడాది ఓయూ నిర్వహించగా, ఇప్పుడు జేఎన్టీయూ హైదరాబాద్‌కు అప్పగించారు. పీజీఈసెట్ కన్వీనర్‌గా జేఎన్టీయూ హైదరాబాద్ గణితం విభాగం ప్రొఫెసర్ బి రవీంద్రరెడ్డి నియమితులయ్యారు. ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్ నిర్వహణ ...5లో

తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా

మెట్టురవి, నారాయణ

- గౌరవ సలహాదారుగా ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి, గౌరవాధ్యక్షులుగా జె.వెంకటేశ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ యూనివర్సిటీస్ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మెట్టురవి, నారాయణ ఎన్నికయ్యారు. ఆ సంఘానికి గౌరవ సలహా దారులుగా ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, గౌరవాధ్యక్షులుగా జె.వెంకటేశ్ ఉండనున్నారు. శనివారం ఈ మేరకు జె.వెంకటేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. 33 మందితో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నట్టు తెలిపారు. కోశాధికారిగా సలార్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, అమీర్, చిరంజీవి, సహాయ కార్యదర్శులుగా మధు, మహేందర్, రాగుల రమేష్, జగదీష్‌లతో పాటు మరో నలుగురు ఆఫీస్ బేరర్లు, కో-ఆప్షన్ ఉండనున్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా సతీష్, ఎడ్ల రమేష్, పెండ్యాల రవి, ఆకుతోట రాంచందర్, దేశిని రవి, శోభ, దాసరి యాకమ్మ, సతీష్, విజయలక్ష్మి, సమ్మయ్య, రామకృష్ణ, ఏడుగురు కో-ఆప్షన్ సభ్యులతో కలిపి మొత్తం 33 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది.

గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో మెనూ ఛార్జీలు పెంచాలి

- సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థలు, వివిధ రకాల సంక్షేమ హాస్టళ్లలో మెనూ ఛార్జీలను పెంచాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు శనివారం ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, వివిధ రకాల సంక్షేమ హాస్టళ్లలో 2015, ఆగస్టులో అప్పటి నిత్యావసర ధరల ప్రకారం మెనూ ఛార్జీలను నిర్ణయించారని తెలిపారు. ఏడేండ్లు పూర్తయినా పాత మెనూయే కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. అన్ని రకాల నిత్యావసర సరుకుల ధరలు పెరిగాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే మెనూతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం సాధ్యం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకనుగుణంగా మెనూ ఛార్జీలను ఇప్పటికే పెంచుతారని ఆశించామని తెలిపారు. కానీ ఇప్పటి వరకూ పెంచలేదని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ జోక్యం చేసుకుని వివిధ సంక్షేమ హాస్టళ్లు, రాష్ట్ర గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో పెరిగిన నిత్యావసర ధరలకనుగుణంగా మెనూ ఛార్జీలను ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

ఫొటోల మార్ఫింగ్ కేసులో నిందితుల అరెస్ట్

నవతెలంగాణ-హయత్‌నగర్

మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినుల ఫొటోలు మార్ఫింగ్ చేసి వేధిస్తున్న నలుగురు నిందితులను ఘట్‌కేసర్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం ఎల్ బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో నిందితుల వివరాలను రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ మీడియాకు వెల్లడించారు. గుంటూరు జిల్లాకు చెందిన చొప్పర లక్ష్మి గణేష్, మేడ ప్రదీప్, విజయవాడకు చెందిన బాలం సతీష్, చవల దుర్గా ప్రసాద్‌ను ఈ కేసులో అరెస్టు చేశారు. ముందుగా వారు ఒక అమ్మాయిని పరిచయం చేసుకుని బ్లాక్ మెయిల్ చేసి ఆమె ద్వారా ఇతర విద్యార్థినుల ఫోన్ నెంబర్లు సేకరించారు. అనంతరం సామాజిక మాధ్య మాల్లో గ్రూపులు ఏర్పాటు చేసి అమ్మాయిలను వేధి స్తున్నారు. కాలేజీ విద్యార్థినులు, యాజమాన్యం ఫిర్యా దుతో నిందితులను పోలీసులు అరెస్టు చేసి 4 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు.

నేడు హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సు

ఏప్రిల్ 5 చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయండి

- సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మికసంఘం పిలుపు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఆదివారం నాడు హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్టు సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం నేతలు తెలిపారు. కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఏప్రిల్ ఐదో తేదీన తలపెట్టిన చలో పార్ల మెంట్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్ లోని సీఐటీయూ రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్వీరమ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్లనే దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిందనీ, దీనివల్ల నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. రైతులకు కనీస మద్దతు ధర, ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని చేయాలని కోరారు. విద్యుత్ సవరణ చట్టం, నూతన విద్యావిధానం, ఎమ్‌వీ యాక్టులను వ్యతిరేకిస్తూ ఆదివారం నాడు రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పై డిమాండ్లపై వచ్చే మూడు నెలల పాటు గ్రామ, మండల స్థాయిలో విస్తృత స్థాయి ప్రచారం జరపాలని నిర్ణయించినట్టు తెలిపారు.

బీజేపీ, వీహెచ్‌పీ నాయకులను అరెస్టు చేయాలి

- ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిపై దాడి అమానుషం :ప్రొఫెసర్ హరగోపాల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై దాడి చేసిన బీజేపీ, వీహెచ్‌పీ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని విద్యాపరిరక్షణ కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని ఎస్‌ఎస్‌ఎస్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఉపాధ్యాయుడి విధులకు ఆటంకం కల్పించిన ఘటనకు బీజేపీ రాష్ట్ర శాఖ బాధ్యత వహించాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి విచారణను త్వరితగతిన పూర్తి చేసి నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ వినాయక చవితికి చందా అడిగితే ఇవ్వలేదనే దురుద్దేశంతోనే సంఘ్‌పరివార్ శక్తులు ఉద్దేశపూర్వకంగా మల్లికార్జున్‌పై దాడి చేశాయని తెలిపారు. అన్యమత ప్రచారం చేస్తున్నాడనీ, దేవుళ్లను కించపరు స్తున్నాడనే నెపంతో అవమాన కరంగా హింసించారన్నారు. ప్రొఫెసర్ చక్రధర్ రావు మాట్లాడుతూ చట్టా న్ని తమ చేతుల్లోకి తీసుకోవడమేంటని ప్రశ్నిం చారు.పీఓడబ్ల్యు అధ్యక్షులు జి ఝాన్సీ మాట్లాడుతూ ఇలాంటి అమానవీయ ఘటనలను ప్రభుత్వం పునరావృతం కాకుండా చూడాలనీ, లేదంటే..ఆ పని ప్రజాసంఘాలే చేపడతాయని తెలిపారు. టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్, డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సోమన్న మాట్లాడుతూ ఉపాధ్యాయ హక్కులను హరించే విధంగా మతోన్మాద మూకలు వ్యవహరించడం చట్ట విరుద్ధమని తెలిపారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహేష్, శ్రీకాంత్, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయి రెడ్డి, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు శంకర్, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు యాదగిరి, నాస్తిక సంఘం నాయకులు జీడి సారయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం శ్యామ్, జన్నారాపు రాజేశ్వర్, హైదరబాద్ జిల్లా కార్యదర్శి శ్రీను, ఉపాధ్యక్షుడు రాకేష్ పులి కల్పన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌ఆర్టీసీ బస్సులకు టోల్ ప్లాజాల వద్ద ప్రత్యేక లైన్

- సంక్రాంతికి ప్రజలను త్వరగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఏర్పాట్లు
- బస్ భవన్, ఎంజీబీఎస్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్ల ఏర్పాటు : వీసీ సజ్జనార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సంక్రాంతి పండుగకు సొంతూర్లకు వెళ్లే ప్రజలను వీలైనంత త్వరగా గమ్యస్థానాలకు చేర్చేందుకుగానూ టోల్‌గేట్ల వద్ద ఆర్టీసీ బస్సుల కోసం ప్రత్యేక లైన్ ఏర్పాటు చేసినట్టు టీఎస్‌ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్ తెలిపారు. పండుగను పురస్కరించుకుని 4,233 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్టు ప్రకటించారు. ప్రతి టోల్‌గేటు వద్ద ఆరుగురు ఆర్టీసీ సిబ్బంది ఉంటారని పేర్కొన్నారు. బస్‌భవన్, ఎంజీబీఎస్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రధాన మార్గాల్లోని టోల్‌ప్లాజా వద్ద టీఎస్‌ఆర్టీసీ బస్సులకు ప్రత్యేక లైన్లు కేటాయించాలని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్‌ఏఐ), తెలంగాణ ఆర్ అండ్ బీ విభాగాలకు లేఖలు రాయగా ఈ నెల పదో తేదీ నుంచి 14 వరకు అనుమతి లభించిందని వివరించారు. రద్దీ ఎక్కువగా ఉండే హైదరాబాద్-విజయవాడ మార్గంలోని పంతంగి, కొర్లపహాడ్, హైదరాబాద్-వరంగల్ మార్గంలోని గూడూరు, హైదరాబాద్-సిద్దిపేట మార్గంలోని దుద్దేడ, హైదరాబాద్-నిజామాబాద్ మార్గంలోని మనోహరబాద్, హైదరాబాద్-కర్నూలు మార్గంలోని రాయికల్ టోల్ ప్లాజాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశామనీ, ప్రతిచోటా ఆరుగురు ఆర్టీసీ సిబ్బంది మూడు షిఫ్ట్‌ల్లో 24 గంటలపాటు విధులు నిర్వహించనున్నారని తెలిపారు.



సువాసనలు వెదజల్లే వెండి చీర....

- మంత్రి కేటీఆర్ ఆవిష్కరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నేతన్న కళాకారుల ప్రతిభకు పుట్టినిల్లయిన సిరిసిల్లలో నేత కళాకారుడు నల్లా విజయ్ మరొక అద్భుతమైన కళను ఆవిష్కరించారు. ఇప్పటికే తన నేత ఉత్పత్తులతో దేశం దృష్టిని ఆకర్షిస్తున్న విజయ్ ఈసారి సువాసనలు వెదజల్లే వెండి చీరలను మగ్గంపై నేశారు. నేత కళాకారుల ప్రతిభను వెన్నుతట్టి ప్రోత్సహించే మంత్రి తారక రామారావు చేతుల మీదుగా ఆ వెండి చీరలను ఆవిష్కరింపజేశారు. సుగంధ ద్రవ్యాలు, వెండితో తాను చీరను తయారు చేసినట్టు మంత్రి కేటీఆర్‌కు తెలిపిన విజయ్, దాదాపు నెలన్నర రోజులపాటు ఈ చీరపైనే పని చేసినట్టు చెప్పారు. ఇప్పటిదాకా విజయ్ నేసిన వస్త్ర ఉత్పత్తులకు సంబంధించిన వివరాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు.నేత కళాకారుడు విజయ్‌తో మాట్లాడిన మంత్రి కేటీఆర్, అతని కళా నైపుణ్యాన్ని ప్రశంసించారు. తెలంగాణ నేతన్నల అనితర సాధ్యమైన, అద్భుతమైన ప్రతిభకు విజయ్ నిదర్శనమని కొనిడాయారు. సిరిసిల్లకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అభిలాషించారు. విజయ్ కు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తానని హామీ ఇచ్చారు.

ఆర్టీసీ కార్మికులకు జనవరి జీతంతో నాలుగు శాతం డీఏ చెల్లింపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

టీఎస్‌ఆర్టీసీ కార్మికులకు నాలుగు శాతం డీఏను 2023 జనవరి నెల జీతంతో కలిపి ఇవ్వాలని(తెలంగాణ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (టీఎస్‌ఆర్టీసీ) యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

- విద్యార్థి, నిరుద్యోగ నేత చనగాని దయాకర్



నవతెలంగాణ-ఓయూ

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని విద్యార్థి, నిరుద్యోగ నేత చనగాని దయాకర్ డిమాండ్ చేశారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట నిరుద్యోగులు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ 2014 నుంచి పారదర్శకత లేని నోటిఫికేషన్‌లతో, అవగాహన లేని అధికారులతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడు తున్నారని విమర్శించారు. ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించాలని నిరు ద్యోగులు కష్టపడుతుంటే.. కొత్త నిబంధనలు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ అవినీతి అక్రమ పాలనపై నిరుద్యోగ విద్యార్థులు గళం ఎత్తాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష రాజకీయ పార్టీలు కూడా కేసీఆర్ తీరును ఖండించాలని కోరారు. చనిపోయిన నిరుద్యోగ అభ్యర్థులకు సంబంధించి ఆయా కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం చిన్నగాని దయాకర్, నాయకులు మేడా శ్రీనివాస్, నాయక్, రాష్ట్ర నిరుద్యోగ విద్యార్థి జేఏసీ చైర్మెన్ భీంరావు నాయక్, జేఎల్, డీఎల్ అభ్యర్థి గిరిజన సంఘ నాయకుడు కొర్ర ఈశ్వర్ లాల్ నాయక్ తదితరులను పోలీసులు అరెస్టు చేసి ఓయూ పీఎస్‌కు తరలించారు.



బ్యాట్‌తో సూర్య ప్రతాపం, బంతితో బౌలర్ల సమిష్టితత్వం భారత్‌కు ఏకపక్ష విజయాన్ని కట్టబెట్టాయి. సూర్యకుమార్ యాదవ్ (112 నాటౌట్) అజేయ సెంచరీతో విశ్వరూపం చూపించగా రాజ్‌కోట్‌లో టీమ్ ఇండియా రాజసం చూపించింది. నిర్ణయాత్మక మ్యాచ్‌లో శ్రీలంకపై 91 పరుగులతో ఘన విజయం సాధించింది. టీ20 సిరీస్‌ను 2-1తో సొంతం చేసుకుంది. భారత్, శ్రీలంక తొలి వన్డే మంగళవారం గువహటిలో జరుగనుంది.

మిస్టర్ 360 అజేయ శతకం

సూర్య పంజా

- రాణించిన త్రిపాఠి, గిల్, అక్షర్
- నిర్ణయాత్మక టీ20లో భారత్ గెలుపు

2-1తో టీ20 సిరీస్ కైవసం

నవతెలంగాణ-రాజ్‌కోట్ : ఉత్కంఠ టీ20 సిరీస్‌కు ఏకపక్ష ముగింపు. చివరి టీ20లో భారత్ 91 పరుగుల తేడాతో గెలుపొందగా శ్రీలంకపై టీ20 సిరీస్ 2-1తో టీమ్ ఇండియా వశమైంది. సూర్యకుమార్ యాదవ్ (112 నాటౌట్, 51 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సులు) అజేయ శతక విధ్వంసంతో కదం తొక్కాడు. శుభ్‌మన్ గిల్ (46, 36 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లు), రాహుల్ త్రిపాఠి (35, 16 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్స్‌లు), అక్షర్ పటేల్ (21 నాటౌట్, 9 బంతుల్లో 4 ఫోర్లు) ధనాధన్ ఇన్నింగ్స్‌లతో చెలరేగారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 229 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇక ఛేదనలో శ్రీలంక చేతులెత్తేసింది. భారత బౌలర్ల మెరుపులతో 16.4 ఓవర్లలో 137 పరుగులకే కుప్పకూలింది. మెండిస్ (23), డిసిల్వ (22), శనక (23) మాత్రమే చెప్పుకోదగిన పరుగులు చేశారు.

శ్రీలంక ఢమాల్ : 230 పరుగుల ఛేదనలో శ్రీలంక 137 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లు దూకుడుగా 44 పరుగులు జోడించినా.. ఆ తర్వాత ఏ బ్యాటర్ క్రీజులో నిలువలేదు. అర్షదీప్ (3/20), పాండ్య (2/30), మాలిక్ (2/31), చాహల్ (2/30) విజృంభించారు. క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయిన శ్రీలంక ఏ దశలోనూ లక్ష్యం దిశగా సాగలేదు. 96/5తో మ్యాచ్‌పై ఆశలు ఆవిరి చేసుకున్న శ్రీలంక.. 16.4 ఓవర్లలోనే పోరాటం ముగించుకుంది.

త్రిపాఠి దూకుడు : టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్ ఇషాన్ కిషన్ (1) తొలి ఓవర్లోనే నిష్క్రమించాడు. రజిత వేసిన రెండో ఓవర్‌ను శుభ్‌మన్ గిల్ (46) మెయిడిన్ ఓవర్‌గా ఆడాడు. దీంతో పవర్‌ప్లేలో విలువైన రెండు ఓవర్లలో భారత్ వెనుకంజ వేసింది. నం.3 బ్యాటర్ రాహుల్ త్రిపాఠి (35) మూడో ఓవర్ నుంచి ఎదురుదాడి మొదలెట్టాడు. మధుశంకపై రెండు ఫోర్లు, ఓ సిక్సర్ బాదటంతో భారత్ ట్రాక్‌పైకి వచ్చింది. రజిత మరో ఓవర్‌లో బౌండరీ లేకుండా కట్టడి చేశాడు. ఈ సారి తీక్షణపై దండెత్తిన త్రిపాఠి ఏకంగా మూడు ఫోర్లు కొట్టాడు. కరుణరత్నెపై వరుస సిక్సర్లు బాదిన త్రిపాఠి ధనాధన్ జోష్ తీసుకొచ్చాడు. కానీ అదే ఓవర్లో వికెట్ కోల్పోయాడు. పవర్‌ప్లే ముగిసే సరికి భారత్ 53/2తో మెరుగైన స్థితిలో నిలిచింది.

సూర్య షో : పవర్‌ప్లేలో చివరి బంతిని ఎదుర్కొన్న సూర్య కుమార్ (112 నాటౌట్) సునామీ ముంగిట నిశ్శబ్దం తరహాలో తొలి బంతికి పరుగులేమీ చేయలేదు. ఇన్నింగ్స్ ఎనిమిదో ఓవర్లో కరుణరత్నెపై మొదలైన సూర్య సునామీ ఇక ఎక్కడా ఆగలేదు. 4, 6తో ధనాధన్ మొదలెట్టిన సూర్య.. శ్రీలంక బౌలర్లకు చుక్కలు చూపించాడు. నాలుగు ఫోర్లు, మూడు సిక్సర్లతో 26 బంతుల్లోనే అర్థ సెంచరీ పూర్తి చేశాడు. అర్థ సెంచరీ అనంతరమే మిస్టర్ 360 షో షురూ చేశాడు. తర్వాతి 50 పరుగులను 19 బంతుల్లోనే పిండుకున్న సూర్య.. సిక్సర్ల సునామీ సృష్టించాడు. తీక్షణపై రెండు, మధుశంకపై రెండు, రజితపై మరో సిక్సర్‌తో 45 బంతుల్లోనే కెరీర్ మూడో టీ20 సెంచరీ సాధించాడు. 40 బంతుల్లోనే 95 పరుగులు పిండుకున్న సూర్య. మూడెంకల స్కోరుకు మరో ఐదు బంతులను తీసుకున్నాడు. ఈ సమయంలో గిల్ మరో ఎండ్‌లో సూర్యకు చక్కగా సహకరించాడు. నెమ్మదిగా ఆడినా వేగం పుంజుకున్న గిల్ అర్థ సెంచరీ ముంగిట వికెట్ కోల్పోయాడు. కెప్టెన్ హార్దిక్ పాండ్య (4), దీపక్ హుడా (4) వెన్వెంటనే నిష్క్రమించినా.. అక్షర్ పటేల్ (21 నాటౌట్) జతగా భారత్‌కు భారీ స్కోరు అందించాడు. అక్షర్ నాలుగు బౌండరీలతో విశ్వరూపం చూపించాడు. సూర్య, అక్షర్ మెరుపులతో భారత్ 229 పరుగుల భారీ స్కోరు సాధించింది. శ్రీలంక బౌలర్లలో మధుశంక (2/55) రజిత (1/35), కరుణరత్నె (1/52), హసరంగ (1/36) వికెట్లు తీసుకున్నారు.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్ : ఇషాన్ కిషన్ (సి) డిసిల్వ (బి) మధుశంక 1, శుభ్‌మన్ గిల (బి) హసరంగ 46, రాహుల్ త్రిపాఠి (సి) మధుశంక (బి) కరుణరత్నె 35, సూర్యకుమార్ నాటౌట్ 112, హార్దిక్ పాండ్య (సి) డిసిల్వ (బి) రజిత 4, దీపక్ హుడా (సి) హసరంగ (బి) మధుశంక 4, అక్షర్ పటేల్ నాటౌట్ 21, ఎక్స్‌ట్రాలు : 6, మొత్తం : (20 ఓవర్లలో 5 వికెట్లకు) 229.

వికెట్ల పతనం : 1-3, 2-52, 3-163, 4-174, 5-189.

బౌలింగ్ : మధుశంక 4-0-55-2, రజిత 4-1-35-1, మహీశ్ తీక్షణ 4-0-48-0, కరుణరత్నె 4-0-52-1, హసరంగ 4-0-36-1.

శ్రీలంక ఇన్నింగ్స్ : నిశాంక (సి) మావి (బి) అర్షదీప్ 15, మెండిస్ (సి) మాలిక్ (బి) అక్షర్ 23, ఫెర్నాండో (సి) అర్షదీప్ (బి) పాండ్య 1, డిసిల్వ (సి) గిల్ (బి) చాహల్ 22, అసలంక (సి) మావి (బి) చాహల్ 19, శనక (సి) అక్షర్ (బి) అర్షదీప్ 23, హసరంగ (సి) హుడా (బి) మాలిక్ 9, కరుణరత్నె (ఎల్బీ) పాండ్య 0, తీక్షణ (బి) మాలిక్ 2, రజిత నాటౌట్ 9, మధుశంక (బి) అర్షదీప్ 1, ఎక్స్‌ట్రాలు : 13, మొత్తం :(16.4 ఓవర్లలో ఆలౌట్) 137.

వికెట్ల పతనం : 1-44, 2-44, 3-51, 4-84, 5-96, 6-107, 7-123, 8-127, 9-135, 10-137.

బౌలింగ్ : హార్దిక్ పాండ్య 4-0-30-2, అర్షదీప్ 2.4-0-20-3, శివం మావి 1-0-6-0, అక్షర్ పటేల్ 3-0-19-1, ఉమ్రాన్ మాలిక్ 3-0-31-2, చాహల్ 3-0-30-2.

ఆటలు

చీఫ్ సెలక్టర్‌గా చేతన్ శర్మ

- పాత కమిటీ చీఫ్‌నే కొనసాగించిన సీఏసీ
- నూతన సెలక్షన్ కమిటీ నియామకం



ముంబయి : బీసీసీఐ ఆల్ ఇండియా సీనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా చేతన్ శర్మ పున నియమితులయ్యారు. శివ సుందర్ దాస్, సలిల్ అంకోల, సుబ్రతో బెనర్జీ, శరత్‌లు సెలక్షన్ కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. ఈ మేరకు బీసీసీఐ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. ముగ్గురు సభ్యులతో కూడిన బీసీసీఐ క్రికెట్ సలహా సంఘం (సీఏసీ) సిఫారసుల మేరకు బోర్డు నూతన సెలక్షన్ కమిటీని నియమించింది.

600 మంది : నిరుడు నవంబర్‌లో సీనియర్ సెలక్షన్ కమిటీపై బీసీసీఐ వేటు వేసింది. ఆ వెంటనే సెలక్షన్ కమిటీని నియమించేందుకు అశోక్ మల్హోత్రా, సులక్షణ నాయక్, జతిన్ పరంజిపెలతో క్రికెట్ సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది. సీనియర్ సెలక్షన్ కమిటీలో పని చేసేందుకు 600 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయి. బీసీసీఐ సూచించిన అర్హత ప్రకారం 600 మంది రేసులో నిలిచినా.. క్రికెట్ సలహా సంఘం 11 మందితో కూడిన జాబితాను సిద్ధం చేసింది. డిసెంబర్ 30న బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో 11 మందిని సీఏసీ ఇంటర్వ్యూ చేసింది. ఇంటర్వ్యూ చేసిన 11 మంది నుంచి సీఏసీ ఐదుగురు సభ్యులను ఎంపిక చేసింది. నూతన సెలక్షన్ కమిటీ రానున్న భారత్, న్యూజిలాండ్ వైట్‌బాల్ సిరీస్‌ను జట్లను ఎంపిక చేయనుంది.

ముందే సంకేతం! : 2022 ఐసీసీ టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్లో భారత్ పరాజయం అనంతరం సీనియర్ సెలక్షన్ కమిటీపై బీసీసీఐ వేటు వేసింది. 2021, 2022 ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లు సహా 2022 ఆసియా కప్‌కు జట్లను ఎంపిక చేసిన సెలక్షన్ కమిటీని చేతన్ శర్మ సారథ్యం వహించారు. పాత సెలక్షన్ కమిటీని రద్దు చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకున్నప్పటికీ.. చేతన్ శర్మను కొనసాగించేందుకు స్పష్టమైన సంకేతాలు ఇచ్చింది. నవంబర్‌లో సెలక్షన్ కమిటీపై వేటు పడినా.. ఆ తర్వాత రంజీ సీజన్‌ను పాత సెలక్షన్ కమిటీ సభ్యులే పర్యవేక్షించారు. భారత క్రికెట్ సమీక్షా సమావేశంలో సైతం జట్టు మేనేజ్‌మెంట్‌తో పాటు చేతన్ శర్మ పాల్గొన్నారు. ఆ సమావేశంలో భారత క్రికెట్ రోడ్‌మ్యాప్‌ను సైతం చర్చించారు. కీలక సమావేశానికి చేతన్ శర్మ హాజరు కావటంతో నూతన సెలక్షన్ కమిటీకి సైతం అతడే చైర్మెన్‌గా కొనసాగుతాడనే సంకేతాలు బోర్డు ఇచ్చింది.

నూతన సెలక్షన్ కమిటీ : చేతన్ శర్మ (చైర్మెన్), శివ సుందర్ దాస్, సుబ్రతో బెనర్జీ, సలిల్ అంకోలా, శ్రీధరన్ శరత్.



సింధు పునరాగమనం

- మారిన్‌తో మ్యాచ్‌లో రీ ఎంట్రీ
- మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్

కౌలాలంపూర్ : భారత బ్యాడ్మింటన్ స్టార్ పి.వి సింధు పునరాగమనానికి రంగం సిద్ధం చేసుకుంది. కాలు కండరాల గాయంతో గతేడాది సుమారు సగం సీజన్‌కు పూర్తిగా దూరమైన తెలుగు తేజం కొత్త ఏడాదిలో రీ ఎంట్రీ ఇవ్వనుంది. జనవరి 10 నుంచి ఆరంభం కానున్న మలేషియా ఓపెన్ సూపర్ సిరీస్‌లో పి.వి సింధు పోటీపడనుంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో చిరకాల ప్రత్యర్థి కరొలినా మారిన్ (స్పెయిన్)తో సింధు తలపడనుంది. ఒలింపిక్ చాంపియన్ కరొలినా మారిన్ అన్‌సీడెడ్‌గా బరిలోకి దిగుతుండగా, భారత స్టార్ షట్లర్‌కు ఆరో సీడ్ లభించింది.

పారిస్ పసిడి లక్ష్యంగా!

'సుదీర్ఘ విరామం. కామన్‌వెల్త్ క్రీడల అనంతరం ఐదు నెలల తర్వాత మళ్లీ ఆడబోతున్నాను. పునరాగమనం ఆసక్తిగా అనిపిస్తోంది. గొప్ప ఏడాదిగా సాగుతుందని ఆశిస్తున్నాను. కరొలినా మారిన్‌తో తొలి మ్యాచ్ ఆడనుండటం బాగుంది. మారిన్‌తో పోటీ ఎప్పుడూ కఠినంగానే ఉంటుంది. రీ ఎంట్రీ ఆరంభంలోనే మారిన్ వంటి చాంపియన్‌తో ఆడటం నాకు కూడా మేలు చేస్తుంది.

నా ఆటను నేను విశ్లేషించుకునే వీలు చిక్కుతుంది. గాయం నుంచి కోలుకోవటంపైనే ఇంత కాలం దృష్టి పెట్టాను. అమ్మా నాన్నలతో పాటు కోచ్ పార్క్, ట్రైనర్ శ్రీకాంత్ వర్మ, ఫిజియో వెవెంజిలె రీ ఎంట్రీ చక్కగా ప్లాన్ చేశారు. ప్రాక్టీస్ సెషన్లో చూడదగ్గ స్ట్రోక్స్ ఆడుతుండటం సంతోషంగా ఉంది. ఒత్తిడి అంటూ ఏమీ లేదు. అంతర్జాతీయ స్థాయి ఆటకు అలవాటు పడ్డాను. ఎటువంటి సవాల్‌నైనా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాను. త్వరలో ఒలింపిక్ అర్హత ప్రక్రియ ఆరంభం కానుంది. అత్యున్నత స్థాయిలో ఆడటం ఎప్పుడూ మంచి అనుభూతి అందిస్తుంది. వచ్చే ఏడాది పారిస్ ఒలింపిక్స్ నేపథ్యంలో.. అల్టిమేట్ లక్ష్యం పసిడి పతకం నెగ్గటమే' అని సింధు తెలిపింది.

మలేషియా ఓపెన్‌లో భారత వెటరన్ షట్లర్ సైనా నెహ్వాల్ సైతం బరిలో నిలిచింది. అన్‌సీడెడ్‌గా ఆడనున్న మాజీ వరల్డ్ నం.1 సైనా నెహ్వాల్.. తొలి రౌండ్లో చైనా షట్లర్ హాన్ యువెతో పోటీపడనుంది. చైనీస్ తైపీ షట్లర్ వెన్ చీతో యువ షట్లర్ ఆకర్షి కశ్యప్ ఆడనుంది. మాళవిక బాన్సోద్.. దక్షిణ కొరియా స్టార్, రెండో సీడ్ యంగ్‌తో తొలి రౌండ్లో తలపడనుంది. ఇక మెన్స్ సింగిల్స్‌లో మాజీ వరల్డ్ నం.1 కిదాంబి శ్రీకాంత్‌కు కఠిన డ్రా ఎదురైంది. తొలి రౌండ్లో జపాన్ ఆటగాడు కెంటా నిషిమోటతో శ్రీకాంత్ అమీతుమీ తేల్చుకోనున్నాడు.

భారత యువ కెరటం లక్ష్యసేన్‌తో సీనియర్ షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్ తొలి రౌండ్లో పోటీపడనున్నాడు. పురుషుల డబుల్స్‌లో భారత స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకీరెడ్డి, చిరాగ్ శెట్టిలు తొలి రౌండ్లో దక్షిణ కొరియా జోడీతో ఢీకొట్టనుంది.

రవాణ రంగ కార్మికులను దోచుకుంటున్న ప్రభుత్వాలు

ట్రాన్స్‌పోర్ట్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య
- హైదరాబాద్‌లో సాగిన సంఘర్ష జీపుజాతా



నవతెలంగాణ-సిటీబ్యూరో/ముషిరాబాద్

'రవాణ రంగ కార్మికులను ఫైన్‌లు, చలాన్ల పేరుతో దోచుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని మాత్రం గాలికొదిలేసింది. దినదిన గండం నూరేండ్ల ఆయుషుల్లా నిత్యం అభద్రతాభావంతో గడుపుతున్న కార్మికుల జీవితాల్లో సామాజిక భద్రత కల్పించేందుకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి' అని ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో ఎస్.వీరయ్య, పి.శ్రీకాంత్ నాయకత్వంలో సాగుతున్న సంఘర్ష జీపుజాతా శనివారం హైదరాబాద్ నగరంలోకి ప్రవేశించింది. ఈ యాత్రకు హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో సెంట్రల్ బస్ స్టేషన్‌లో వందలాది మంది డ్రైవర్లతో ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి జాతా కాచిగుడ మీదుగా బర్కత్‌పుర డిపో, బాగ్‌లింగంపల్లిలోని ఆర్‌టీసీ కల్యాణమండపం వద్ద ఉన్న డీసీఎం అడ్డాకు చేరింది. ఆటోడ్రైవర్‌ల మీటింగ్‌లో ఎస్.వీరయ్య మాట్లాడుతూ.. 'లక్షలాది మంది కార్మికులు ఆటో, ట్యాక్సీ, లారీ, గూడ్స్, రవాణ, స్కూల్‌బస్సు వంటి వాటిల్లో డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. వీరు ప్రమాదాల్లో గాయపడినా, అంగవైకల్యం, అనారోగ్యం పాలైనా ఎటువంటి సహాయం అందే పరిస్థితి లేదు. ఈ పరిస్థితులపై అధ్యయనం చేసిన వివి.గిరి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ వారు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో దేశవ్యాప్తంగా రవాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిపార్సు చేశారు. ఆ సిపార్సులను ఇప్పటికైనా ప్రభుత్వం అమలు చేసి వెంటనే బోర్డు ఏర్పాటు చేయాలి' అని డిమాండ్ చేశారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం మోటారు వాహన చట్టం సవరించి ఎంవీయాక్టు 2019 తెచ్చిందని, దాంతో డ్రైవర్ల ఆదాయాన్ని మూడు ఫైన్‌లు, ఆరు చలాన్ల విధించి కొల్లగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం ద్వారా స్టేట్ క్యారేజీలుగా ఉన్న పర్మిట్‌లను నేషనల్ పర్మిట్‌లుగా మార్పు చేసి ఆర్టీసీలాగా స్టేట్ క్యారేజీలుగా ప్రయివేటు వాహన యజమానులకు అవకాశమిస్తున్నారని, దాంతో ఆర్టీసీని క్రమంగా దివాళ తీయించే కుట్ర దాగి ఉందని అన్నారు. ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజీలు, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుతుంటే.. రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ పేరుతో విపరీతంగా చలాన్లు వేస్తూ కార్మికుల ఆదాయాలను కొల్లగొడుతోందని చెప్పారు. వాహనాల పార్కింగ్ పెద్ద సమస్యగా మారిందని, దీన్ని పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సీఐటీయూ నగర కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ.. కేరళ రాష్ట్రంలో ప్రభుత్వం రవాణ రంగం కార్మికుల కోసం 'సవారీ' యాప్ తీసుకొచ్చి 8శాతం మాత్రమే కమీషన్ తీసుకుంటున్నదని గుర్తుచేశారు. అలాగే, 6 శాతం నిధులను రాష్ట్ర సంక్షేమ మండలికి ఇస్తున్నదని, రాష్ట్రంలోనూ ఇలాంటి యాప్‌ను తీసుకురావాలని కోరారు. ఇక్కడ ఉబర్, ఓలా సంస్థలు 35శాతం కమీషన్ తీసుకుంటూ క్యాబ్, ఆటో, డ్రైవర్‌లను దోచుకుంటున్నాయని, దీన్ని 5శాతం తగ్గించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్‌బాబు, కోశాధికారి సతీష్, నాయకులు కలీమ్, ముఖేష్, ఉమేష్‌రెడ్డి, సాబేరా, అహ్మద్‌ఖాన్, కృష్ణ, కుమార్, ఇషాక్, సిద్దిక్, పరీద్, నజీర్‌చ కయ్యూమ్, సీఐటీయూ నగర అధ్యక్షులు జె.కుమారస్వామి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, నగర నాయకులు రమేష్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

మహనీయుల మార్గదర్శకత్వంలో నడుచుకోవాలి

- కేవీపీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి కొప్పుల




నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సమాజ హితం కోసం సర్వస్వం త్యాగం చేసిన మహనీయుల మార్గదర్శకత్వంలో ప్రతీ ఒక్కరు నడుచుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. శనివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) 2023 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుల చిత్రపటాలతో మంచి క్యాలెండరు ముద్రించడం అభినందనీయమన్నారు. నేటితరం అనేక తప్పుడు మార్గాల్లో పయనిస్తుందనీ, సమాజంలో కుల, అసమానతలు అంతం కావాలనే లక్ష్యంతో జ్యోతిబాపూలే, అంబేద్కర్ పోరాడారని గుర్తుచేశారు. వారి జీవిత చరిత్రలను నేటితరం పఠనం చేయాలన్నారు. రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా అన్ని రకాల పౌర స్వేచ్ఛలను ఆహ్వానించాలని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా కృషి చేయాలన్నారు. కేవీపీఎస్ అనేక సామాజిక ఉద్యమాలకు సారథ్యం వహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్ వెస్లీ, టీ స్కైలాబ్ బాబు, కరెన్సీ నోట్ పై అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి, కేవీపీఎస్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం దశరథ్, నగర అధ్యక్షులు టి సుబ్బారావు నాయకులు దర్శనం వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఐక్యపోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కార్మికులు, ఉద్యోగులు, రైతులు, వ్యవసాయ కూలీలు, పెన్షనర్లు, ప్రజలందరూ కలిసి ఐక్యపోరాటాలు చేయడం ద్వారానే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్‌లను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలే పరమావధిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని విమర్శించారు. శ్రామిక వర్గ పోరాటాలకు పెన్షనర్ల సంఘాలు మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆలిండియా పెన్షనర్ల సంఘం నాయకులు యంఎస్‌రెడ్డి మాట్లాడుతూ..ప్రజలకు సాంఘిక భద్రత కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం వాటిని తిరగదోడుతున్నదని విమర్శించారు. నూతన పెన్షన్ విధానం సరిగాదన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నదన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచ్చా రంగయ్య మాట్లాడుతూ.. స్వయం ప్రతిపత్తిగల సీబీఐ, ఈడీ, న్యాయవ్యవస్థల పనివిధానంలో జోక్యం చేసుకుంటూ ప్రజాస్వామ్య విరుద్ధంగా ప్రవర్తిస్తున్నదని విమర్శించారు. సీనియర్ సిటిజన్లకు రైలు ప్రయాణంలో ఇచ్చే రాయితీలను కూడా ఎత్తేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి కృష్ణమూర్తి, ఉప ప్రధాన కార్యదర్శి సోమయ్య, జీటీ గోపాల్‌రావు, ప్రభాకర్‌నాయర్, పాల్గొన్నారు.

కొత్త మెడికల్ కాలేజీల పనులను వేగవంతం చేయాలి

- టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి
- ఆస్పత్రులకు మందుల పంపిణీలో పరిమితి ఉండకూడదు
- ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం మనందరి బాధ్యత
- సమీక్షలో వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయబోయే తొమ్మిది మెడికల్ కాలేజీల పనులు వేగవంతం చేయాలని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ఉన్నతాధికారులను ఆదేశించారు. శనివారం ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ కార్యాలయం నుంచి నేషనల్ హెల్త్ మిషన్, తెలంగాణ రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల సంస్థలపై నెలవారీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ ఏడాది కరీంనగర్, ఖమ్మం, కామారెడ్డి, వికారాబాద్, జనగాం, నిర్మల్, భూపాలపల్లి, సిరిసిల్ల, ఆసిఫాబాద్ జిల్లాల్లో ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ బృందం పరిశీలనకు వచ్చే నాటికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలన్నారు. నిర్మాణంలో ఉన్న మాతా శిశు సంరక్షణ కేంద్రాలను, తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలో 23 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 13 డయాగ్నస్టిక్ సెంటర్లను,12 సెంట్రల్ మెడిసిన్ స్టోర్స్‌ను అందుబాటులోకి తేవాలని సూచించారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాల సమీపంలో తొమ్మిది క్రిటికల్ కేర్ ఆస్పత్రులు సాధ్యమైనంత తొందరగా అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆరోగ్య, కటుంబ సంక్షేమం కమిషనర్ శ్వేతా మహంతి, టీఎస్ఎంఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎండీ చంద్ర శేఖర్ రెడ్డి, డీఎంఇ రమేష్ రెడ్డి, టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవ భవనాలను సీఎంతో ప్రారంభింపజేస్తాం

- మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్
- కోకాపేట్‌లో యాదవ సంఘం భవన నిర్మాణ పనుల పరిశీలన


మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

నవతెలంగాణ-గండిపేట్

రంగారెడ్డి జిల్లా కోకాపేట్‌లో నూతనంగా నిర్మిస్తున్న కుల సంఘాల ఆత్మగౌరవ భవనాలను సీఎం కేసీఆర్‌తో ప్రారంభింపజేస్తామని పాడి పరిశ్రమలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట్‌లో నిర్మిస్తున్న కురుమ, యాదవ సంఘం భవన నిర్మాణ పనులను శనివారం మంత్రి పరిశీలించారు. అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. యాదవ సంఘం భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్‌తో మాట్లాడి మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. రాష్ట్రంలో దాదాపు 41 కుల సంఘాల భవనాలను నిర్మించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గొల్లకుర్మల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్టు తెలిపారు. కుల సంఘం భవనం కోసం ఐదెకరాల భూమి, రూ.ఐదు కోట్లు మంజూరు చేసినట్టు తెలిపారు. పనులు ముగింపు దశకు చేరుకున్నాయని తెలిపారు. పనులను త్వరలోనే పూర్తి చేసి, ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. యాదవులు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా గొల్లకుర్మలకు గొర్రెలు పంపిణీ చేసినట్టు గుర్తు చేశారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఫెడరేషన్ చెర్మెన్ దూదిమేట్ల బాల్‌రాజుయాదవ్, రావులు శ్రీధర్‌రెడ్డి, సుందర్‌రాజు, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం, ఎమ్మెల్యేలు నోముల భగత్, జైపాల్‌యాదవ్, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం, కలెక్టర్ అమోయ్‌కుమార్, సీఈ అనిల్‌కుమార్, యాదవ సంఘం నాయకులు చింతల రవీందర్‌యాదవ్, నార్సింగి వైస్ చైర్మెన్ వెంకటేష్‌యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మేకల ప్రవీణ్‌యాదవ్, కో-ఆప్షన్ సభ్యులు ప్రశాంత్‌యాదవ్ పాల్గొన్నారు.

178 గ్రాముల కొకైన్ స్వాధీనం

- దాని విలువ రూ.18 లక్షలు


నవతెలంగాణ-హయత్‌నగర్

చదువు పేరుతో దేశంలోకి చొరబడి నకిలీ పాస్ పోర్ట్, వీసాలు సృష్టించి కొకైన్‌ను విద్యార్థులకు సరఫరా చేస్తున్న నైజీరియాకు చెందిన గాడ్విన్ ఇఫియాంగ్‌ను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం హైదరాబాద్ హయత్‌నగర్‌లోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, హయత్‌నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ వివరాలు తెలిపారు. గాడ్విన్ ఇఫియాంగ్ అనే వ్యక్తి మోరీస్ మేషాగ్ని ఉమర్ పేరుతో చదువు కోసమంటూ ఇండియాకు వచ్చాడు. డబ్బు కోసం బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ తెచ్చి రూ.10వేలకు గ్రాము చొప్పున అమ్ముతున్నాడు. గతంలో అతను ధూల్‌పేట్‌లో డ్రగ్స్ కేసులో అరెస్టు అయ్యి జైలు జీవితం గడిపి విడుదలయ్యాడు. అనంతరం నకిలీ పాస్‌పోర్ట్‌ను కలిగి 3 నెలల్లో 400 సిమ్ కార్డులు కొనుగోలు చేసి ఉపయోగించాడు. ఇప్పటి వరకు అతను 22గ్రాముల కొకైన్ అమ్మాడు. ఈ క్రమంలో ఎక్సైజ్ కమిషనర్ సర్ఫరాజ్ హైమద్ ఆదేశాల మేరకు నిందితుడిని పట్టుకున్నారు. వనస్థలిపురం హుడా పార్క్ వద్ద అతన్ని అదుపులోకి తీసుకుని 178 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. పూర్తి విచారణ జరిపి దీని వెనుక ఎవరెవరు ఉన్నారో త్వరలో వెల్లడిస్తామని ఇన్‌స్పెక్టర్‌లు తెలిపారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్ శివ జ్యోతి, ఎస్ఐలు కృష్ణకాంత్, సంధ్య, నరేష్, సరళ ఉన్నారు.



సంపాదకీయం

చీకటి తలపు



భిన్న అభిప్రాయాలు, భిన్నమైన నమ్మకాలు, విభిన్నమైన సంప్రదాయాల సమ్మేళన స్థలి భారతదేశం. ఎవరి అభిప్రాయాన్నయినా వ్యక్తపరచుకునేందుకు హక్కును కలిపిస్తున్న రాజ్యాంగమున్న దేశం మనది. అందుకే ఈ దేశ పౌరులంగా మన మంతా గర్వపడతాం. దేశాన్ని ప్రేమిస్తాం. భారతీయులందరినీ సహోదరులుగా భావిస్తాం. కలిసి

> మన జీవితంలో ఇబ్బంది పెడుతున్న సమస్య లన్నింటినీ ఒక్క దెబ్బతో ఏ శక్తి పరిష్కరించగలదు? దీనికి ఒకే ఒక్క సమాధానం... అదే విజ్ఞాన శాస్త్రం" అని ఆయన చెప్పిన సత్యవాక్కులు వీరి చెవికి ఎక్కుతాయా! విజ్ఞానం వికసించడానికి కావాల్సిన స్వేచ్ఛా వాతావరణాన్ని తీసివేసి, విశ్వాసాల ఆధారంగా ప్రగతిని సాధించలేమనే విషయం బోధపడేదెప్పుడు!

నడిచేందుకు ప్రతిజ్ఞ చేస్తాం. బహువిధమైన వారసత్వానికి ఆనందపడతాం. మరిప్పుడు ఏమైందీ ఆలోచనలకు? కారుమబ్బులేవో కమ్మేస్తున్నాయి క్రమంగా... చీకటి తలుపులేవో తెరుచుకుంటున్నాయి! భిన్న అభిప్రాయాలపై దౌర్జన్య కోరలేవో దాడులకు తెగబడుతున్నాయి. ఆలోచనల్లో అంధత్వం తాండవిస్తోంది. సహన పూరిత సహజీవన దృశ్యం అదృశ్యమవుతోంది. డెబ్బయి ఏడేండ్లుగా నిలుపుకున్న విలువలు నిలువునా ధ్వంసమవుతున్న చిత్రం ప్రత్యక్షమవుతోంది.

వాళ్లు వేటినీ వొదలటం లేదు. రాజ్యాంగపు విలువలనే కాలరాస్తున్నారు. విద్యను కాషాయీకరించటమే కాదు, విద్యార్థులనూ, అధ్యాపకులనూ మార్చేందుకు బలప్రయోగాలనూ ఉపయోగిస్తున్నారు. విద్యార్థులను శాస్త్రీయ ఆలోచనాపరులుగా తీర్చిదిద్దడం, వారిలో ప్రశ్నించే తత్వాన్ని పురికొల్పడం ఉపాధ్యాయుల విధి. అలాంటి వారితో ప్రశ్నించడం నేరమని క్షమాపణలు చెప్పించడం ఎంత ఘోరమైన సంఘటన. ఇది సాక్షాత్తు మన చైతన్య యుతమైన తెలంగాణ నేలపై జరగడం బాధాకరమైన విషయం. నిజామాబాద్‌జిల్లాలో గణపతి ఉత్సవాలకు చందా ఇవ్వలేదని, దేవుడిపైన నమ్మకం లేదన్న కసితో పాఠశాల ఉపాధ్యాయుడిపై కక్షగట్టింది అక్కడి మతతత్వం. బలవంతంగా ఆ గురువును గుడిలోకి తీసుకెళ్లి క్షమాపణలు చెప్పించటం గమనిస్తే, మన విద్యా వ్యవస్థలోకి మూఢత్వ విద్వేషం ఎలా దూసుకొస్తుందో తేటతెల్లమవుతోంది. ఇది కేవలం ఒక సంఘటనగానే అర్థం చేసుకోలేము. రాబోయే కాలంలో విజ్ఞానానికి, స్వేచ్ఛకు, విద్యార్థులకు, విద్యా వికాసానికి ఎన్ని అడ్డంకులు రానున్నాయో తెలిపే సూచిక ఇది. అంతే కాదు, ప్రశ్నించడం మీద దాడి జరుగుతున్నప్పుడు, తమ భావాలను స్వేచ్ఛగా ప్రకటించుకోలేనప్పుడు, లౌకిక విలువలను తుంగలో తొక్కుతున్నప్పుడు, మన రాజ్యాంగం నిర్వీర్యమైపోతున్నదన్న విషయం మనకర్థం కావాలి.

దేవుడిపై విశ్వాసము ఉండటానికి మనకెంత హక్కువుందో, విశ్వాసములేకుండా ఉండటానికీ అంతే హక్కువుంటుంది. ఈ విషయం అనేకమార్లు కోర్టులు కూడా పేర్కొన్నాయి. గత సంవత్సరంలో మద్రాస్ హైకోర్టు స్పష్టంగానే ప్రకటించింది. రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటనా స్వేచ్ఛను ఎవరూ హరించలేరని తెలిపింది. తమిళనాడులో అనేక చోట్ల నెలకొల్పిన రామస్వామి విగ్రహాల కింద 'దేవుడులేడు' అని చెక్కి ఉండటం తమ మనోభావాల్ని దెబ్బతీస్తోందని, దేవుడు సర్వాంతర్యామి అని భావించే వారంతా ఇబ్బంది పడుతున్నారని ఒక వ్యక్తి వేసిన పిటీషన్‌ను కోర్టు కొట్టేసింది కూడా. 'దేవుడు ఉన్నాడని ప్రచారం చేసే హక్కు ఉన్నట్లే, దేవుడు లేడని చెప్పే హక్కూ ఉంటుంది. దీన్ని రాజ్యాంగంలోని 19వ అధికరణం ప్రకారం భావప్రకటనకు అందరూ తమకు నచ్చినట్లు చేయవచ్చు' అని చెప్పిన విషయాన్ని ఈ మహాభక్త శిఖామణులు గ్రహించాలి. ఈ దేశంలో పూజలు, ఆరాధనలు చేస్తే వారు అనాదిగావున్నారు. వేరు వేరు సంప్రదాయాలలో వారి భక్తినీ కొనసాగిస్తూవున్నారు. కానీ ఇప్పుడు దేవుడి పేరిట, పూజల పేరిట, మతం పేరిట ప్రజల మధ్య ఘర్షణలు సృష్టించడం, ఉన్మాదంగా వ్యవహరించడం అనేది రాజకీయంగా లబ్ధిపొందేందుకు నేడు రెచ్చగొట్టబడుతున్న విషయాన్ని మనం గుర్తించాల్సి ఉంది. బడి అంటే సమాజానికి సూక్ష్మరూపం. అన్ని మతాలు, కులాలు, ప్రాంతాల విభేదాలకతీతంగా విజ్ఞానం వెల్లివిరియాల్సిన ప్రదేశం. అందులో గురువు మార్గదర్శి. బోధన అభ్యసనాల పరిమళమే తప్ప మత భావనలకు తావుండరాదు. వాటిని కలుషితం చేయాలని పూనుకోవడాన్ని నిరోధించాలి. ఈ సందర్భంగా మన శాస్త్రవేత్త నోబుల్ బహుమతి గ్రహీత సి.వి.రామన్ చెప్పినమాటలు గుర్తుచేసుకోవాలి. "నేడు భారతదేశం అజ్ఞానం, మత ఛాందసం, మతోన్మాదాల అగాధంలోనూ, అన్ని రకాల జడ పదార్థాల పూజల లోనూ మునిగిపోయి ఉంది. ఈ గందరగోళ పరిస్థితి నుంచి దేశాన్ని ఏ శక్తి బయటపడేయ గలదు? మన జీవితంలో ఇబ్బంది పెడుతున్న సమస్య లన్నింటినీ ఒక్క దెబ్బతో ఏ శక్తి పరిష్కరించగలదు? దీనికి ఒకే ఒక్క సమాధానం... అదే విజ్ఞాన శాస్త్రం" అని ఆయన చెప్పిన సత్యవాక్కులు వీరి చెవికి ఎక్కుతాయా! విజ్ఞానం వికసించడానికి కావాల్సిన స్వేచ్ఛా వాతావరణాన్ని తీసివేసి, విశ్వాసాల ఆధారంగా ప్రగతిని సాధించలేమనే విషయం బోధపడేదెప్పుడు!

అప్రజాస్వామిక పోకడలు... రాజకీయ సవాళ్లు



తెలకపల్లి రవి

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు, ప్రతిపక్షాల నిరసన ఇప్పుడు జీవో నెంబర్ 1పై కేంద్రీకృతమై ఉన్నాయి. ఇటీవల కందుకూరు, గుంటూరులలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు పాల్గొన్న సభలు సందర్భాలలో సంభవించిన మరణాలను కారణంగా చూపి జగన్ ప్రభుత్వం ఈ జీవో తీసుకొచ్చింది. ఆ విషాద ఘటనలు నిస్సందేహంగా చాలా బాధాకరమైనవి. ఆధ్వర్యం వహించిన తెలుగుదేశం, వారి నాయకులు అభిమానులు తప్పక భద్రతా చర్యలు తీసుకోవలసింది. కనీసం రెండవ ఘటనైనా జరగకుండా చూడాల్సింది. అదే సందర్భంలో వరుసగా రెండవసారి కూడా ఇలాంటి తప్పు జరగడానికి పోలీసుల పాత్ర లేదా నిఘా లోపం తక్కువ కాదు. జరిగిన ఈ దుర్ఘటనలను సాకుగా చూపి రాష్ట్రంలో మరెక్కడా రోడ్‌షోలు జరగకూడదని నిర్దిష్ట ప్రదేశాల్లో, స్థలాల్లో అది కూడా పోలీసులు పూర్తి అనుమతినిచ్చిన తర్వాత మాత్రమే సభలు సమీకరణలు జరుపుకోవాలని ఉత్తర్వునివ్వడం దారుణం. రోగమొకటైతే మందొకటి ఇచ్చిన చందం. చాలా కాలంగా ప్రజా ఉద్యమాలు , కార్మిక ఉద్యోగ నిరసనలు, రాజకీయ పార్టీల పిలుపులు, పర్యటనలు విఫలం చేయడానికి పోలీసులు గృహ నిర్బంధాలు, ముందస్తు అరెస్టులు చేయడం సర్వసాధారణమైపోయింది. ముందుగానే వాటిని అడ్డుకుంటూ ప్రత్యేక ఉత్తర్వులు ఆంక్షలు, పొలిమేరల్లో అరెస్టు చేయడం జరిగిపోతున్నది. అంగన్‌వాడీలు, విఎవోలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు అందరూ ఈ చేదు అనుభవాన్ని ఎదుర్కొన్నవారే. ఇటీవలనే విశాఖపట్టణంలో జనసేన అధినేత పర్యటన విషయంలోనూ అదే చూశాం. వామపక్ష నాయకులకు ఇది నిరంతర అనుభవమే. గతంలో తమ పాలనలో ఇదే విధానం అనుసరించిన తెలుగుదేశం ఇప్పుడు అదే పరిస్థితిని ఎదుర్కొంటున్నది. ఈ నేపథ్యంలో జీ.వో1 తీసుకొచ్చిన తర్వాత కదలికలపై ఆంక్షలు తప్పవని అన్ని ప్రతిపక్షాలూ భావిస్తున్నాయి. ఆందోళన చెందుతున్నాయి. నిజానికి ఈ విషాద ఘటనలను ముందు జరిగిన ప్రజాస్వామ్య పరిరక్షణ అఖిలపక్ష సమావేశం నిర్బంధాలను, ఆంక్షలను అడ్డుకోవాలని పిలుపునిచ్చింది. ఇంతలోనే టీడీపీ సభల్లో ఈ మరణాలు సంభవించాయి. అలాంటివి జరగకుండా అడ్డుకోవాలనే పేరిట జీవో వెలువడింది.

విషాదంపై విచారణ ఏదీ?

టీడీపీ సభలలో నాలుగురోజుల వ్యవధిలోనే రెండు తొక్కిసలాటలు జరిగాయి గనక ఆ పార్టీ నాయకత్వం ప్రధాన బాధ్యత కాదనలేనిది. కందుకూరులో ఇరుకైన స్థలంలో కటౌట్లు, ఫ్లెక్సీలు పెట్టి మరింత ఇరుకు చేయడం పక్కనే డ్రైనేజీ నుంచి భద్రత లేకపోవడం నిర్లక్ష్య ఫలితాలే. కానీ ఇరుకు రోడ్లలలో సభలు పెట్టి వచ్చిన వారిని ఎక్కువచేసి చూపుతున్నారని ఆరోపించే ప్రభుత్వం పోలీసులు ముందే ఎందుకు చర్య తీసుకోలేదనేది కూడా ప్రశ్నే. నాలుగురోజులలో అదీ నూతన సంవత్సరాన గుంటూరు వంటి కేంద్రంలో దాన ధర్మాలతో కలగలిపి రాజకీయ సభ పెట్టినప్పుడు పోలీసులు మరింత జాగ్రత్త పాటించవలసింది కదా? ఉయ్యూరు ఫౌండేషన్ పేరిట ఈ కార్యక్రమం జరిగినా టీడీపీ ప్రత్యక్ష పాత్ర కనిపిస్తూనే ఉంది. ఉచితాలపై నిరంతర చర్చ జరుగుతుండగా రాజకీయ సభలో దానాలు చేస్తామని టోకెన్లు ఇచ్చి మరీ రప్పించడం తీవ్రమైన విషయమే. వారికి కొద్దిసమయం ఇచ్చి ఆపేయడం మరింత తొక్కిసలాట ఎవరైనా వూహించగలరు. ఘటన జరిగిన తర్వాతనైనా పశ్చాత్తాపంకన్నా ఎదురుదాడి అధికంగా ఉంది. టీడీపీ కావాలనే ఇదంతా చేసిందని వైసీపీ అంటే వైసీపీ వారే కుట్రతో ఇదంతా జరగడానికి కారకులైనారని టీడీపీ తీవ్ర ఆరోపణ చేస్తున్నది. ఉభయులూ తమ ఆధారాలు చెప్పడం లేదు. రెండు ఘటనల నిర్వాహకులను అరెస్టు చేస్తే కోర్టు విడుదల చేసింది.

ఇక్కడే సమస్య ఉత్పన్నమవుతుంది. సభలలో తొక్కిసలాటకు కారణమైన వారిపై దర్యాప్తు న్యాయపరమైన చర్య తీసుకోవడం జరగాలి. పోలీసులు ఎందుకు ఉపేక్షించారా అన్నదీ చూడాల్సిందే. మొత్తంగా ఈ దుర్ఘటనల నుంచి రాజకీయ పార్టీలు సంస్థలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలన్నది చర్చ జరిపి సూచనలు చేయొచ్చు. అవసరమైతే అఖిలపక్షం జరపొచ్చు. దానికి బదులు రోడ్లపక్కన సభలే పెట్టరాదనీ, రోడ్ షోలు కుదరవనీ జీవో ఇవ్వడమేమిటి? ఎవరిది తప్పు? ఎవరికి శిక్ష? రెండు చోట్ల జరిగిన ఘటనలకు ఇంకెక్కడా సభలే వద్దనడం ఏం ప్రజాస్వామ్యం?

ఉద్యమాలకే ఎక్కువ నష్టం

కుప్పంలో చంద్రబాబు పర్యటనలో అడ్డుకోవడాన్ని ప్రతిపక్షాలు ఖండించాయి. రాజకీయ వివాదం నడిచినా, ఆయన యాత్రలూ ప్రసంగాలూ మామూలు కంటే అధికంగా



ప్రచారంతో నడిచాయి. పోలీసుల వైఖరిపై ఆయన లేఖలు రాశారు. ఆయనపై పోలీసులు కేసులు పెట్టారు. వీటి తదుపరి మలుపులు చూడవలసివుంది గానీ మొత్తం మీద టీడీపీకి కోరుకున్న ఫోకస్ రానేవచ్చింది. ఒక కార్మిక సంఘానికో అంగన్‌వాడీలకో ఇంత అనుకూలత అవకాశం ఉండదు. ఇదే సమయంలో భీమవరంలో సిఐటియు రాష్ట్ర మహాసభకు వచ్చే ప్రతినిధులను కూడా ఆపేయడం, దింపేయడం ఇందుకు ఉదాహరణ. తెలుగుదేశం హయాంలోనూ ఇలాంటి అప్రజాస్వామిక ప్రతిబంధకాలు తీవ్రంగానే ఉండేవి. మోడీ ప్రభుత్వం సంగతి చెప్పక్కరలేదు. తెలంగాణలోనూ యాత్రలను అడ్డుకోవడం వంటివి చూశాం. అందుకే హక్కుల రక్షణ అన్నది ఏ ఒక్కరికో లేక ఏ ఒక్క పార్టీకో సంబంధించిన సమస్య కాదు. సరికదా సామాన్య ప్రజానీకానికి మరింత ముఖ్యం. ఒక ధోరణిగా పాలకవర్గాలు దాడి చేస్తున్నప్పుడు మరింత అప్రమత్తతా అవసరమవుతుంది. అనుమతి అంత తేలిగ్గా ఇచ్చేట్టయితే ఇక ప్రత్యేకంగా ఈజీవో అవసరమే అయ్యేది కాదు. ఏ ప్రత్యేకతాలేని ఉత్తుత్తిజీవో అయితే ఎత్తివేయడానికి అభ్యంతరమేమిటి? దీనివల్ల సినిమా వేడుకలకు కూడా అనుమతి నిరాకరిస్తున్నారని మరోసారి సినిమానూ రాజకీయాలను కలగాపులగం చేసే ప్రయత్నమూ జరిగింది. ఎట్టకేలకు బాలకృష్ణ చిత్రం ఫంక్షన్ ముగిసి చిరంజీవి చిత్ర వేడుకకు రంగం సిద్ధమవడం మంచి పరిణామమే.

కందుకూరు, కుప్పం పరిణామాలపై మీడియాలో షరామామూలుగా రెండు రకాల కథనాలూ నడుస్తున్నాయి. ప్రజలు రాకున్నా ఫేక్‌చిత్రాలతో ఎక్కువ మందిని చూపిస్తున్నారనీ, గాయపడిన వారిని చంద్రబాబు పరామర్శించడం బూటకమేననీ కథనాలు నడుస్తున్నాయి. మరో వంక రాజమండ్రిలో ముఖ్యమంత్రి సభ సందర్భంలోనూ ఒక మహిళ కాలు దెబ్బతిందని వార్తలు. వాటితో సంబంధం లేదని పాలకపక్షం సమర్థన. ఏది నిజమో ఏదికల్పితమో తెలియని సోషల్‌మీడియా యుద్ధాల స్థాయికి వార్తాకథనాలు దిగజారిపోయిన వేళ సత్యాన్ని కూడా కాపాడుకోవలసిన బాధ్యత కూడా ప్రజలపై పరిశీలకులపై పడుతున్నది. ఈ సమయంలోనే రాజ్యాంగపరమైన పాత్రలో ఉండాల్సిన ప్రెస్ అకాడమీ అధ్యక్షుడు బయిలుదేరి టీడీపీ ఆరోపణలనూ మీడియా కథనాలనూ సంపాదకీయాలనూ ఖండించే బాధ్యత నెత్తిన వేసుకున్నారు. జరిగిన ఘటనల్లో పోలీసుల పాత్ర లోపరహితమని తనే కితాబునివ్వడం విపరీతం. అది ఆయన పని కాదు.

వైసీపీలోనూ అలజడి

ఇలాంటి అత్యుత్సాహాలు, ప్రతిపక్షాల నిరసనలపై ముఖ్యమంత్రి అసహనం ఎలావున్నప్పటికీ పాలకపక్షం లోనూ కలకలం పెరుగుతున్నది. వైసీపీ ఎంఎల్ఎ వసంత కృష్ణ ప్రసాద్ గుంటూరులో సభ నిర్వహించిన వ్యక్తికి మద్దతుగా మాట్లాడారు. పాలనాలోపాలు దిద్దుకోకుండా ఎన్నికలు త్వరగా వస్తే ఎలా గెలవగలమని ప్రశ్నించిన మాజీ మంత్రి పాలకపక్ష ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డిపై నాయకత్వం చర్య తీసుకుంది. భిన్నాభిప్రాయాలు గల మరో ఎంఎల్ఎ కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డిని ముఖ్యమంత్రి జగన్ పిలిపించి బుజ్జగించేందుకు ప్రయత్నించినా ఫలితం సందేహంగానే ఉంది. గతంలో ప్రతిపక్షాలపై దాడులు కేసులు వంటివాటికి బాధ్యత వహించిన మాజీ హోం మంత్రి సుచరిత టీడీపీతో సంబంధాలున్న తన భర్త ఏ పార్టీలో చేరితే తనూ అటే ఉంటానని ప్రకటించారు. గతంలో ముఖ్యమంత్రి అభిశంసనకు గురైన సీనియర్ నాయకుడు, ప్రస్తుత రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఏకంగా మూడు రాష్ట్రాల గురించిన వివాదం రగిలిస్తుంటే, ప్రభుత్వ స్పందననాస్తి. ఉద్యోగుల జీతభత్యాల జాప్యం నుంచి పెన్షన్ల లబ్ధిదారులకు నోటీసులు. రైతాంగ

> రెండు పాలక పార్టీలూ పరస్పర అవగాహనతోనే ఈ పరిణామాలు జరుగుతున్నాయని మీడియాలో కథనాలు నడవడం కూడా గమనించదగింది. తెలంగాణలో బీజేపీ ఎవరితో పొత్తు ఉండదని ప్రకటిస్తే, టీడీపీ దానికి మేలు చేయడానికే ప్రవేశించిందనే అంచనాలు చాలా ఉన్నాయి. మొత్తంపైన రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాలు అనేక విధాల కలసి నడిచే కొత్త వాతావరణం ఏర్పడిందని గతంలో ఈ శీర్షికలో చెప్పుకున్న విషయాలు గుర్తుచేసుకోవాలి. ఈ క్రమంలో బీజేపీ పరోక్ష హస్తం వ్యూహం అడుగడుగునా దర్శనమిస్తున్నది. కేవలం వచ్చే ఎన్నికలలో అధికారానికి రావడమే లక్ష్యంగా అవకాశవాద వ్యూహాలకు పాల్పడే పార్టీలు పొంచికూచున్న బీజేపీ ఎత్తుగడలు విస్మరించడం వాటికీ ప్రజలకూ చేటు తెస్తుంది.

సమస్యలు, వరకూ అనేక సమస్యలు ముందుకొస్తుంటే సమస్యలే లేనట్టు అంతా ప్రతిపక్షాల కల్పన అన్నట్టు కొట్టిపారేయడం, నిరంతర ఆత్మస్తుతి, పరనిందలోనే మునిగితేలడం ఏ ప్రభుత్వానికీ చెల్లుబాటుకాదు. స్వయానా ముఖ్యమంత్రి తమ పార్టీ ఎంఎల్ఎల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేయడం నిజం కాదా?

బిఆర్ఎస్ ప్రవేశం... బీజేపీ వ్యూహాలు

ఈ సమయంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ఏపీలో ప్రవేశిందుకు సన్నాహాలు ముమ్మరం చేసింది. పవన్‌కళ్యాణ్ జనాకర్షణ పోరాటాలతో నాయకులు వరసకట్టి చేరబోతున్నారని జనసేన చెప్పుకుంటుంటే, ఆ పార్టీకి చెందిన కీలకనేతలు తోట చంద్రశేఖర్ వంటివారు, బీజేపీ మాజీ మంత్రి రావెల కిశోర్ వంటివారు బిఆర్ఎస్‌లో చేరిపోయారు. తోట అధ్యక్షుడుగా నియమితులై అమరావతి రాజధానిగా ఉండాలని తొలి ప్రకటన చేశారు. కేసీఆర్ అభివృద్ధి నమూనాలో పనిచేస్తామన్నారు. బీజేపీ మతతత్వ విధానాలు కేంద్రీకృత పెత్తనం గురించి ప్రధానంగా విమర్శలతో బిఆర్ఎస్ తెచ్చామంటున్న కేసీఆర్ ఈ సందర్భంలో విశాఖ ఉక్కు గురించి మాత్రమే ప్రత్యేకంగా చెప్పారు. వైసీపీ, బిఆర్ఎస్ వస్తే అభ్యంతరం లేదనీ, తమపై ఏ ప్రభావం చూపబోదనీ అంటున్నది. వామపక్షాలు దేశవ్యాపిత నేపథ్యంలో ఇది వరకే బిఆర్ఎస్‌ను ఆహ్వానించాయి. మిగిలిన పార్టీలేవీ ఇంకా పెద్దగా స్పందించలేదు. రెండు పాలక పార్టీలూ పరస్పర అవగాహనతోనే ఈ పరిణామాలు జరుగుతున్నాయని మీడియాలో కథనాలు నడవడం కూడా గమనించదగింది. తెలంగాణలో బీజేపీ ఎవరితో పొత్తు ఉండదని ప్రకటిస్తే, టీడీపీ దానికి మేలు చేయడానికే ప్రవేశించిందనే అంచనాలు చాలా ఉన్నాయి. మొత్తంపైన రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాలు అనేక విధాల కలసి నడిచే కొత్త వాతావరణం ఏర్పడిందని గతంలో ఈ శీర్షికలో చెప్పుకున్న విషయాలు గుర్తుచేసుకోవాలి. ఈ క్రమంలో బీజేపీ పరోక్ష హస్తం వ్యూహం అడుగడుగునా దర్శనమిస్తున్నది. కేవలం వచ్చే ఎన్నికలలో అధికారానికి రావడమే లక్ష్యంగా అవకాశవాద వ్యూహాలకు పాల్పడే పార్టీలు పొంచికూచున్న బీజేపీ ఎత్తుగడలు విస్మరించడం వాటికీ ప్రజలకూ చేటు తెస్తుంది.

నవ్విపోదురుగాక...

'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు..' అనే తరహాలో ఉంది ప్రధాని మోడీ తీరు. ఇటీవల ఆయన మాతృమూర్తి హిరాబెన్ మరణించిన సంగతి తెలిసిందే కదా! అందరూ నివాళ్లు అర్పించాల్సిన విషయం కూడానాయే. ప్రధాని కాబట్టి అంత్యక్రియలు ఘనంగానే చేశారు. ఇందుకు ఎవరికీ అభ్యంతరం ఉండక్కర్లేదు. చనిపోయిన వ్యక్తిని స్మరించుకుంటూ సంతాపం తెలియజేయడం సర్వసాధారణమే. అయితే ఆ భాగ్యం మోడీ భార్య యశోధాబెన్‌కు దక్కలేదంటే నమ్మండి. అహ్మదాబాద్‌లో అంత్యక్రియలకు హాజరుకాకుండా మోడీ ఆదేశాల మేరకు ఆయన భార్య యశోదాబెన్‌ను అడ్డుకున్నారు సుమా! అదేంటి? అంత్యక్రియలకు రాకుండా ఎవరైనా అడ్డుకుంటారా! అని ఆశ్చర్యపోకండి. వాస్తవంలో జరిగిందిదే. సాక్షాత్తు మోడీజీ, తన భార్యను తన తల్లీ అంత్యక్రియల్లో పాల్గొనివ్వకుండా పోలీసులను పెట్టి మరీ హౌస్‌అరెస్ట్ చేయించారు సుమా!!. అలా ఎందుకంటారా? ఒకవేళ యశోదాబెన్ మోడీ తల్లీ హిరాబెన్ అంత్యక్రియలకు వస్తే, ఆమెను తన భార్యగా అంగీకరించినట్టే అవుందనే ఆలోచనతోనే పోలీసు కాపలాపెట్టినట్టు బీజేపోళ్లే చెవులు కొరుక్కుంటున్నారు... హతవిధి!

- బి.బసవపున్నయ్య

సినిమా పండుగలొచ్చే...

సంక్రాంతి పండుగ సంబురాలు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగ మూడు రోజులపాటు చేసుకుంటారు. ఇప్పటికే పాఠశాలలకు, కళాశాలలకు సెలవులొచ్చాయి. కానీ మరో పండుగ సంబురాలు కూడా వచ్చాయి. కొత్త సినిమాలు సంక్రాంతికి సందడి చేయనున్నాయి. పెద్ద హీరోల సినిమాలు హోరెత్తించనున్నాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన పెద్ద హీరోల డబ్బింగ్ చిత్రాలు విడుదల కానున్నాయి. చిన్న హీరోలు, చిన్న సినిమాలు కూడా రాబోతున్నామయి. పెద్ద హీరోలైన చిరంజీవి, బాలయ్య చిత్రాలు సంక్రాంతికి విడుదల కానుండడంతో అభిమానులకు సంక్రాంతి పండుగతోపాటు సినిమా సందడి మొదలైంది. తమ సినిమా విడుదలవుతుందంటే చాలు హీరో, హీరోయిన్లకు టెన్షన్‌కు మొదలైంది. అందుకే ప్రీ రిలీజ్ ఫంక్షన్లు భారీ ఎత్తున చేస్తున్నారు. అందుకు విపరీతమైన ప్రచారం చేస్తున్నారు. వీరసింహారెడ్డి చిత్రం ప్రీ రిలీజ్ ఫంక్షన్ కోసం కథానాయకుడు నందమూరి బాలకృష్ణ ప్రత్యేక ఛాపర్‌నే ఉపయోగించారంటే, వారు ఏ స్థాయిలో ప్రచారం చేస్తున్నారో చెప్పవచ్చు. ఎన్నడూ లేనిది మోగాస్టార్ చిరంజీవి కూడా వాల్తేరు వీరయ్య చిత్రం ప్రీ రిలీజ్ ఫంక్షన్లు గ్రాండ్‌గానే చేశారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు సభలు పెట్టినట్టుగానే... పోటీలు పడి హీరోలు ప్రీ రిలీజ్ ఫంక్షన్లు చేస్తున్నారనే టాక్ వినిపిస్తున్నది. అసలే పెద్ద హీరోలు, థియేటర్ యాజమానాలు ముందుగా వారికే ఇవ్వాలి. అయినప్పటికీ పెద్ద హీరోలు కూడా టెన్షన్ పడుతున్నట్టు కనపడుతున్నది. పెద్ద హీరోల దాటికి చిన్న సినిమాలు గిలగిల కొట్టుకుంటున్నాయి. ఆ సినిమాలకు థియేటర్లు దొరుకుతాయో లేదో అనే ఆందోళన వెంటాడుతున్నది. ప్రేక్షకులు అదరణ ఎలా ఉంటుందో, అభిమానులు సంతృప్తి చెందుతారో లేదో, కలెక్షన్లు ఎలా ఉంటాయోననే ఆందోళన వెంటాడుతున్నది. అయితే సంక్రాంతి సినిమాలకు మంచి ఆదరణ ఉంటుందని సినీ వర్గాలు అంటున్నాయి.

- గుడిగ రఘు

వాట్సప్‌లో 'కరోనా'

అందులో నిజమెంతో తెలియదు! ఆ సమాచారం మాత్రం అదే పనిగా వాట్సప్ గ్రూపుల్లోకి పంపించడం, దాంతో జనాల్లో ఏదో జరుగుతుందనే ఆందోళన. ప్రపంచంలో ఏదో దేశంలో కరోనా కేసులు పెరిగిపోతున్నాయని హడావుడి. కరోనా మహమ్మారి మొదలైనప్పటి నుంచి దాంట్లో కొత్త, కొత్త వేరియంట్లు పుట్టుకొస్తున్న సంగతి తెలిసిందే. వీటిలో కొన్ని వేరియంట్లు ప్రమాదకరంగా మారగా, మరికొన్ని నామమాత్రంగా మిగిలిపోయాయి. కరోనా కన్నా భయాందోళనతో ఎక్కువగా ప్రజలు మరణాల పాలు కావడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ, దేశంలో, రాష్ట్రంలో అధికారికంగా వచ్చే సమాచారాన్ని మాత్రమే నమ్మాలని పదే పదే ప్రభుత్వాలు ప్రచారం చేశాయి. అయినప్పటికీ సామాజిక మాధ్యమాల్లో అక్కడ అలా ఉందట... ఇక్కడ ఇలా ఉందట.. అంటూ భయపెట్టే మెసేజ్‌లు మాత్రం ఆగడం లేదు. రాష్ట్రంలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటల నుంచి శనివారం సాయంత్రం ఐదు గంటల వరకు కేవలం ముగ్గురికి మాత్రమే కోవిడ్-19 ప్రబలినిట్లు నిర్ధారణయింది. మరో వైపు కొత్త వేరియంట్లు వస్తే గుర్తించేందుకు వీలుగా కరోనా ప్రభావిత దేశాల నుంచి వచ్చే వారికి పరీక్షలు నిర్వహిస్తున్నారు. కోవిడ్-19కు సంబంధించిన సమాచారంతో ఆందోళన చెందాల్సిన పని లేదనీ, జాగ్రత్తలు పాటిస్తే సరి అని అధికారుల చెబుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అయ్యే అవాస్తవ సమాచారాన్ని పక్కన పెడితే ఆరోగ్యంగా ఉండొచ్చు...

-కె.ప్రియకుమార్

"ఏది నిజం?"



> దేవుళ్ళ మీద చర్చలు, అభిప్రాయాలు ఈనాటివి కావు! కాని ఇప్పుడే వాటి మీద కోట్లాట వరకూ వెళ్ళిందంటే దానికి కారణం ఏమిటో ఆలోచించు! ఈ రోజు వరకూ నీకు ఉద్యోగం లేదు! ఏట్లా రెండు కోట్లు ఉద్యోగాలు ఇచ్చి ఉంటే ఏదో ఒక ఉద్యోగం వచ్చేది కదా! దేశం 100లక్షల కోట్ల అప్పులో మునిగింది. మన అకౌంట్లలో 15లక్షల చొప్పన పడకుండా ఇంత అప్పు పెరిగింది! మరి ఈ అప్పు ఎవరి అకౌంట్లలో పడిందో మీలాంటి వారు ఆలోచించకుండా ఉండటానికే ఒకడు దేవుడు లేడంటాడు! ఒకడు ఉన్నాడంటాడు! మధ్యలో నీలాంటి వారు ఫైటింగులు చేస్తారు! అంతే అసలు సమస్య పక్కకి పోతుంది!"

పండక్కి ఇంకా వారం రోజులు టైముంది. అయితే చుట్టాలు, ఇంటివాళ్ళకి టైము అవసరం లేదు కదా! అంతా వారం ముందుగానే వచ్చేస్తున్నారు. అమ్మమ్మ వాళ్ళింటికి రావటానికి ఆలస్యం దేనికంటూ దిగిపోయారు నందినీ, చరణ్ ఇద్దరూ.

"అమ్మమ్మా ఎక్కడున్నావే!" అంటూ ఇద్దరూ ఒక రేంజ్‌లో అరిచారు!

అమ్మమ్మ లోపల్నించి చెమట తుడుచుకుంటూ వచ్చింది. మనవడిని, మనవరాలిని చూడగానే ఆమెకు పట్టరాని సంతోషమయ్యింది. ఇద్దర్ని దగ్గరికి తీసుకుని చాలా సంతోషపడిపోయింది. వాళ్ళిద్దర్ని అట్లాగే చూస్తుండిపోయింది.

"అమ్మమ్మా ఎంత సేపు మమ్మల్ని మా ఆకలి తీరలేదు!" అన్నారు ఇద్దరూ.

"అయ్యో! నా మతిమండ! మిమ్మల్ని చూసిన సంతోషంలో అన్ని మరిచిపోయాను! పదండి ముందు తిందురుగాని!" అంటూ వాళ్ళిద్దర్ని లోపలికి తీసుకెళ్ళి భోజనాలకు ఏర్పాటు చేసింది.

వాళ్ళిద్దరూ అమ్మమ్మ పెట్టినవన్నీ లాగించేస్తున్నారు! కావల్సినవి అడిగి మరీ పెట్టించుకుని తింటున్నారు. అమ్మమ్మ కూడా వారి కోసం ముందే అన్నీ వండి సిద్ధంగా ఉంచింది.

అక్క, తమ్ముడు భోజనాలు అయ్యాక వరండాలో కూర్చుని ఫోన్లు పట్టుకున్నారు. ఇంతలో అమ్మమ్మ కూడా భోజనం చేసి వచ్చి కూర్చున్నది.

"ఏరా చరణ్! నీ శబరిమల యాత్ర ఎలా జరిగింది! ఈసారి ముందుగానే పూర్తి చేశావు!" అన్నది అమ్మమ్మ.

"ఆఁ వాడి శబరియాత్ర కన్నా ముందే ఫైటింగ్ చేశాడు. ఆ సంగతి కూడా అడుగు చెబుతాడు!" అన్నది నందిని.

"ఫైటింగ్ ఏమిట్రా! అయ్యప్ప మాల వేసుకున్నావు గదా!" ఆశ్చర్యంగా అడిగింది అమ్మమ్మ.

"వాడెవడో అయ్యప్పస్వామిని నోటికొచ్చినట్లు అన్నాడు. నేనూరుకుంటానా, ఉరికించి కొట్టాను! మాల వేసుకున్నంత మాత్రాన అయ్యప్పను మాటలంటే సహిస్తానా?" అన్నాడు చరణ్.

"మాల వేసుకున్నప్పుడు ఇంద్రియ నిగ్రహం పాటించాలి! ప్రతి వ్యక్తిలోనూ అయ్యప్పను చూడాలి! అందుకే మాల ధారులందరూ ఎదుటివారిని అయ్యప్పా, స్వామీ అని అంటారు! మరి నీవేమో ఫైటింగ్ చేశావు! నీకు ఇంద్రియ నిగ్రహం ఏదిరా?" అన్నది నందిత.

"వాడు మమ్మల్ని రెచ్చగొట్టాడు. పరాయి ఆలోచనా విధానం నాస్తికత్వం. అది ఈ హిందూ దేశంలో చెల్లదు! అంగీకరించం!" అన్నాడు చరణ్.

అమ్మమ్మా, నందితా ఇద్దరూ నవ్వారు.

"ఎందుకూ నవ్వుతున్నారు?" చరణ్ ఉడుకుతున్నాడు.

"రేయ్‌ఁ. నీ అమాయకత్వానికి నవ్వు వచ్చింది. ఎవడో వచ్చి రెచ్చగొడితే, రెచ్చిపోతే, నీ దీక్షకు, నీ మాలధారణకు అర్థం ఏమిటీ? మండల రోజు ఇంద్రియ నిగ్రహంతో, స్వయం పాకం నేలమీద నిద్ర మొదలైన కఠోర నియమాలు ఎందుకు పాటిస్తారో తెలుసా" అడిగింది అమ్మమ్మ.



"తెలుసు! మండలం రోజులు నియమాలు పాటిస్తే, శరీరం, మనసు, వాటికి అలవాటు పడుతుందని!" ఉడుక్కుంటూనే అన్నాడు చరణ్.

"మరి వీరంతా దీక్షలో ఉంటూనే, నియమాలను ఉల్లంఘించారు! అంటే అయ్యప్ప దీక్ష ధారణను కాకుండా మరేదో ఆలోచనకు లొంగిపోయారన్న మాట!" అన్నది అమ్మమ్మ.

"కన్ఫ్యూజ్ చేయకు అమ్మమ్మా! అయ్యప్పను కాకుండా మరేదో ఎట్లా ఆలోచిస్తాం? అయ్యప్పను మాటలంటేనే స్పందించాం! నాస్తికత్వం మన సంప్రదాయం కాదు! అందుకే బుద్ధి చెప్పాం!" అన్నాడు చరణ్.

"నేనూ అదే అంటున్నా! నీ ప్రాబ్లెం ఎంటీ నాస్తికత్వమే కదా!" అన్నది అమ్మమ్మ.

"అవును నాస్తికత్వమే! అది మన దేశ సంప్రదాయం కాదు! ఈ దేశంలో దానికి చోటు లేదు!" అన్నాడు చరణ్.

"నీవు పొరబడుతున్నావు చరణ్! ఈ దేశంలో అస్తిక భావాజాలానికెంత ప్రాధాన్యత ఉందో, నాస్తిక భావాజాలానికి అంతే ప్రాధాన్యత ఉంది! చార్వాకులు, బౌద్ధులు, జైనులు మొదలైన వారు నాస్తికవాదాన్ని ఎంతో అభివృద్ధి చేశారు! ఆస్తిక, నాస్తిక వాదాలు మన భారతీయ సంప్రదాయిక సిద్ధాంతాలు! వాటిల్లో ఒక్కటే ఉందని చెప్పటం అమాయకత్వం!" అన్నది అమ్మమ్మ.

"అమ్మమ్మా! నీవు రోజూ పూజలు చేస్తావు కదే!" అన్నాడు చరణ్ ఆశ్చర్యంగా.

"అవున్రా! నేను పూజలు చేస్తాను! అది నా నమ్మకం. కాని, నా నమ్మకాన్ని ఎవరి మీదో రుద్దను! నీలా ఫైటింగులు చేయను!" అన్నది అమ్మమ్మ.

"చరణ్ బుర్ర గోక్కున్నాడు! ఇంతకూ అమ్మమ్మ ఏం చెబుతుందో అర్థం కావటం లేదు!

"బుర్రలో ఉన్నదాన్ని కూడా పాడుచేసుకోకు! మనదేశం తాత్వికంగా ఎంతో సుసంపన్నమైంది! ఆస్తిక, నాస్తిక భావనలు అనాదిగా కొనసాగుతున్నవే! మన తాత్విక ధోరణి కొంతైనా తెలియని వాళ్ళే నీలా మాట్లాడుతున్నారు! నేను పూజచేసేది నిజమే! కాని నాస్తికులను కూడా గౌరవిస్తాను. నా నమ్మకం ఎంత బలంగా ఉందో అంతే బలమైన విశ్వాసం కలిగి ఉండే హక్కు వారికీ ఉంది! దాన్ని కాదనే హక్కు ఎవరికీ లేదు! ఎవరి అనుభవాలు, విజ్ఞానం మేరకు వారి ఆలోచనా ధోరణి ఏర్పడుతుంది! అంతమాత్రానా దాన్ని తప్పనే అధికారం ఎవరికీ లేదు!" అన్నది అమ్మమ్మ.

"ఈ తత్వశాస్త్రం ఎప్పుడు చదివావే?" అమాయకంగా అడిగాడు చరణ్.

"ఎప్పుడు చదివానని కాదురా! చదివింది అర్థమైందా లేదా?" అన్నది అమ్మమ్మ.

చరణ్‌కి ఏమనాలో తోచలేదు!

"ఒరేయ్ చరణ్! మళ్ళీ చెబుతున్నా విను! ఎవరి అభిప్రాయాలు వారివి! పక్కవారి అభిప్రాయాలకు దెబ్బతీసే అభిప్రాయాలు చాలా బలహీనమైనవి! దేవుళ్ళ మీద చర్చలు, అభిప్రాయాలు ఈనాటివి కావు! కాని ఇప్పుడే వాటి మీద కోట్లాట వరకూ వెళ్ళిందంటే దానికి కారణం ఏమిటో ఆలోచించు! ఈ రోజు వరకూ నీకు ఉద్యోగం లేదు! ఏట్లా రెండు కోట్లు ఉద్యోగాలు ఇచ్చి ఉంటే ఏదో ఒక ఉద్యోగం వచ్చేది కదా! దేశం 100లక్షల కోట్ల అప్పులో మునిగింది. మన అకౌంట్లలో 15లక్షల చొప్పన పడకుండా ఇంత అప్పు పెరిగింది! మరి ఈ అప్పు ఎవరి అకౌంట్లలో పడిందో మీలాంటి వారు ఆలోచించకుండా ఉండటానికే ఒకడు దేవుడు లేడంటాడు! ఒకడు ఉన్నాడంటాడు! మధ్యలో నీలాంటి వారు ఫైటింగులు చేస్తారు! అంతే అసలు సమస్య పక్కకి పోతుంది!" అన్నది అమ్మమ్మ."అమ్మమ్మా నాకు జ్ఞానోదయం అయ్యింది!" అన్నాడు చరణ్.

-ఉషాకిరణ్



డా.సాహితీ కొండపల్లి... వైద్య పరికరాలు, ఫార్మాస్యూటిక్స్‌కు సంబంధించిన రెగ్యులేటరీ రైటింగ్ కంపెనీ అయిన క్రైటీరియన్ ఎడ్జ్‌కి డైరెక్టర్‌గా ఉన్నారు. ఇక్కడ ఆమె 40 మందికి పైగా వైద్య రచయితల బృందాన్ని పర్యవేక్షిస్తూ తమ లక్ష్యాలను సాధించడంలో అవసరమైన వ్యూహాలను రూపొందిస్తూ వాటిని విజయవంతంగా అమలు చేస్తున్నారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో ఒక విజన్ నిర్మించడం, వాటిని అమలు చేయడం, ప్రతిభ ఎక్కడున్నా గుర్తించడం, అభివృద్ధి చేయడంలో ఆమెకు విస్తృతమైన నైపుణ్యం ఉంది. వ్యూహాత్మక నాయకురాలిగా తన కంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తనతో పాటు పని చేసే ఉద్యోగులందరూ అభివృద్ధి చెందగల వాతావరణాన్ని నిర్మించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న ఆమె ఇటీవలె ఉమెన్స్ లీడర్ ఫోరం పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పరిచయం నేటి మానవిలో...

వ్యూహాత్మక నాయకురాలు సాహితి

సాహితీ విజయవాడలో పుట్టి పెరిగారు. అక్కడే నిర్మల హైస్కూల్‌లో చదువుకున్నారు. తల్లి వినత, తండ్రి కొండపల్లి పావన్. నాయనమ్మ దుర్గాదేవి, తాతయ్య కె.ఎల్.నరసింహారావు. ఈయన ఇల్లందు నుండి మూడు సార్లు ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. అలాగే అమ్మమ్మ విజయ, తాతయ్య లంకా జోగరావుగారు. వీరిది వామపక్ష భావాలు కలిగిన కుటుంబం. దాంతో చిన్నప్పటి నుండి ఆమె కూడా అవే భావాలతో పెరిగారు. సాహితి మెడికల్ ఫీల్డ్‌లోకి రావడానికి డా.పుచ్చలపల్లి రాంచంద్రారెడ్డి కొడుకు డా.మిత్ర స్ఫూర్తి. ఆయన గైడెన్స్‌లోనే ఆమె ఈ రంగంలోకి అడుగుపెట్టారు. చెన్నైలోని S.R.M డెంటల్ కాలేజ్ నుండి డెంటల్ సర్జరీలో బ్యాచిలర్ డిగ్రీ చేశారు. తర్వాత యుకే లోని క్రాన్‌ఫీల్డ్ యూనివర్శిటీ నుండి క్లినికల్ రీసెర్చ్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ప్రిస్క్రిప్షన్ మెడిసిన్ కోడ్ ఆఫ్ ప్రాక్టీస్ అథారిటీ (PMCPA) నుండి అసోసియేషన్ ఆఫ్ ది బ్రిటిష్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీ (ABPI) కోడ్‌లో ధృవీకరణ పొందారు.

కొత్త సవాళ్లు స్వీకరిస్తూ...

క్రైటీరియన్ ఎడ్జ్ డైరెక్టర్‌గా ప్రవేశించడానికి ముందు ఆమె గ్లోబల్ హాస్పిటల్స్‌లో జూనియర్ డ్యూటీ డాక్టర్‌గా పనిచేశారు. అప్పటి నుండే కొత్త సవాళ్లను స్వీకరించేవారు. ఆ తత్వమే హెల్త్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో మెడికల్ అడ్వైజర్‌గా తన కెరీర్‌ను మార్చింది. అక్కడ ఆమె నాణ్యమైన వైద్య సలహాలను అందించడానికి 450 మంది సహచరులకు శిక్షణ ఇచ్చారు. దీర్ఘ శ్రేణి వ్యాపార అభివృద్ధికి ఫైనాన్స్, ఆర్&డి, సేల్స్, మార్కెటింగ్‌తో అనుసంధానం చేసింది. కెరీర్ మధ్యలో రెండు సంవత్సరాలు మెడికల్ రైటర్‌గా, ఏడు సంవత్సరాలు మెడికల్ సేఫ్టీ మేనేజర్‌గా పనిచేశారు. నైపుణ్యం ఉన్న రంగాలలో బృందానికి నాయకత్వం వహించడం, భద్రతా నివేదికలు, పత్రాలను సమీక్షించడం వంటివి ఆమె కెరీర్‌లో ఎన్నో ఉన్నాయి.

వివరణాత్మక అనుభవం

అనేక గ్లోబల్ మ్యాట్రిక్స్ సంస్థలలో క్రాస్-ఫంక్షనల్‌గా పనిచేయడం ఆమె వృత్తి జీవితంలో భాగం. మొత్తంమీద ఆమెకు ఫార్మాస్యూటికల్, మెడికల్ డివైజ్, హెల్త్ కేర్ రెగ్యులేటరీ వర్క్‌లో 12 సంవత్సరాల అనుభవం ఉంది. MDD క్లాస్ IIb & III, క్లాస్ IA-III/AIMD డాక్యుమెంట్‌ల మెడికల్ రైటింగ్‌లో ఎనిమిది సంవత్సరాలకు పైగా అలాగే నాలుగు సంవత్సరాల పైగా వివరణాత్మక అనుభవం ఉంది. MDR, MEDDEV 2.7/1, rev 4 రెగ్యులేటరీ రైటింగ్, ప్రోగ్రామ్ మేనేజర్‌గా 10 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. ఆమె 35 కు పైగా MEDDEV 2.7/1 rev 4 క్లినికల్ మూల్యాంకన నివేదికల (వైద్య పరికరాలు) ప్రాజెక్ట్ నిర్వహణను విజయవంతంగా సాధించారు.

వైవిధ్యంగా ఆలోచిస్తూ...

సాహితీకి చిన్నతనం నుండే పుస్తకాలు చదవడం అంటే చాలా ఇష్టం. ప్రస్తుతం ఆమె నిరుపేద పిల్లలకు విద్య అందించేందుకు ఆసక్తి చూపుతున్నారు. కొత్త ప్రదేశాలకు వెళ్ళడమంటే ఆమెకెంతో ఇష్టం. ఈ ప్రయాణాలు తనకు వినోదంతో పాటు ఎన్నో కొత్త విషయాలు నేర్చుకునేందుకు ఉపయోగపడతాయని ఆమె భావిస్తున్నారు. నిత్యం వైవిధ్యంగా ఆలోచించే ఆమెకు చేస్తున్న పని పట్ల అపారతమైన ప్రేమ, బాధ్యత ఉంది. పని చేసే క్రమంలో వచ్చే సవాళ్ళను, సమస్య పరిష్కారంలో ముందు భాగంలో ఉంటారు. తనతో పాటు పని చేసే ఉద్యోగులను తన కుటుంబంలా ప్రేమిస్తారు.

నాయకులకు ఈ లక్షణాలు చాలా ముఖ్యమైనవి అని ఆమె అంటారు. ఒక ప్రాజెక్ట్ తీసుకుంటే దాని గురించి శ్రద్ధ వహించడం, ప్రాజెక్ట్ విజయవంతం చేయడంలో బృందాన్ని ప్రేరేపించడం ఆమెలోని ప్రత్యేక సామర్థ్యం. డా.సాహితీది ఉత్పాదకత, ఆశయ సాధనలో పట్టుదలతో కృషి చేసే అరుదైన వ్యక్తిత్వం. సంస్థలోని మిగిలిన జట్టుకు గొప్ప ఉదాహరణగా నిలుస్తారు. ప్రతి ఒక్కరూ ఆమెతో కలిసి పనిచేయడానికి ఎంతో ఇష్టపడతారు.

నిత్యం తపిస్తారు

మార్పుకు నాయకత్వం వహించడానికి, ఫలితాలను అందించడానికి, మంచి ఉత్సాహంతో చాలా నిమగ్నమైన బృందాలను రూపొందించడానికి సాహితీ నిత్యం తపిస్తుంటారు. ఆమెలోని కమ్యూనికేషన్, నాయకత్వ లక్షణాలు ఆమెను శక్తివంతమైన, స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా నిలబెట్టాయి. అంతేకాదు ఆమె నిర్వహించే సంయమనం, ముక్కుసూటితనం, ప్రతి ఒక్కరి నుండి నేర్చుకోవడానికి ప్రయత్నించే స్వభావం ఆమెను ఉన్నతమైన వ్యక్తిగా నిలబెట్టాయి. ఇప్పుడు జాతీయ స్థాయి అవార్డు అందుకునేలా చేశాయి. లూధియానా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఉమెన్ లీడర్స్ ఫోరం ఆమెకు ఉత్తమ నాయకత్వ విభాగంలో ఈ పురస్కారాన్ని అందించింది.

– సలీమ

బాధ్యత మరింత పెరిగింది




జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం చాలా సంతోషంగా ఉంది. ఇన్ని సంవత్సరాల కష్టానికి ప్రతిఫలం దక్కింది. అయితే ఇలాంటి అవార్డులు మన బాధ్యతను మరింత పెంచుతాయి. కంపెనీ కూడా నాపై నమ్మకం పెంచుకుంటుంది. అలాగే నాకూ ఇంకా కొత్తగా చేయాలి అనే తపన పెరిగింది. మా తాతయ్య లంకా జోగారావుగారు ప్రజాశక్తి పత్రికలో చనిపోయే వరకు పని చేశారు. ఆయన క్రమశిక్షణ చూస్తూ పెరిగాను. నేనూ అలా వుండాలి అని అప్పుడే నిర్ణయించుకున్నాను. అదే నన్ను నిలబెట్టింది. కెరీర్ పరంగా డా.మిత్రా గారు సహకరిస్తే కుటుంబ పరంగా అమ్మా, నాన్న ప్రోత్సాహం చాలా ఉంది. ముఖ్యంగా నాన్న ఎంతో అండగా నిలబడ్డారు. పెండ్లి తరువాత కొన్ని సమస్యల వలన విడాకులు తీసుకోవల్సి వచ్చింది. ఆ సమయంలో నేనేమైపోతానో అని చాలా భయపడ్డారు. అప్పుడు నాన్నతో పాటు ఆయన స్నేహితులు నాలో మనోధైర్యాన్ని నింపారు. మానసికంగా నన్ను నన్నుగా నిలబెట్టడానికి అన్ని విధాలుగా సహకరించారు. చాలా మంది ఆడపిల్లలు కుటుంబంలో సమస్యలు వస్తే తల్లిదండ్రులకు చెప్పుకోలేక తమలో తామే బాధపడుతున్నారు. కానీ ఆడపిల్లకు తల్లిదండ్రుల నుండి సపోర్ట్ ఉంటే ఎన్ని కష్టాలు వచ్చినా తట్టుకొని నిలబడగలరు. ఏదైనా సాధించగలరు అనడానికి నేనొక ఉదాహరణగా అని ఈ సందర్భంగా గర్వంగా చెబుతాను.



కొందరికైనా జీవితాన్ని ఇవ్వాలి

ప్రస్తుతం నేను పనిచేస్తున్న కంపెనీ డైరెక్టర్లు నన్నపనేని సదాశివరావుగారు, లలిత జొన్నవిత్తులగారు. వీరితో కలిసి పని చేయడం మొదలుపెట్టిన తర్వాత నేను గమనించింది "మనం ఎంత మందికి ఉద్యోగాలు ఇప్పించగలిగితే అంత మంచిది. ఎందుకంటే అంత మందికి మనం జీవితాన్ని ఇచ్చినట్టు" అని వాళ్ళు ఎప్పుడూ అంటుంటారు. మనం ఎవరితో కలిసి ప్రయాణం చేస్తున్నామో వారి ప్రభావం మనపై ఉంటుంది. అలా వారి ఆలోచనలు నన్ను కూడా ప్రభావితం చేశాయి. ఉద్యోగాలు అవకాశం కల్పించి కొంతమందికైనా జీవితాన్ని ఇవ్వాలి. మా టీంను మేమే ట్రైన్ చేసి వారికి మా కంపెనీలో ఉద్యోగం వచ్చేలా చేయాల్సిన బాధ్యత ఓ టీమ్ లీడర్‌గా నాపై ఉంది. కాబట్టి కొత్తగా వచ్చే ప్రతి టీంకు సరైన శిక్షణ ఇచ్చి వారు కచ్చితంగా ఉద్యోగం పొందేలా చేయడం నా లక్ష్యంగా పెట్టుకున్నాను.

అవగాహన పెంచుకోండి



ఈ మధ్య కాలంలో సంప్రదాయంగా ఉద్యోగంలో కుదురుకోవాలనుకునే అమ్మాయిల కంటే... సొంతంగా వ్యాపారం చేయాలనుకునే వారి సంఖ్య పెరిగింది. ఇందుకు చేయాలన్న పట్టుదల, పెట్టుబడులతో పాటూ అదనంగా మరికొన్ని నైపుణ్యాలూ కావాలని చెబుతారు నిపుణులు.

- అసలు వ్యాపారం ఎందుకు చేయాల నుకుంటున్నారు? ఏం చేయాలను కుంటున్నారు అన్న స్పష్టత లేకుండా ముందుకు వెళ్లలేరు. ఈ విషయంలో కచ్చితంగా కొంత పరిజ్ఞానం అవసరం. ఇందు లో అవగాహన కావాలను కుంటే బిజినెస్ కన్సల్టెంట్ల సాయం తీసుకోవచ్చు.
- పెట్టుబడి, ప్రణాళిక, పట్టుదలతో పాటూ... తగినంత సమయం కేటాయించగలగాలి. ముందుగానే మహి ళలు ఈ విషయాన్ని అర్థం చేసుకుని తగ్గట్టుగా టైం మేనేజ్‌మెంట్ అలవాటు చేసుకోవాలి. ముఖ్యంగా పెండ్లయినవారు... ఇంటినీ, పిల్లల్నీ, ఇతర బాధ్యతల్నీ సమన్వయం చేసుకునేలా ముందే మానసికంగా సిద్ధం అవ్వాలి.
- ఇతరులపై ఆధారపడి వ్యాపారం చేయాలనుకోవద్దు. ఇది ఏ సమయంలో అయినా బెడిసి కొట్టే ప్రమాదం ఉంది. అందుకే మహిళలనే భయాల్ని వదిలేసి... అన్ని విషయాల్లోనూ పట్టు తెచ్చుకోవడం మంచిది. మార్కెటింగ్ గురించి తెలుసుకునేందుకు విస్తృతంగా వ్యక్తులతో మాట్లాడాలి. అంతర్జాలంపై పట్టు తెచ్చుకోవాలి. ఇవన్నీ మీకో చక్కటి మార్గాన్ని చూపిస్తాయి.
- వ్యాపారమైనా, జీవితమైనా అంతా సాఫీగా సాగిపోతుంది అనుకుంటే పొరపాటు. కష్టనష్టాలనూ, లాభనష్టాల్నీ బేరీజు వేసుకుంటూ లోపాలు సరిదిద్దుకుంటూ పునాదిని బలపరుచుకోవాలి. ఎప్పటికప్పుడు మార్కెట్ పోకడల్నీ, వ్యాపారాన్ని ప్రభావితం చేసే వివిధ అంశాలనూ తెలుసుకోగలిగితేనే మీరూ విజయం సాధించగలరు.
- కేవలం ఉద్యోగులకే కాదు వ్యాపారం చేయాలనుకున్నవారూ నెట్‌వర్క్‌ని విస్తరించుకోగలగాలి. ఓ మెంటార్‌ని పెట్టుకుని సలహాలు తీసుకోవడం, వ్యాపారం గురించి పది మందికి తెలియజేయడం, సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం... వంటివన్నీ నయా మార్కెటింగ్ సూత్రాలు. వీటినీ ఒంటపట్టించుకోవాల్సిందే.

ఇట్ల చేద్దాం



మూడు చెంచాల పాలకు చెంచా గ్లిజరిన్ కలిపి ముఖానికి రాసి ఆరనిచ్చి రాత్రంతా వదిలేయాలి. ఉదయం చల్లని నీటితో కడిగితే ముఖ చర్మ రంధ్రాల్లో మురికి దూరమవుతుంది. బయటికెళ్లొచ్చిన తర్వాత ముఖంపై పేరుకొన్న దుమ్ము, ధూళిని దూరం చేయడానికి, అలాగే మేకప్‌ను శుభ్రపరచడానికీ ఇది ఉపయోగపడుతుంది. అరకప్పు నీటిలో చెంచాన్నర గ్లిజరిన్, మూడు చెంచాల మొక్కజొన్న పిండి కలిపి చిక్కగా అయ్యేవరకు ఉడికించి చల్లార్చాలి. ఈ పేస్టును ముఖానికి రాసి తడీపొడిగా ఉన్నప్పుడు గోరువెచ్చని నీటితో కడిగితే చాలు. ముఖచర్మంపై మురికి పోయి అద్దంలా మెరుస్తుంది.

అభ్యంతరాలు ఇవ్వండి..ఆందోళనలు వద్దు

(మొదటిపేజీ తరువాయి)

మాత్రమేనని, మార్పులు చేర్పులకు అవకాశం ఉందని, ఎవరూ ఆందోళనకు గురికావొద్దని సూచించారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. కామారెడ్డి పట్టణంలోని ప్రధాన కూడలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి మాస్టర్ ప్లాన్ వివరాలను తెలియజేశామన్నారు. ఇప్పటి వరకు 1026 అభ్యంతరాలు వచ్చాయని తెలిపారు. మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ ఫైనల్ కాలేదని సూచించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అభ్యంతరాలను రైతులు కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో, కలెక్టర్ కార్యాలయంలో తెలియజేయవచ్చని అన్నారు. రైతులు ఇచ్చిన అభ్యంతరాలను పరిశీలించి ఉన్నతాధికారులకు పంపిస్తామని చెప్పారు. డ్రాఫ్ట్‌లో మార్పులు, చేర్పులు చేసే వీలు ఉందన్నారు. ఇండస్ట్రియల్ ఏరియా డ్రాఫ్ట్.. ఇది ప్రతిపాదన మాత్రమేనని, రైతులు అపోహలకు గురి కావద్దన్నారు. 2000లో పాత మాస్టర్ ప్లాన్ తయారు చేశారని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ జోన్ ఏర్పాటు చేశారని, అక్కడ ఇంతవరకు ఎలాంటి పరిశ్రమలూ నెలకొల్పలేదని వివరించారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రెస్‌మీట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే పాల్గొన్నారు.

హైకోర్టులో రైతుల రివ్యూ పిటిషన్

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రెండో వార్డ్‌కు సంబంధించిన పరపల్లి రైతులు మాస్టర్ ప్లాన్‌ను వ్యతిరేకిస్తూ శనివారం హైకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. తమను సంప్రదించకుండా, కనీసం చర్చించకుండా, రిక్రియేషన్ జోన్‌గా ప్రకటించడాన్ని సవాల్ చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్టు రైతులు తెలిపారు. ఈ కేసు సోమవారం విచారణకు రానున్నట్టు రైతుల న్యాయవాది సృజన్ కుమార్ రెడ్డి తెలిపారు.

ఉన్నత విద్యా రంగాన్ని దెబ్బ తీసే చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

వుండవు. అలాగే విదేశీ కరెన్సీ ఖాతాల నిర్వహణ, చెల్లింపులు, చెల్లింపులను తిరిగి వారి స్వదేశానికి పంపడానికి కూడా అనుమతించనున్నారు. ప్రభుత్వం, ఉన్నత విద్యా శాఖాధికారులు అనుసరించే విద్యా విధానాలు దేశంలోని విద్యా క్రమం సార్వభౌమాధికారాన్ని దెబ్బతీస్తాయని పొలిట్‌బ్యూరో పేర్కొంది. 'జాతీయ సమున్నత' హోదానిస్తూ గతంలో, దుకాణాలను ఏర్పాటు చేసుకోవడానికి భారత కార్పొరేట్ సంస్థలకు అనుమతించారు. కానీ ఆ తదుపరి పరిణామాలకు సంబంధించి ఎటువంటి సమాచారాన్ని ప్రజలకు బహిర్గతం చేయలేదు. అలాగే, నూతన విద్యా విధానం, కోవిడ్ సమయంలో ఆన్‌లైన్ విద్యపై అత్యుత్సాహంతో ప్రస్తుతం భారత ఉన్నత విద్యారంగం కొట్టుమిట్టాడుతోంది. కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో డ్రాపౌట్ల రేట్లు బాగా పెరిగాయని అన్ని అధ్యయనాలు వెల్లడించాయి. ఆర్థిక, సామాజిక అసమానతలను ఎదుర్కొంటున్న విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు అందడం కష్టతరమవుతుంది. ప్రతిపాదిత చర్యలతో ప్రస్తుతం దేశ ఉన్నత విద్యా రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిష్కరించలేమని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఈ ముసాయిదా ప్రతిపాదనను యుజిసి, ప్రభుత్వం రద్దు చేయాలని పొలిట్‌బ్యూరో కోరింది. ఉపాధ్యాయుల సంఘాలు, విద్యార్థుల సంఘాలు, ఉన్నత విద్య భవిష్యత్ పట్ల తీవ్రంగా ఆందోళన చెందే వారందరితో చర్చలు జరపాలని కోరింది. రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించకుండా ఏకపక్షంగా చర్యలు తీసుకోవడానికి యుజిసికి చట్టబద్ధంగా ఎలాంటి హక్కు, అర్హత లేదని పేర్కొంది. యూజీసీ, ప్రభుత్వం ఈ ఏకపక్షవాదాన్ని ఇంతటితో నిలుపు చేసేలా అన్ని ప్రజాస్వామిక, దేశభక్తియుత శక్తులు పోరాడాలని సీపీఐ(ఎం) విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఆరెంజ్ హెచ్చరిక జారీ

(మొదటిపేజీ తరువాయి)

కొమ్రంభీమ్ అసిఫాబాద్, ఆదిలాబాద్, జయశంకర్‌భూపాలపల్లి, ములుగు, జగిత్యాల, మంచిర్యాల, రంగారెడ్డి, కామారెడ్డి, నిర్మల్, పెద్దపల్లి, నిజామాబాద్, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, నల్లగొండ, నారాయణపేట, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, మేడ్చల్-మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, తదితర జిల్లాల్లో పలుచోట్ల పది డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. సిర్పూర్(కొమ్రంభీం అసిఫాబాద్) జిల్లాలో అత్యల్పంగా 11.4 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది.

ఫాసిజంపై పోరుకు అవకాశాలు

(మొదటిపేజీ తరువాయి)

వేశారు. రైతు ఉద్యమం, షాహీన్ బాగ్ పోరాటాలు విజయం సాధించాయనీ, సీఏఏ చట్టాన్ని అమలు చేయకుండా నిలుపగలిగాం... ప్రజలు ఇష్టపడే చాలా విషయాల పట్ల హిందుత్వకు ఆసక్తి లేదు. వారందరితో కలిసి ఫాసిజానికి వ్యతిరేక పోరాటం చేయవచ్చు....' అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఇండియా చాప్టర్ చైర్మెన్ ఆకార్ పటేల్ తెలిపారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విప్లవ రచయితల సంఘం (విరసం) 23వ సాహిత్య పాఠశాల ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఎస్సార్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో భారతదేశంలో ఫాసిజం ప్రత్యేకతలు అనే అంశంపై ప్రసంగించారు.

దేశంలో ఫాసిస్టు ధోరణులతో సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై పోరాటాలు అన్ని ప్రాంతాల్లో ఒకేలా లేవని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నేపథ్యం కారణంగా ఇక్కడ ప్రత్యేక రీతిలో ఉద్యమాలు జరుగుతుంటే, గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో అలాంటి పరిస్థితి లేదని చెప్పారు. ఫాసిజం అంటే దేశాన్ని, జాతిని వ్యక్తి కన్నా ఎక్కువగా చేసి మనిషి మామూలు వ్యక్తిగా మార్చడమన్నారు. పాలకులు నియంతలుగా ఉండటం, అధికార వికేంద్రీకరణ వంటివి ఫాసిజం లక్షణాలని వివరించారు. ఆ ఫాసిస్టు పాలన రాజకీయ ప్రత్యర్థులతో పాటు మేధోపరమైన ప్రతిపక్షాలను అణచివేస్తున్నారని తెలిపారు.

స్పష్టత లేని హిందుత్వ...

ఇతర మతాలకు, నియంతలకు ఉన్నట్టుగా హిందుత్వానికి ప్రామాణిక గ్రంథం లేదని స్పష్టం చేశారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆయా సందర్భాల్లో మాట్లాడిన మాటలు, రాసిన వ్యాసాలనే హిందుత్వవాదులు ఆధారం చేసుకున్నారని పటేల్ చెప్పారు. రాజ్యంతో సహా రాజ్యాంగ సంస్థలకు విమర్శించడం, ప్రతిఘటించే హక్కు లేకుండా చేయడమే దాని లక్ష్యమని తెలిపారు. హిందుత్వకు స్పష్టత లేదనీ, సమాజాన్ని ఎటువైపు నడిపించాలనే దానిపై నిర్దిష్టత కొరవడిందని విమర్శించారు. ప్రపంచంలో నేపాల్ ఒక్కటే హిందూ దేశమని తెలిపారు. అక్కడ అనువంశిక క్షత్రియులు పాలకులుగా, పురోహితులు సలహాదారులుగా ఉండటమే అందుకు కారణమని వివరించారు. అయితే భారతదేశానికి రాజ్యాంగం ఉందనీ, హిందుత్వ వాదులు హిందూ దేశమంటే ముందుగా రాజ్యాంగాన్ని బహిరంగంగా ఉల్లంఘించాల్సి ఉంటుందన్నారు. ఆ పని హిందుత్వవాదులు చేయలేరని ఆకార్ పటేల్ ధీమా వ్యక్తం చేశారు.

గోల్వాల్కర్ కులవ్యవస్థను పని విభజన చేసిన అత్యంత విశిష్టమైన అంశంగా పేర్కొన్నారనీ, మతపరమైన మైనార్టీ లను పుట్టుకతో వంచకులుగా ప్రకటించారని గుర్తుచేశారు. దీన్ని పాటిస్తూ బీజేపీ మైనారిటీలను పాలన నుంచి దూరంగా పెడుతూ, హింస ద్వారా జన సమీకరణ చేస్తూ బలోపేతం అయిందంటూ అద్వానీ రథయాత్ర సందర్భాన్ని ప్రస్తావించారు. సంఘ్‌పరివార్ నిషేధం తర్వాత రాజకీయ పార్టీ అవసరాన్ని గుర్తించిందన్నారు. హిందూ జాతీయ వాదానికీ, ఇతర దేశాల్లో జాతీయవాదానికి తేడా ఉందని తెలిపారు. మన దేశంలో ఫాసిజానికి అంతర్గతంగా ఉన్న మత మైనార్టీలు, ముఖ్యంగా ముస్లింలు శత్రువులైతే, ఇతర దేశాల్లో బయటి శక్తులని వివరించారు. ఫాసిస్టులకు రాజ్యాంగం పట్ల విధేయత లేదనీ, ఉపా చట్టం ప్రయోగం, 370 ఆర్టికల్ రద్దు, లవ్ జిహాద్ సాకుతో మతాంతర వివాహాలు చేసుకునే వారిని వేధించే చట్టాలు, గోమాంసం సాకు చూపి అరెస్టు చేయడం, హిజాబ్ ధరించే వారిని లక్ష్యంగా చేసుకోవడం, రాజ్యాంగ సంస్థలు చేసే పనిని మూకలకు అప్పగించడం వంటి తెంపరి చేష్టలకు పాల్పడుతున్నారని విమర్శించారు. గతంలో జన్‌సంఘ్ యాంత్రీకరణను పూర్తిగా వ్యతిరేకిస్తూ బీజేపీ పూర్తి యాంత్రీకరణ చేస్తున్నదని తెలిపారు. నిలకడ లేని బీజేపీపై పోరాడేందుకు అవకాశాలున్నాయంటూ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ఇచ్చిన స్వేచ్ఛను ఉపయోగించుకుని పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

ఉద్యోగాలిప్పిస్తామనే మధ్యవర్తులను నమ్మొద్దు

- నిబంధనల ప్రకారమే కొలువులు
- ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌ను సంప్రదించాలి
- అభ్యర్థులకు టీఎస్‌పీఎస్సీ సూచన

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో ఉద్యోగాలిప్పిస్తామనే మధ్యవర్తులను, అసాంఘిక శక్తులను నమ్మొద్దని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) స్పష్టం చేసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కొందరు మధ్యవర్తులు, జాబ్ రాకెటర్లు అమాయకులు, నిరుద్యోగుల నుంచి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామంటూ తప్పుడు హామీలిచ్చి డబ్బులు వసూలు చేస్తున్నారంటూ తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. దీన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని పేర్కొన్నారు. అభ్యర్థులు ఇలాంటి నమ్మొద్దని కోరారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందాలనుకునే వారు తొలుత వన్ టైం రిజిస్ట్రేషన్ (ఓటీఆర్) నమోదు చేసుకోవాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ అయ్యాక దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రాతపరీక్షకు హాజరు కావాలనీ, ఆ తర్వాత మెరిట్ జాబితాను విడుదల చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ధ్రువపత్రాల పరిశీలనకు అభ్యర్థులను ఆహ్వానిస్తామనీ, తుది నియామకాల జాబితాను సిద్ధం చేసి సంబంధిత శాఖకు పంపిస్తామని వివరించారు. ఆ శాఖ ఎంపికైన అభ్యర్థులకు నియామక ఉత్తర్వులిస్తుందని తెలిపారు. వ్యక్తిగతంగా టీఎస్‌పీఎస్సీ ఎవరినీ నేరుగా ఉద్యోగాల్లో నియమించబోదని స్పష్టం చేశారు. మధ్యవర్తులు, బ్రోకర్లను నమ్మి డబ్బులివొద్దని కోరారు. ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు అలాంటి తప్పుడు హామీలకు మోసపోవద్దని సూచించారు. తప్పుడు ధ్రువపత్రాలు, ఈమెయిల్, నకిలీ వెబ్‌సైట్‌ను సృష్టిస్తున్నారని తెలిపారు. ఎప్పటికప్పుడు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అభ్యర్థులకు సూచించారు. తమ కార్యాలయంలో పబ్లిక్ రిలేషన్ విభాగానికి ఫోన్ చేసి వాస్తవ సమాచారాన్ని పొందాలని తెలిపారు.

నేడు ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ పోస్టులకు రాతపరీక్ష

స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (సూపర్‌వైజర్) పోస్టులకు ఆదివారం రాతపరీక్ష జరగనుంది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 44 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 26,751 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం మూడు గంటల వరకు 20,016 మంది అభ్యర్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. ఆదివారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2 రాతపరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. అభ్యర్థులు పేపర్-1కు ఉదయం 9.15 నుంచి 9.45 గంటల్లోపు, పేపర్-2కు మధ్యాహ్నం 1.45 నుంచి 2.15 గంటల్లోపు పరీక్షా కేంద్రాల్లోకి రావాలని కోరారు. ఆ తర్వాత అభ్యర్థులను అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ పరీక్ష నిర్వహణపై శనివారం టీఎస్‌పీఎస్సీ చైర్మెన్ బి జనార్దన్‌రెడ్డి జూమ్ మీటింగ్ ద్వారా పర్యవేక్షించారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలంటూ అభ్యర్థులందరికీ ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందించామని పేర్కొన్నారు.

మార్చి ఐదుకు ఏఈఈ పరీక్ష వాయిదా

రాష్ట్రంలోని పలు ఇంజినీరింగ్ విభాగాల్లో అసిస్టెంట్ ఇంజినీరింగ్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ పోస్టులకు వచ్చేనెల 12న నిర్వహించనున్న రాతపరీక్ష వాయిదా పడింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అదేరోజు గేట్ రాతపరీక్ష ఉందని తెలిపారు. అభ్యర్థులు నష్టపోకూడదనే కారణంతో అసిస్టెంట్ ఇంజినీర్స్ పోస్టులకు రాతపరీక్షను ఫిబ్రవరి 12 నుంచి మార్చి ఐదో తేదీకి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

ఎంసెట్ కన్వీనర్‌గా బి డీన్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

బాధ్యతను కాకతీయ విశ్వవిద్యాలయానికే మళ్లీ అప్పగించారు. కన్వీనర్‌గా కేయూ కామర్స్ విభాగం ప్రొఫెసర్ పి వరలక్ష్మిని నియమించారు. పాలిటెక్నిక్ అభ్యర్థులు ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల్లో చేరేందుకు నిర్వహించే ఈసెట్‌ను గతేడాది జేఎన్టీయూ హైదరాబాద్ నిర్వహించగా, ఈ ఏడాది ఓయూకు అప్పగించారు. ఈసెట్ కొత్త కన్వీనర్‌గా ఓయూ ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీరామ్ వెంకటేశ్ నియమితులయ్యారు. ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే లాసెట్ నిర్వహణ బాధ్యతను మళ్లీ ఓయూకు అప్పగించారు. కొత్త కన్వీనర్‌గా ఓయూ లా కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మిని నియమించారు. బీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్‌ను గతేడాది ఓయూ నిర్వహించగా ఈసారి మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయానికి అప్పగించారు. కన్వీనర్‌గా ఓయూ ప్రొఫెసర్ ఎ రామకృష్ణ కొనసాగిస్తున్నారు. బీపీఈడీ, డీపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీఈసెట్‌ను గతేడాది మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం కాగా, ఇప్పుడు శాతవాహన విశ్వవిద్యాలయానికి ఆ బాధ్యతను అప్పగించారు. వి సత్యనారాయణ స్థానంలో పీఈసెట్ కొత్త కన్వీనర్‌గా ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ప్రొఫెసర్ రాజేశ్‌కుమార్ నియమితులయ్యారు. మే, జూన్ నెలల్లో ప్రవేశ పరీక్షలను నిర్వహించాలని ఉన్నత విద్యామండలి ఆలోచిస్తున్నట్టు సమాచారం. ఇప్పటికే జేఈఈ మెయిన్, జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్ వంటి జాతీయస్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదలైన సంగతి తెలిసిందే. త్వరలోనే తేదీలను ఖరారు చేసి ప్రకటించే అవకాశమున్నది.

ప్రవేశ పరీక్షల కన్వీనర్ల వివరాలు

సెట్	విశ్వవిద్యాలయం	కన్వీనర్
ఎంసెట్	జేఎన్టీయూహెచ్	బి డీన్‌కుమార్
ఈసెట్	ఓయూ	శ్రీరామ్ వెంకటేశ్
ఐసెట్	కేయూ	పి వరలక్ష్మి
పీజీఈసెట్	జేఎన్టీయూహెచ్	బి రవీంద్రరెడ్డి
లాసెట్	ఓయూ	బి విజయలక్ష్మి
ఎడ్‌సెట్	ఎంజీయూ	ఎ రామకృష్ణ
పీఈసెట్	ఎస్‌యూ	రాజేశ్‌కుమార్

రాజ్యాంగ విలువలన్నీ నిర్వీర్యం

(మొదటిపేజీ తరువాయి)

ఎంపి బికాస్ రంజన్ భట్టాచార్య, ప్రధాన కార్యదర్శి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది పివి సురేంద్రనాథ్, ఢిల్లీ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (డీయూటీఏ) మాజీ అధ్యక్షురాలు నందితా నరైన్, డీయూకే అధ్యక్షుడు ఎస్ కె పాండే, డీయూజే కార్యదర్శి సుజాత మదోక్ తదితరులు మాట్లాడారు.

14 నుంచి జూనియర్ కాలేజీలకు సంక్రాంతి సెలవులు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్, కో ఆపరేటివ్, గురుకులాలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, ఇన్సెంటివ్ జూనియర్ కాలేజీలకు ఈనెల 14వ తేదీ నుంచి సర్కారు సంక్రాంతి సెలవులను ప్రకటించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ప్రయివేటు, ఎయిడెడ్ జూనియర్ కాలేజీలు, గురుకులాలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలకు ఈనెల 14 నుంచి 16వ తేదీ వరకు సంక్రాంతి సెలవులుంటాయని స్పష్టం చేశారు. ఈనెల 17న కాలేజీలు పున:ప్రారంభమవుతాయని తెలిపారు. కాలేజీల ప్రిన్సిపాళ్లు ఈ షెడ్యూల్‌ను అమలు చేయాలని కోరారు. సెలవుల్లో తరగతులను నిర్వహించొద్దని ప్రయివేటు జూనియర్ కాలేజీ యాజమాన్యాలను ఆదేశించారు.

జీఎంకు అభినందనలు



నవతెలంగాణ-సంతోషనగర్

సైదాబాద్ డివిజన్ పరిధిలోని జీహెచ్ఎంసీ జనరల్ మేనేజర్ అశోక్ బాధ్యత చేపట్టి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్‌రెడ్డి, అధికారులు ఆయనను శాలువాతో సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిత్యం ప్రజల సేవకే అంకితమై అన్ని రంగాలలో అభివృద్ధికి సహకరిస్తూ ఎల్లవేళలా డివిజన్ ఆవరణలో బాధ్యత నిర్వహిస్తూ ఒక సంవత్సరం పూర్తి చేసినందుకు ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం కార్పొరేటరుకు జీఎం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

తహసీల్దార్ అనితా రెడ్డి

నవతెలంగాణ-తుర్కయాంజల్

ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ అనితా రెడ్డి హెచ్చరించారు. శనివారం తుర్కయాంజల్ మున్సిపాలిటి మునుగనూరు గ్రామం స.నెం.44/1 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం చేపడుతున్నారన్న ఫిర్యాదు మేరకు తన సిబ్బందికి కూల్చివేయాలనే ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, వీఆర్‌ఏ మల్లయ్యలు జేసీబీ సహాయంతో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు.



ఎల్బీనగర్ రూపురేఖలు మారబోతున్నాయి

- **ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**

నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎల్.బి.నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులతో నియోజకవర్గం రూపు రేఖలు మార్చబోతున్నాము అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధి పై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం జీ.హెచ్.ఎం.సీ, ఎస్.ఆర్.డీ.పీ మరియు ఎస్.ఆర్.డీ.పీ ఇంజినీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల చివరివారం నాటికి చింతలకుంట నుంచి ఎల్.బి.నగర్ మాల్ మైసమ్మ వరకు నూతనంగా నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులు దాదాపు పూర్తికావడం జరుగుతుంది అన్నారు. అలాగే ఆలేఖ్య టవర్స్ దగ్గర నిర్మిస్తున్న బైరామల్‌గూడకు పోయే ఫ్లై ఓవర్ ఒకటి, చింతలకుంటకు పోయే ఫ్లై ఓవర్ ఒకటి ఆగస్టు వరకు పూర్తి అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ట్రాఫిక్ వలన ప్రజలకు బాగా ఇబ్బందులకు ఎదురవ్వడం జరుగుతుందని, వెంటనే పనులు త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. స్థల సేకరణ సమస్య వస్తుంది అని అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. పనులు వేగవంతంగా చేయాలని అధికారులకు ఎమ్మెల్యే కోరారు. జంక్షన్ పనులను వెంటనే పూర్తిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ఎల్.బి.నగర్ నుంచి నాగోల్, ఎల్.బి.నగర్ నుంచి మంద మల్లమ్మ వరకు జంక్షన్ పనులు జరుగుతున్నాయి అన్నారు. అలాగే వాటి మధ్యలో సైకిల్ ట్రాక్ కూడ రావడం జరుగుతుంది అని తెలిపారు. దీనితో ఎల్.బి.నగర్ రూపురేఖలు మారబోతున్నాయి అని ఎమ్మెల్యే తెలిపారు. ఎంతో కఠోర శ్రమతో నిరంతరం అభివృద్ధి మీద పర్యవేక్షణ చేస్తూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాను అన్నారు. అభివృద్ధిలో అంకురిత దీక్షతో పనిచేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్.సి. పంకజ, ఎస్.ఈ. అశోక్‌రెడ్డి, ఈ.ఈ కోటేశ్వరరావు, ఈ.ఈ. రమేష్ బాబు, ఈ.ఈ శ్రీనివాస్, డీ.ఈ.దామోదర్‌రావు, డీ.ఈ. కనకయ్య, డి.ఈ.విజయ్, జీ.హెచ్.ఎం.సి .ఏఈ.హేము నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బాపూజీ ఛారిటబుల్ ట్రస్టు లోగో ఆవిష్కరించిన ఉప్పల

నవతెలంగాణ-నాగోల్

బోడుప్పల్ భయాన్న నగర్‌లోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ, మరియు బాపూజీ ఛారిటబుల్ ట్రస్టు వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన లోగో ప్రారంభ కార్యక్రమానికి ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మరియు రాష్ట్ర పర్యాటక అభివృద్ధి చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త పాల్గొని ప్రారంభించారు. లోగో ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు కలర్ టీవీ, వాటర్ ఫిల్టర్, కుర్చీలు, నోటు పుస్తకాలు, వంట గ్యాస్ ఇతర సామగ్రిని పంపిణీ చేశారు. అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప్పల్ శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ అహింస, మానవ సేవను ఆయుధంగా తీసుకొని స్వాతంత్ర్య సమరంలో విజయం సాధించిన త్యాగమూర్తి, జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. అదే స్ఫూర్తితో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించి ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.వి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, వరంగల్ అధ్యక్షులు పూలూరి మధు, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సామల బుచ్చిరెడ్డిలతోపాటు అధికారులు, ఐవిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఆయుష్మాన్ కార్డు కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

కౌన్సిలర్ హరిత యాదగిరి

నవతెలంగాణ-తుర్కయాంజల్

ఫుడ్ సెక్యూరిటి (రేషన్) కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ ఆరోగ్యశ్రీ కార్డు కొరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని 9వ వార్డు కౌన్సిలర్ రెవల్లి హరిత యాదగిరి కోరారు. శనివారం తన నివాసంలో ఆరోగ్య మిత్ర చేతుల మీదుగా ఆమె కుటుంబ సభ్యులతో కలిసి ఫుడ్ సెక్యూరిటి కార్డును ఆయుష్మాన్ ఆరోగ్య శ్రీ కార్డుకు అనుసంధానం చేయిన్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ఆరోగ్య శ్రీ కార్డు ఆయుష్ మాన్ ఆరోగ్య శ్రీ కార్డుగా మారుతుందని దానికోసం రేషన్ (ఫుడ్ సెక్యూరిటీ) కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ తమ కార్డు మరియు ఆధార్ కార్డుతో లింకైన ఫోన్ నెంబర్‌ను తీసుకొని వచ్చి ఆయుష్మాన్ ఆరోగ్యశ్రీ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోగలరని తెలిపారు. ఎస్ఎస్ఆర్ నగర్ కాలనీ మన్నెగూడలో రెండు రోజులపాటు నమోదు చేస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



కళ్యాణలక్ష్మి, చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-సంతోష్‌నగర్

కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు యాకుత్ పూరా ఎమ్మెల్యే సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ, సైదాబాద్ మండల తహసీల్దార్ వేణుగోపాల్‌తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. శనివారం సైదాబాద్ మండలంలోని నియోజకవర్గ ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలకి చెందిన కుటుంబాలకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పెండ్లీడుకొచ్చిన ఆడపిల్లలు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్, హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ ఆదేశం మేరకు కళ్యాణలక్ష్మి పథకం ప్రవేశపెట్టారని తెలిపారు. అన్ని మతాల వారికి ఈ పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. అనంతరం లబ్దదారులు ఎంపీ, సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే, తహసీల్దార్‌లకు లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సభ్యులు, యువకులు, పెద్దలు ఎంఐఎం అధికారులు మండల సిబ్బంది హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మల్‌రెడ్డి రంగారెడ్డికి నవతెలంగాణ క్యాలెండర్ బహుకరణ



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

నవతెలంగాణ 2023 సంవత్సర నూతన క్యాలెండర్‌ను మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి అబ్దుల్లాపూర్ మెట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌గౌడ్, బండ రావిరాల గ్రామ వార్డు సభ్యులు కొత్త అరుణ్ కుమార్, పల్లపు సురేష్, నాయకులు పందిరి శ్రీనివాసులు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు పారదర్శకంగా ప్రజల పక్షాన ఉండాలని, నిరంతరం ప్రజాసమస్యలను వెలికి తీసి పాఠకులకు అందించాలని సూచించారు.

పదవులు కాదు ప్రజాసేవే లక్ష్యం

ప్రజలతో మమేకమవుతున్న మాజీ కార్పొరేటర్

నవతెలంగాణ-ఉప్పల్

రాజకీయాల్లో పదవులు శాశ్వతం కాదని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల కోసం నేనున్నా అంటూ గంధం జ్యోష్ణ నాగేశ్వరరావు, ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజా ఆదరణ పొందుతున్నారు. శనివారం రామంతపూర్ డివిజన్లోని పలు కాలనీలలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు సమస్యల పరిష్కారం కోసం వెంటనే అధికారులకు సమాచారం అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. పలు కాలనీలలో సమస్యలను పాలకులు పట్టించుకోవడంలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. గత హయాంలో జరిగిన అభివృద్ధి పనులే మరల శంకుస్థాపన చేస్తూ ఫోటోలకు పరిమితం కావడమే వారి లక్ష్యం అని అన్నారు. రెండు సంవత్సరాలలో రామంతపూర్ డివిజన్లో ఎక్కడా అభివృద్ధి జరగట్లేదని వారు వాపోయారు. పలు కాలనీ సమస్యల పరిష్కారానికి వెంటనే కృషిచేసి సమస్యలు పరిష్కరిస్తామని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కృష్ణరెడ్డి, మహేందర్, సాగర్, వెంకటేష్‌చారి, సోమయ్య, నగేష్, రమేష్, ఆచారి, సతీష్, ధనుంజయ్, సోమయ్య అలాగే బీఆర్ఎస్ నాయకులు, మధు ముత్యాల రఘు తదితరులు పాల్గొన్నారు.



హనుమకొండ జిల్లాలో FMC నీటి వడబోత (శుద్ధి) ప్లాంటు

నవతెలంగాణ : వ్యవసాయ సమాజాలను మరింత సుస్థిరత్వం చేయాలనే తన నిబద్ధతలో భాగంగా, FMC కార్పొరేషన్, భారతదేశ రాష్ట్రమైన తెలంగాణలోని హనుమకొండ జిల్లాలోని రామనగర్ గ్రామములో ఒక కొత్త నీటి వడబోత (శుద్ధి) ప్లాంటును నెలకొల్పుతున్నట్లుగా ప్రకటించింది. ఈ చొరవ కార్యక్రమం, ఇండియాలో FMC యొక్క కమ్యూనిటీ ఔట్‌రీచ్ ప్రోగ్రాము అయిన ప్రాజెక్ట్ సమర్థ్ యొక్క భాగంగా ఉంది, అది వ్యవసాయ కుటుంబాల కొరకు పరిశుభ్రమైన, త్రాగునీటిని అందించాలని ఆశిస్తోంది. ఈ ప్లాంటు గంటకు 500 లీటర్ల శుద్ధి చేసిన త్రాగునీటిని ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది గ్రామములోని 500 కు పైగా కుటుంబాలకు సురక్షిత త్రాగునీటి ఆవశ్యకతను తీర్చగల సమర్థత కలిగి ఉంది. ఈ క్రొత్త నీటి సరఫరా వ్యవస్థ నీటి జనిత వ్యాధులను తగ్గించగలుగుతుందనీ గ్రామస్థుల ఆరోగ్యం పట్ల గణనీయమైన వ్యత్యాసం చేయగలుగుతుందనీ ఆశించబడుతోంది. 2019 నుండీ, FMC ఉత్తరప్రదేశ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు పంజాబ్ రాష్ట్రాల వ్యాప్తంగా 60 కి పైగా నీటి శుద్ధి ప్లాంటులను నెలకొల్పింది. అనేక సంవత్సరాలుగా అందుకోబడుతున్న సానుకూల స్పందనతో, ఈ చొరవ కార్యక్రమం ఇప్పుడు మహారాష్ట్ర మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రాల గ్రామాలకు విస్తరించబడుతూ ఉంది. ఈ నీటి శుద్ధి ప్లాంటులు రాబోయే కాలములో గ్రామాల యొక్క ఆరోగ్య సూచికలో ప్రత్యక్షంగా సానుకూలమైన వ్యత్యాసాన్ని చేయగలవని మేము నమ్ముతున్నాము.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు మేలు

అధ్యక్షుడు పెండ్యాల నగేష్



నవతెలంగాణ-సరూర్‌నగర్

ముఖ్య మంత్రి సహాయ నిధి పేదలకు ఎంతో మేలు అని ఆర్కే పురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షు డు పెండ్యాల నగేష్ అన్నారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌కి చెందిన పర్వతాలు కూతురు యువశ్రీ (11) జీర్ణకోశ సమస్యతో బాధ పడుతూ శస్త్రచికిత్స చేయిం చుకోగా ఆర్థిక ఇబ్బందులతో స్థానిక నాయకులను సంప్రదించగా విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 60,000 రూపాయల చెక్కు విడుదల కాగా డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పెండ్యాల నగేష్ అందచేశారు. మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అందరికీ సంక్షేమ పథకాలు అమలు అవుతూ వున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్, నాయకులు సాజీద్, సిద్దగోని వెంకటేష్, ఊర్మిళ రెడ్డి, మురళీధర్ రెడ్డి,మహేష్, రూపేష్ పాల్గొన్నారు.

శ్రీ రామ ఛారిటబుల్ ట్రస్ట్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీరామ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ బొల్లంపల్లి రాంబాబు ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆ ట్రస్ట్ సంబంధించిన నూతన సంవత్సరం క్యాలెండర్ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు అనాథలు, పేద ప్రజలను చేరదీసి వారికి ప్రతి నిత్యం స్వచ్ఛందంగా సేవచేయటం అభినందనీయమన్నారు. సమాజంలో ఎంతో మంది దిక్కు మొక్కులేని వారు ఉన్నారని, వారిని మానవతా హృదయంతో చేరదీసి స్వచ్ఛంద సంస్థలు సహాయం చేసి అందుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మెన్ బొల్లంపల్లి రాంబాబు, ట్రస్టు సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషుకు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సావన్‌కుమార్, ఎం.మీనా

నవతెలంగాణ-సంతోష్‌నగర్

మలక్‌పేట్‌లోని ఓ హోటల్‌లో జరిగిన సిలిండర్ పేలుడు ఘటనలో మరణించిన కార్మికుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని పేర్కొంటూ సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి ఎం.సావన్‌కుమార్, ఎం.మీనా నల్లగొండ చౌరస్తాలో స్వయల హోటల్ అగ్ని ప్రమాదంలో గాయాలై మరణించిన కార్మికుని కుటుంబానికి తక్షణమే ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని యజమాన్యాన్ని వారు డిమాండ్ చేశారు. యాజమాన్యం సరైనటువంటి జాగ్రత్తలు పాటించక పోవడం వల్లనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు సరియైనటువంటి పర్యవేక్షణ లేకపోవడం వల్ల నగరంలో ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని వారన్నారు. శనివారం బాధిత కుటుంబాన్ని తక్షణమే ఆదుకోకపోతే హైదరాబాదు సౌత్ కమిటీ తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు తెలిపారు.



యూనియన్ బ్యాంక్ గోడపత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-సంతోష్‌నగర్

యూనియన్ బ్యాంక్ అవార్డు ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం 2వ త్రై వార్షిక సమావేశం ఈనెల 28, 29 టీఎస్ఆర్టీసీ కల్యాణమండపం ఎదురుగా, జీఎస్టీ బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ ఎక్స్ రోడ్, హైదరాబాద్ శనివారం 3 గంటలకు హాజరు కావాలని ఏఐబిఈఏ రీజినల్ సెక్రెటరీ సరళకొండ రాజు, డిప్యూటీ రీజినల్ విక్రమ్, అసిస్టెంట్ రీజనల్ సెక్రెటరీ ఎండి రహిమాన్, సంతోష్ నగర్ యూనియన్ బ్యాంక్ మేనేజర్, సిబ్బందులతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూనియన్ బ్యాంక్ అవార్డ్ ఎంప్లాయిస్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం సిబ్బంది సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

వనస్థలిపురంలో ...

సినీ ఫక్కీలో దోపిడీ

- దొంగలు దొంగిలించిన డబ్బు రూ.25 లక్షలు
- ద్విచక్ర వాహనం స్కూటీ డిక్కీలో మరో 25 లక్షలు
- వెంకట్ రెడ్డి ఇంట్లో పోలీసులు తనిఖీ చేయగా కోటి రూపాయలు లభ్యం
- రెండు రోజుల్లో పూర్తి వివరాలు మీడియా ముందు పెడతాం
- రాచకొండ కమిషనర్





నవతెలంగాణ-వనస్థలిపురం

సినిమా ఫక్కీలో ద్విచక్ర వాహనంపై డబ్బులు తరలిస్తున్న వ్యక్తులపై మరో ద్విచక్ర వాహనంపై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు అడ్డగించి దాడికి పాల్పడి 25 లక్షలు దోచుకు వెళ్లారు. దీంతో సదరు వ్యక్తి వనస్థలిపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు స్కూటీని తనిఖీచేగా స్కూటీ డిక్కీలో మరో 25 లక్షల రూపాయలు లభించాయి. పోలీసులు అనుమానంతో వెంకటరెడ్డి ఇంటిలో సోదాలు నిర్వహించగా కోటి రూపాయలు లభ్యం అయ్యాయి. వెంకటరెడ్డిని ప్రశ్నించగా వివరాలు వెలువడలేదు. విచారణ నిమిత్తం వెంకట్ రెడ్డిని సీసీఎస్ పోలీసులు ఆధీనంలోకి తీసుకున్న సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. శుక్రవారం రాత్రి 9 గంటల నుంచి సినిమా ఫక్కీగా సాగుతున్న వ్యవహారంతో శనివారం ఉదయం రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహన్, ఎల్బీనగర్ క్రైమ్ డీసీపీ శ్రీనివాస్, వనస్థలిపురం ఏసీపీ పురుషోత్తంరెడ్డి, సీసీఎస్ సీఐ యాదయ్య వనస్థలిపురం సీఐ కే.సత్యనారాయణ, ఎస్ఓటి టీం తమ బృందాలతో కమలానగర్ కాలనీలోని వెంకటరెడ్డి ఇంటి సమీపంలో సంఘటనా స్థలాన్ని పరిశీలించి, ఎంఆర్ఆర్ వైన్స్, ఎంఆర్ఆర్ బార్‌లలో పూర్తి వివరాల సేకరణ పనిలోపడ్డారు.

వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సుష్మా చౌరస్తా నుంచి ఆటోనగర్ వెళ్లే జాతీయ రహదారి మధ్యలో ఎంఆర్ఆర్ వైన్స్‌లో విధులు నిర్వహిస్తున్న సూపర్‌వైజర్ ఎం.వెంకటరెడ్డి శుక్రవారం రాత్రి 9 గంటలకు మరో వ్యక్తి నరేష్‌తో కలిసి స్కూటీపై తన ఇంటికి డబ్బులు తీసుకు వెళుతుండగా కమలానగర్ కాలనీలోని సిద్ధార్థ స్కూల్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి తమ స్కూటీ ఢీ కొట్టి, తమపై దాడికి పాల్పడి 25 లక్షల రూపాయలను దోచుకుని పారిపోయారని, వెంకటరెడ్డి శుక్రవారం రాత్రి 10గంటల సమయంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి స్కూటీని తనిఖీ చేయగా, స్కూటీ డిక్కీలో 25లక్షల రూపాయలు కంటపడ్డాయి. డిక్కీలో డబ్బులు బయటపడటంతో పోలీసులు వెంకటరెడ్డిని ప్రశ్నించగా, ఈ డబ్బులు కాదు మరో 25లక్షలు దోచుకు వెళ్లారని సమాధానం ఇవ్వడంతో, పోలీసులు పలు అనుమానాలతో వెంకటరెడ్డి ఇంటిలో సోదాలు చేసి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వేసే ప్రశ్నలకు సరైన సమాధానం వెంకటరెడ్డి చెప్పకపోవడంతో ఆయన్ని సీసీఎస్ పోలీసులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. అసలు వెంకటరెడ్డి ఇంటిలో ఉన్న కోటి రూపాయలు, స్కూటీలో ఉన్న 25లక్షలు, గుర్తుతెలియని వ్యక్తులు దోచుకు వెళ్లిన మరో 25 లక్షలు ఎక్కడివి అన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. రెండు రోజుల్లో పూర్తి వివరాలను మీడియా ముందుకు పెడతామని రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహన్ తెలియజేశారు.

గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురు అరెస్టు





నవతెలంగాణ-హయత్‌నగర్

ఓ నైజిరియా నేరస్థుడితో కలిసి గంజాయి సరఫరా చేస్తున్న మరో ఇద్దరిని ఎల్బీనగర్, ఎస్ఓటీ పహడీషరీఫ్, మీర్‌పేట పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. వారి వద్దన 950 గ్రాముల గంజాయి, నగదు రూ.2990/-, 2 మోటారుసైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు జల్సాలకు అలవాటుపడ్డారని, వారికి హైదరాబాద్ కమిషనరేట్‌లో హెచ్‌బి బైనైట్, ఆర్డినరీ చోరీలు మొదలైన వివిధ క్రిమినల్ కేసులలో (30) ప్రమేయం ఉందని తెలిసింది. సంపాదన కోసం వారు ధూల్‌పేట నుంచి గంజాయి కొనుగోలు చేసి మీర్‌పేట, పహడీ షరీఫ్ ప్రాంతాల్లో విక్రయాలు చేసేవారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్టు సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఎల్బీనగర్ జోన్ డీసీపీ సన్‌ప్రీత్‌సింగ్, ఎస్ఓటీ ఏసీపీ వెంకన్న నాయక్, ఇన్‌స్పెక్టర్లు కిరణ్ కుమార్, మహేందర్‌రెడ్డి, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మెన్‌ను కలిసిన ముప్పిడి మధుకర్

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన వేణుగోపాలాచారిని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముప్పిడి మధుకర్ శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. దళిత చైతన్య సంఘం రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ పదవి దక్కడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ముప్పిడి మధుకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజాసింగ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



న్యూ అంబేద్కర్ నగర్ బ్రిడ్జి పరిశీలన

నవతెలంగాణ-కాప్రా

న్యూ అంబేద్కర్ నగర్ బ్రిడ్జి, అంబేద్కర్ నగర్ బ్రిడ్జి నిర్మాణానికి సైట్ క్లియరెన్స్ ఇవ్వడంతో అధికారులతో కలిసి నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కూలిపోయిన బ్రిడ్జిని పర్యవేక్షించారు. తొందర్లోనే అంబేద్కర్ నగర్ రెండు బ్రిడ్జిలు, కార్తికేయ నగర్ మెయిన్ రోడ్డులో ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్, అంజి, జావిద్, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, రఫీక్, మూర్తి, డిప్యూటీ ఇంజినీర్ రూప, అసిస్టెంట్ ఇంజినీర్ లింగారావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



'కంటి వెలుగు'ను బాధ్యతాయుతంగా తీసుకోవాలి

- విజయవంతానికి అధికారులు కృషిచేయాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ హరీశ్
- కంటివెలుగపై సమీక్ష సమావేశం

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జిల్లాలో అధికారులందరూ సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి విజయవంతం చేయాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ హరీశ్ అన్నారు. శనివారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంపై జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ కమిషనర్లతో కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించనున్న దృష్ట్యా మున్సిపల్ కమిషనర్లు క్యాంపులు నిర్వహించే చోట్ల కుర్చీలు, టెంట్లు, మూత్రశాలలతో



పాటు వైద్య సిబ్బంది రాత్రిపూట బస చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమం ఏఏ రోజు ఎక్కడ నిర్వహిస్తున్నారనే వివరాలను ముందుగానే ఆయ ప్రాంతాల ప్రజలకు తెలియజేసేలా ప్రచారం నిర్వహించాలనీ, ఈ విషయంలో ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలన్నారు. కంటి వెలుగు నిర్వహించేందుకు అవసరమైన క్యాంపు ఏర్పాట్లన్నీ ఎలాంటి ఇబ్బందుల్లేకుండా పూర్తి స్థాయిలో చేయాలని తెలిపారు. పరీక్షలు చేయించుకునే వారి జాబితాను రూపొందించి ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమానికి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంపై మున్సిపాలిటీల్లో పెద్ద మొత్తంలో ప్రచారం నిర్వహించడంతో పాటు కంటి వెలుగు నిర్వహించే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలన్నారు. ఇందుకు ప్రజా ప్రతినిధుల సహకారంతో పని చేయాలని తెలిపారు. ఆయా కూడళ్లలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి, ప్రసార మాధ్యమాల ద్వారా పెద్ద మొత్తంలో ప్రచారాలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి పద్మజారాణి, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్వోలు డాక్టర్ ఆనంద్, డాక్టర్ నారాయణరావు, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రఘునాథస్వామి, డాక్టర్ సరస్వతి, జిల్లా మాస్ మీడియా అధికారి వేణుగోపాల్ రెడ్డి, మంజుల, మున్సిపల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాటం చేసే పత్రిక నవతెలంగాణ



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

ప్రజల పక్షాన పోరాటం చేసే పత్రిక నవతెలంగాణ అని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం నాగారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నవతెలంగాణ పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా సమస్యల కోసం నిరంతరం ప్రజలను చైతన్యం చేస్తూ వార్త కథనాలను ప్రచురిస్తున్న నవతెలంగాణ పత్రిక మరింతగా అభివృద్ధి సాధించాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా మీడియా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. నవతెలంగాణ పత్రిక ప్రజలకు అవసరమయ్యే కథనాలను మరిన్ని రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఏటా క్యాలెండర్ ఎంతో నాణ్యతతో తీసుకొస్తున్నారనీ, పత్రికా యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి జోన్ ఇన్‌చార్జి జహంగీర్, మేడ్చల్ కలెక్టరేట్ రిపోర్టర్ బి.యాదగిరి, నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ బి.మల్లేష్ యాదవ్, నాగారం మున్సిపల్ కమిషనర్ వాణి రెడ్డి, కౌన్సిలర్లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్, కౌకుంట్ల మమత, అన్నం రాజు సుమిత్ర. బీఆర్ఎస్ నాగారం మున్సిపల్ అధ్యక్షుడు తేల శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.



డౌన్ బడ్స్ మోడల్ స్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవం



నవతెలంగాణ-బేగంపేట

డౌన్ బడ్స్ మోడల్ స్కూల్‌లో శనివారం గణితశాస్త్రజ్ఞుడు రామనుజన్ జయంతిని పురస్కరించుకుని జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు నాగరాజు అధ్యక్షత వహించారు. ప్రాథమిక, ఉన్నత వివిధ రకాల గణిత తరగతి చదువుతున్న బాలబాలికలు నమూనాలను ప్రదర్శిస్తూ రామానుడు గణిత రంగానికి చేసిన సేవలను వివరించారు. గణితం వల్ల మనకు నిత్యజీవితంలో కలిగే ప్రయోజనాలు, గణిత విలువలు ఎంతో చక్కగా వివరించారు. తొమ్మిదవ తరగతి బాల బాలికలు, డ్రామా, ఆట, పాటల ద్వారా పిల్లలకు గణితం పట్ల ఆసక్తి కలిగించారు. పిల్లల తల్లిదండ్రులు ఇలాంటి అద్భుతమైన కార్యక్రమం నిర్వహించి, పిల్లలకు గణితం పట్ల జిజ్ఞాసను కలిగించం చాలా బాగుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి, రాజేందర్, ప్రదీపి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఐచర్ వాహనం ఢీ.. ద్విచక్ర వాహనదారుడు మృతి

నవతెలంగాణ-కంటోన్మెంట్



వేగంగా వచ్చిన ఐచర్ వాహనం ద్విచక్ర వాహనదారున్ని ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయినపల్లి మార్కెట్ యార్డ్ సమీపంలో శనివారం జరిగింది. బోయిన్‌పల్లి సీఐ రవికుమార్ వివరాల ప్రకారం మహబూబాద్ జిల్లా నీలకందురు మండలం మెహరాజుపల్లి గారమానికి చెందిన పి.శ్రీపాల్‌రెడ్డి హెచ్‌డీబీ బ్యాంక్‌లో లోన్ సేల్స్ అధికారిగా పనిచేస్తున్నాడు. తన సోదరుడు శ్రీధర్‌రెడ్డి, సన్నిహితుడు చింటతో కలిసి హస్మత్‌పేటలో నివాసం ఉంటున్నారు. శనివారం ఉదయం శ్రీ పాల్‌రెడ్డి, సోదరుడు పనిమీద జనగామకు బయలుదేరారు. సుమారు ఉదయం 11 గంటల ప్రాంతంలో శ్రీపాలరెడ్డి తన పల్సర్ బైక్ పైన బోయినపల్లి మార్కెట్ యార్డ్ వైపు నుచి తన ఆఫీస్‌కు వెళ్లే క్రమంలో ముత్తూట్ బ్యాంకు ముందు ఒక్కసారిగా అతివేగంగా వచ్చిన ఐచర్ మినీ చెత్త లారీ శ్రీ పాల్ రెడ్డి బైకును ఢీ కొట్టి దూసుకుకోవడంతో శ్రీపాల్ రెడ్డి అక్కడికక్కడే చనిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న బోయినపల్లి పోలీసులు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఐచర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేపట్టారు.

దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతాం



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం నాగారం మున్సిపాల్టీ 9వ వార్డు పరిధిలోనీ శాంతినగర్ కాలనీ వద్ద హెచ్‌ఎండీ ఏ నిధులు రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలను దశలవారీగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, 9వ వార్డు కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్‌రెడ్డి, వివిధ కాలనీల అధ్యక్షులు, నాయకులు సత్యంరాజు, నర్సింహా, యాకయ్య, కిషన్ నాయక్, ఉచిడి దేవేందర్ రెడ్డి, నర్సింహా, చెండి శ్రీనివాస్, చంద్రయ్య, భీమా నాయక్, అబ్బోజు సుధాకర్, కిష్టయ్య, మోహన్, భాస్కర్, వెంకటేష్, గంగయ్య, నాయుడు పాల్గొన్నారు.

ఫిస్ట్ బాల్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-కంటోన్మెంట్

తెలంగాణ ఫిస్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే పదవ సబ్ జూనియర్ అంతర్ జిల్లా ఫిస్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు శనివారం ఓల్డ్ ఎయిర్ పోర్ట్ రోడ్డులోని శ్రీ వేంకటేశ్వర వేదాంత వర్ధిని సంస్కృత పాఠశాల మైదానంలో ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ ప్రగతి భవన్ కృష్ణ, ఫిస్ట్ బాల్ అసోసియేషన్ ఛైర్మెన్ జంపన ప్రతాప్ ఇతర అతిథులకు స్వాగతం పలికారు. పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమం ముందు విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ చేయగా అతిథులు వారి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు లాక్విల్ స్టూడియో హైదరాబాద్ తెలంగాణ ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్, హెచ్‌ఆర్ గ్రూపులు ఎంఎస్‌బీఆర్ ట్రస్ట్ చైర్మన్ ఎం.వంశీ రావు, తెలంగాణ ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ సలహాదారు పెస్ట్ కంట్రోల్ డైరెక్టర్ విక్రమ్ సిన్హా ఎస్వీవీవీ కళాశాల టీటీడీ ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ సురేందర్, ఎస్వీవీవీఎస్ హెడ్ మాస్టర్ గెడం కిషన్,



హెచ్‌ఓపీ విజయ్, తెలంగాణ ఫిస్ట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట్ కొము హాజరయ్యారు. మొదటిరోజు పోటీల్లో హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్, నల్గొండ, వికారాబాద్, ఖమ్మం బాలికల జట్టు, హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, మహబూబ్ నగర్, సూర్యాపేట, ఖమ్మం, కరీంనగర్, మెహబూబాబాద్, నల్గొండ, సంగారెడ్డి, వికారాబాద్, యదాద్రి, సిద్దిపేట బాలుర జట్టు పాల్గొన్నాయి. మొదటి మ్యాచ్‌లో యాదాద్రి బాలుర జట్టుపై హైదరాబాద్ బాలుర జట్టు 6-11, 11-6,11-8 స్కోర్‌తో విజయం సాధించింది. బాలికల విభాగంలో కరీంనగర్ జట్టు పై రంగారెడ్డి జట్టు 11-6, 11-5 స్కోర్ తో గెలిచింది.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. శనివారం గోధుమకుంట గ్రామంలోని టీపీఎస్ కృష్ణానగర్ కాలనీకి చెందిన మహేశ్వరికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంత్రి రూ.18 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గోధుమకుంట గ్రామ సర్పంచ్ ఆకిటి మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సోమని ఆంజనేయులు, పుట్ట బాలరాజ్ గౌడ్, మంచాల పెంటయ్య, మేడ్చల్ జిల్లా కురుమ సంఘం



అధ్యక్షులు చీర సురేష్ కురుమ, కృష్ణానగర్ అసోసియేషన్ - ఆర్గనైజింగ్ సెక్రటరీ భారతి, తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన చక్రిపురం కాలనీ నూతన కమిటీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి కట్కూరి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులు డీఎం కొండారెడ్డి. సోమసాని అశోక్, జాయింట్ సెక్రెటరీ జగన్మోహన్‌రెడ్డి, మురళి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎర్రయ్య,. ఇతర సభ్యులు, తదితరులు. నవతెలంగాణ-కాప్రా

కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన తటకం రమేష్ శర్మను నాగారం మున్సిపాలిటీ బీఆర్ఎస్



యువ నాయకులు కౌకుంట్ల రాహుల్ రెడ్డి, వామన్, నరేందర్ రెడ్డి, సాయికిరణ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకేను అందజేశారు.

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కాప్రా

మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ కమ్యూనిటీ హాల్‌లో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్‌ను స్థానిక ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసిన ఎమ్మెల్యే సీనియర్ సిటిజన్స్ వారికి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ తరఫున క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం, డేకర్ సెంటర్ ప్రారంభించడం సంతోషం అన్నారు. సీనియర్ సిటిజన్స్ అందరూ వారి వారి అనుభవాలను యువకులకు గాని కుటుంబ సభ్యులకి గాని సమాజానికి గాని పంచుకుంటూ సక్రమమైన మార్గంలో వెళ్లే విధంగా సూచనలు చేస్తూ ఆదర్శంగా నిలవాలని కోరారు. సీనియర్ సిటిజన్స్ కాలక్షేపం కోసం ఏర్పాటు చేసిన క్యారం బోర్డ్ లాంటి ఆటలు వారితో కలిసి ఎమ్మెల్యే ఆడుతూ కొంత సమయం గడిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఆసరా కమిటీ ఉపాధ్యక్షులు డా.జి.నాగేశ్వర రావు, సీన్ రావు, సత్తిరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, సెక్రెటరీ మల్లారెడ్డి, సీనియర్ సిటిజన్ అధ్యక్ష, కార్యవర్గం ఆదిరెడ్డి, రామచంద్రమూర్తి, రామక్రిష్ణ, దేవరాజు, గాలయ్య, బాలయ్య, గణేష్, లక్ష్మారెడ్డి, సేనాపతి, పీవీరమణ, అంజయ్య, సాయన్న పాల్గొన్నారు.



చర్లపల్లి డివిజన్ గణేష్ నగర్ కాలనీకి చెందిన దామోదర్‌రెడ్డి కొన్ని రోజుల నుంచి తీవ్ర అనారోగ్యానికి గురై ఒక ప్రైవేట్ ఆసుపత్రిలోని చికిత్స తీసుకొన్నారు. వారి ఆర్థిక పరిస్థితి అంతంతా మాత్రమే. మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్‌ని సంప్రదిస్తే వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అప్లై చేయించా రు. ఇటీవల మంజూరైన రూ.లక్ష చెక్కును వారికి అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పేద ప్రజలను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుకుంటున్న సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఎంతో మంది కుటుంబాల్లో వెలుగు నింపుతున్నారని తెలిపారు. నవతెలంగాణ-కాప్రా

స్థానిక సంస్థల నిధులు దారి మళ్లించడంపై రభస

- బెల్టు షాప్‌లు, గంజాయిని అరికట్టడంలో అధికారులు విఫలం
- 'కంటి వెలుగు'పై ప్రజాప్రతినిధులకు సమాచారం లేదు
- జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో వాడీ వేడి చర్చ





నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

స్థానిక సంస్థ నిధులను విడుదల చేయకుండా ప్రభుత్వం దారి మళ్లించడంపై జిల్లా పరిషత్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధికారులపై మండిపడ్డారు. శనివారం మేడ్చల్‌లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ సర్వ సభ్య సమేవేశం జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు వాగ్వివాదం జరిగింది. గ్రామాల్లో వైన్స్ షాప్‌లు, బార్‌లు ఉండగా, విచ్చల విడిగా బెల్ట్ షాప్‌లు, గంజాయి విక్రయిస్తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజాప్రతినిధులకు అధికారులు ఎందుకు సమాచారం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అనంతరం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోందనీ, ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం రాష్ట్రంలో ఉండటం వల్లే రాష్ట్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొంటున్నారనీ, ఈ విషయంలో సీఎం కేసీఆర్ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. దేశం మొత్తం తెలంగాణలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూస్తూ ఇతర రాష్ట్రాల్లో సైతం అలాంటి పథకాలను ప్రవేశపెడుతున్నట్టు తెలిపారు. తెలంగాణ దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తోందన్నారు. రాష్ట్రంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సైతం అధికారుల కృషి, ప్రజాప్రతినిధుల సమన్వయంతో అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతోందన్నారు. జిల్లాను మరింత అభివృద్ధి చేసేందుకు ఇదే తరహాలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం హరిత హారం, మంచినీటి సరఫరా, జిల్లాలోని గ్రామపంచాయతీలన్నింటికీ ట్రాక్టర్లు, ట్రాలీలు, వాటర్ ట్యాంకర్లను అందించిందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఎక్కడా లేని విధంగా నిమిషం కూడా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తోందన్నారు. అన్నదాతకు అండగా ఉంటూ రైతులకు పంట పెట్టుబడి కోసం రైతుబంధుతోపాటు ఏదైనా ప్రమాదం, ఇతర కారణాలతో రైతులు మృతి చెందితే వారికి రైతుబీమాతో రూ.5 లక్షలు అందచేస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తోన్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఓసమే పని చేస్తోందనీ, వారి సంక్షేమానికి, అభివృద్ధికి అన్ని రకాల కార్యక్రమాలు చేపడుతోందన్నారు. వీటిని అర్హులైన ప్రజలు వినియోగించుకుని ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని చెప్పారు. గతంలో గ్రామపంచాయతీల కన్నా ప్రస్తుత గ్రామపంచాయతీల్లో వంద శాతం అభివృద్ధి జరిగిందనీ, ఎన్నో మార్పులు జరిగి అభివృద్ధి చెందాయని తెలిపారు. ప్రస్తుతం గ్రామాల్లో కూడా పట్టణాలకు ధీటుగా అన్ని రకాల వసతులు ఉన్నాయన్నారు. జిల్లా అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారనీ, అందుకు నిదర్శనమే జిల్లా అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉండటం అని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో గ్రామీణాభివృద్ధి, మిషన్ భగీరథ, వైద్య, ఆరోగ్య శాఖ, ఆబ్కారీ (ఎక్సైజ్) శాఖ, విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, మైనింగ్, ఆర్ అండ్ బీ, జిల్లా పంచాయతీ శాఖలు చేపడుతున్న కార్యక్రమాలు, వివిధ అంశాలపై సంబంధిత అధికారులను మంత్రి మల్లారెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు అడిగిన ప్రశ్నలకు సంబంధిత శాఖల అధికారులు సమాధానాలిచ్చి అందుకు సంబంధించి పూర్తి వివరాలను తెలియజేశారు. జిల్లా కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ జిల్లా అన్ని రంగాల్లో ముందు స్థానంలో నిలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ విషయంలో జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో కొందరు సభ్యులు అడిగిన వివరాలు, సమాచారాన్ని, సందేహాలను కలెక్టర్ హరీశ్ వారికి తెలియజేసి నివృత్తి చేశారు. ఈ విషయంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా అందరి సమన్వయంతో జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తున్నామనీ, మున్ముందు కూడా ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ బెస్త వెంకటేశ్, జడ్పీ సీఈవో దేవసహాయం, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భార్యను వేధిస్తున్న వ్యక్తికి పది రోజులు జైలు శిక్ష



నవతెలంగాణ-ముషీరాబాద్

భార్యను వేధిస్తున్న వ్యక్తికి పది రోజుల జైలు శిక్ష విధించిన సంఘటన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సందీప్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చిక్కడపల్లికి చెందిన పి లక్ష్మయ్య నిత్యం మద్యం మత్తులో భార్యతో గొడవ పడుతూ, న్యూసెన్స్ క్రియేట్ చేస్తున్నాడు. భర్తపై విసిగి వేసారిన భార్య చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు అతనిపై పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి పది రోజుల శిక్ష విధించారు.

గాజుల మధులతకు కవి విపంచి అవార్డు



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రముఖ కవి, ఉపాధ్యాయురాలు గాజుల మధులతకు "కవి విపంచి" అవార్డు వరించింది. శనివారం బాగ్ లింగం పల్లిలో సావిత్రిబాయి పూలే 192 వ జయంతి ఉత్సవాల్లో భాగంగా సావిత్రిబాయి పూలే సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను, కవులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధులతకు అవార్డు అందజేశారు అనంతరం సంస్థ చైర్మెన్ మీనగ గోపి మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ కవితా సాహిత్య రంగంలో విశేష కృషి చేస్తున్నందుకు అవార్డును గాజుల మధులతకు అందజేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మధులత మాట్లాడుతూ కవి విపంచి అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, కవిత సాహిత్య రంగాల్లో మరింత సేవలందిస్తానని తెలిపారు.

గిరిజనులపై అక్రమంగా చలాన్ విధించడం సరికాదు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్
- టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండికి వినతి

నవతెలంగాణ-ధూల్‌పేట్

రవీంద్ర నాయక్ నగర్ కాలనీ గిరిజనులపై అక్రమంగా చలాన్ పెట్టడం సరైనది కాదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో టీఎస్ఎస్‌పీడీసీఎల్ సీఎండీ జి. రాకుమా రెడ్డికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యుత్ తీఫ్ అనే పేరుతో రవీందర్ నాయక్ నగర్ ప్రజల మీద అధిక మొత్తం చలాన్ విధిస్తూ పేద గిరిజనులు ప్రజలను విద్యుత్ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. వేలల్లో చార్జీలు వేసి గిరిజనులపై భారాలు వేయడం సరికాద న్నారు. 2018లో ప్రభుత్వమే వంద యూనిట్లు ఉచితంగా గిరిజనులు వాడుకోవచ్చని ప్రకటించగా దాన్ని కూడా పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ప్రజలకు ఏ మాత్రం సూచించకుండా నోటీసులు నామ మాత్రమే ఇచ్చేసి కేసులు పెట్టడాన్ని ఖండించారు. ఎన్నో సంవత్సరాల క్రితం జరిగిన పొరపాటుని ప్రస్తుతం చేసినట్టుగా అధికారులు చూస్తున్నారన్నారు. గిరిజనులపై, వందల మంది పై కేసులు చేయడం అనేది సరికాదని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు బాలు నాయక్, కృష్ణ, కిషన్, రామ్ కుమార్, శీను, తదితరులు పాల్గొన్నారు.



బల్దియాలో కేటుగాళ్లు

- నకిలీ వేలిముద్రలతో హాజరు
- కార్మికుల వేతనాలు కొట్టేస్తున్న ఇద్దరు సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

బల్దియాలో కేటుగాళ్లు విజృంభిస్తున్నారు. నకిలీ వేలిముద్రలతో హాజరు నమోదు చేసి కార్మికుల వేతనాలను కొట్టేస్తున్నారు. ఈ మేరకు పక్కా సమాచారంతో వెస్టుజోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇద్దరు జీహెచ్ఎంసీ శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లను అరెస్టు చేశారు. వారి నుంచి 24 వేలిముద్రలు, ఒక బయోమెట్రిక్ మిషన్, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. శనివారం డీసీపీ పి.రాధాకిషన్ రావు తెలిపిన వివరాల మేరకు అత్తాపూర్‌కు చెందిన రుద్రోజ్ ప్రభాకర్, ఎం.రాజేష్ జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ సర్కిల్-12లో సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నారు. దాదాపు 20 సానిటరీ కార్మికుల వేలిముద్రలను నకిలీ తయారు చేశారు. కార్మికులు విధులకు హాజరుకాకున్నా నకిలీ వేలిముద్రల సహాయంతో బయోమెట్రిక్‌లో హాజరు వేస్తున్నారు. ఆ తర్వాత నెలనెలా కార్మికుల వేతనాల్లోని డబ్బులను నొక్కేస్తున్నారు. సమాచారం అందుకున్న ఇన్‌స్పెక్టర్ ఎండీ ఖలీల్ పాషా ప్రత్యేక నిఘా వేశారు. టాస్క్‌ఫోర్సు డీసీపీ రాధా కిషన్‌రావు ఆదేశాలతో ఎస్ఐలు ఎన్.రంజిత్ కుమార్‌తోపాటు సిబ్బందితో ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లను అరెస్టు చేశారు. తదుపరి విచారణ కోసం నిందితులను ఆసీఫ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్టు డీసీపీ తెలిపారు.

'మన బస్తి మన బడి'తో ప్రభుత్వ పాఠశాలలకు పునర్వైభవం



- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

మారేడుపల్లి డిప్యూటీ ఈఓ, డైరీ ప్రైమరీ హై స్కూల్ ప్రిన్సిపాల్‌లు మన బస్తీ మనబడి కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిలను మారేడుపల్లి పరిధిలోని పాఠశాలలు అభివృద్ధి విషయమై కలిశారు. ప్రభుత్వ పాఠశాలలకు వసతులు కల్పిస్తూ అభివృద్ధి పరచాలని డిప్యూటీ మేయర్‌కు వారు విన్నవించుకున్నారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ అన్ని రకాల అభివృద్ధి పనులను మన బస్తీ మన బడి కార్యక్రమం ద్వారా చేయిస్తానని, ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూల్‌లకు ధీటుగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. శిథిలావస్థలో ఉన్న డైరీ క్వార్టర్స్ ప్రభుత్వ పాఠశాల తరలింపు విషయమై మారేడుపల్లి తాసిల్‌తో మాట్లాడి గోకుల్ నగర్‌లో స్థలం ఏర్పాటుపై సర్వే నిర్వహించి సర్వే రిపోర్టు అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ బాలు నాయక్, డైరీ స్కూల్ ప్రిన్సిపాల్ పవన్, సురేష్, పాల్గొన్నారు.



రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో 36 మంది రౌడీ షీటర్‌లను శనివారం పోలీస్ స్టేషన్‌కు ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ నాయుడులు పిలిపించారు. ఈ మేరకు హాజరైన 16 మందికి వారు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా వారి వల్ల ఎలాంటి గొడవలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పుడు హాజరు కానీ వారిని కూడా పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తామని, అందరూ ప్రతీ శనివారం పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఉదయం 10 గంటలకు సంతకాలు చేసి వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతినెలా రౌడీషీట్లను ఇదే విధంగా పిలిపించి హెచ్చరిస్తుంటామని, చాలా వరకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు, కొట్లాటలు, రౌడీయిజం లాంటి నేరాలు 2021 కంటే 2022లో తక్కువ నమోదయ్యాయని తెలిపారు. రౌడీ షీటర్లకు ఏ రాజకీయ నాయకులు అండగా ఉండకూడదన్నారు.

కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న భవనం స్లాబ్‌లు

- ఇద్దరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

నిర్మాణంలో ఉన్న ఐదంతస్తుల భవనం స్లాబ్‌లు కుప్పకూలడంతో ఇద్దరు మృతి చెందగా, ముగ్గురికి తీవ్రగా యాలయ్యాయి. ఈ ఘటన హైదరాబాద్‌లోని కూకట్ పల్లిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లిలో బీజేపీ కార్యాలయం సమీపంలో నిర్మాణదారులు రెండు అంతస్థులకు అనుమతులు తీసుకుని ఐదు అంతస్థుల భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో 4,5 అంతస్థు స్లాబ్ నిర్మాణం జరుగుతుండగా శనివారం మధ్యా హ్నం ఒక్కసారిగా నాలుగు, ఐదు అంతస్థుల స్లాబ్‌లు పేకమేడలా కూలిపోయాయి. దాంతో శిథిలాల కింద చిక్కు కుని ఇద్దరు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్రగాయా లయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని వారిని ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన వారు ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారని తెలిసింది.

ఇదిలా ఉండగా ఈ ఘటనకు కారణం.. టౌన్ ప్లానింగ్ విభాగంలోని ఉన్నత అధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది వరకు కలిసికట్టుగా అవినీతికి పాల్పడటమేనని స్థానికులు చర్చించుకోవడం కనిపించింది.

అధికారుల అలసత్వం వల్లే ఈ ఘోరం : సిల్వర్ మనీష్ కుమార్



భవనం స్లాబ్‌లు కూలడానికి కారణం.. కూకట్‌పల్లి లోని జంట సర్కిళ్ల లోని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ,సిబ్బంది పూర్తిగా అవినీతిలో కూరుకుపోవడం, వారి అలసత్వమేనని బీఆర్ఎస్ నాయకుడు సిల్వర్ మనీష్ కుమార్ ఆరోపించారు. అధికారులు.. కార్మికుల ప్రాణాలు పోవడానికి కారణమవు తున్నారని మండిపడ్డారు.

నగరంలో రెచ్చిపోయిన చైన్ స్నాచర్లు

- రెండు గంటల్లో ఆరు చోట్ల దొంగల చేతివాటం





నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో చైన్‌స్నాచర్‌లు మరోసారి రెచ్చిపోయారు. రెండు గంటల వ్యవధిలోనే ఆరు చోట్ల చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడ్డారు. పక్కా పథకం ప్రకారం రాచకొండ, హైదరాబాద్ రెండు పోలీస్ కమిషనరేట్ల పరిధిలోని ఉప్పల్ రాజధాని, కళ్యాణపురి, నాచారం నాగేంద్రనగర్, ఓయూలోని రవీంద్రనగర్, చిలకలగూడలోని రామాలయం గుండు, రామ్‌గోపాల్‌పేట్ రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో దొంగలు తమ చేతివాటం ప్రదర్శించారు. శనివారం ఉదయం వాకింగ్‌కు వెళ్లిన వారిని లక్ష్యంగా చేసుకున్న దోపిడి దొంగలు అదునుచూసి పనికానిచ్చారు. మాస్కులేసుకుని బైక్‌పై వచ్చిన నిందితులు మహిళల మెడలోని బంగారు ఆభరణాలను లాక్కెళ్లారు. ఉప్పల్‌లో ఉదయం 6:20 నుంచి 6:40 నిమిషాల్లోనే రెండుచోట్ల రెచ్చిపోయిన దుండగులు.. నాచారంలో 7:10కు, ఓయూలో 7:40కు, చిలకలగూడాలో 8గంటలకు, రామ్‌గోపాల్‌పేట్‌లో 8:20 నిమిషాలకు చోరీలకు పాల్పడ్డారు. కేవలం రెండు గంటల్లో పనిముగించుకుని ఉడాయించారు. ఈ సంఘటనను సీరియస్‌గా తీసుకున్న పోలీస్ ఉన్నతాధికారులు నిందితులను పట్టుకునేందుకు పది ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. పలు బస్తీల్లో పోలీసులు తనిఖీలను నిర్వహించారు. అనుమానాదస్పదంగా కనిపించిన వారిని పోలీసులు ప్రశ్నించారు. నిందితులు ఉపయోగించిన ద్విచక్రవాహనాన్ని సికింద్రాబాద్ ప్యారడైస్ హెటల్ వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు నార్త్ ఇండియాకు చెందిన వారుగా పోలీసులు అనుమానిస్తున్నారు. స్నాచింగ్‌ల అనంతరం నిందితులు రైలులో పారిపోయి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.



ఎన్‌కౌంటర్ పాట విడుదల

నవతెలంగాణ-ఓయూ

ఓయూలో ఆర్ట్స్ కళాశాల ఎదుట ఎన్ కౌంటర్ పాటను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా పాట ఆవిష్కర్త, మూవీ డైరెక్టర్ ఎన్.శంకర్ మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న అనేక సామాజిక రుగ్మతులను రూపుమాపడానికి, ప్రజల్లో చైతన్యం కలిగించడానికి, సామాన్య జనంలో ఉన్న నిస్సత్తువను బద్దలుకొట్టడానికి ఈ పాట చేయడం జరిగిందన్నారు. ప్రజల్లో నిండిన ఆవేశాన్ని ఎన్ కౌంటర్ అనే పాట ద్వారా చైతన్యం చేస్తామన్నారు. వాస్తవం అవాస్తవం మధ్య ప్రజలు కొట్టుమిట్టాడుతున్నప్పుడు జనంలో నుండి వచ్చిన ఆలోచన పూరితనైన ఆవేశాన్ని పదాల ద్వారా పాటను ప్రపంచానికి వదిలారని.. ఈ పాట తన గత జ్ఞాపకాలను సమాజంలో ఉన్న అసమానతలకు కండ్లకు కట్టిందని కొనియాడారు. ఈ పాట రాసిన కవి అవనిశ్రీకి , పాడిన సుక్క రాం నర్సన్నకు ఇతర టీంకు మనసారా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ వ్యవస్థాపక సభ్యులు మన అశోక్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నేత మరికంటి భవానీ రెడ్డి, జర్నలిస్ట్ ముఖేష్ సామల, సాంబశివుడు, రాజేష్, నరేష్, సుక్క భాస్కర్, చెరుకుపల్లి ఆశోక్, జుట్టు సతీష్, శేఖర్ పగిళ్ల, బన్ని, రాజు, రషీద్ పాల్గొన్నారు.

మురుగునీటి సమస్య ఇంకెన్నాళ్లు

- కార్పొరేటర్ మన్నే కవితరెడ్డి



నవతెలంగాణ- బంజారాహిల్స్

మురుగునీటి సమస్యలు ఇంకెన్నాళ్లు ఉంటుందని ప్రశ్నిస్తూ వెంకటేశ్వర కాలనీ డివిజన్ కార్పొరేటర్ మన్నే కవితరెడ్డి డివిజన్ పరిధిలోని వాటర్ బోర్డు మేనేజర్లను కలిశారు. తాగునీరుకు బదులు మురుగునీరు వస్తే ప్రజలు అనారోగ్యాల పాలవుతారన్నారు. ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయమై నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డును ప్రత్యేక సమయం కేటాయించి డ్రయినేజీ మంచినీటి పైపులను కూడా పూర్తి చేసుకున్న తర్వాతే వేసుకునే విధంగా పనులు పూర్తి చేయాలని కార్పొరేటర్ సూచించారు. అడ్డంకులు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బంజారాహిల్స్ మేనేజర్ శివకుమార్‌తో , తాట్టికన మేనేజర్ రాంబాబుతో కలిసి చర్చించారు. డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులకు 15 శాతం రిజర్వేషన్ కల్పించాలి

- టీపీసీసీ అధికార ప్రతినిధి నగేష్, ముదిరాజ్ సేవాసమితి అధ్యక్షులు సురేందర్ బాబు



నవతెలంగాణ-అడిక్ మెట్

రాష్ట్రంలో ముదిరాజ్‌లకు విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాలలో 15 శాతం రిజర్వేషన్ కల్పించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి నగేష్ ముదిరాజ్, ముదిరాజ్ సేవా సమితి అధ్యక్షులు సురేందర్ బాబు డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ముదిరాజుల ధర్మ ఆగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ. రాష్ట్రంలో 60 లక్షలకు పైగా జనాభా ఉన్న ముదిరాజులకు రిజర్వేషన్లు కల్పించకుండా ఎప్పుడు బానిసలుగానే బతకాలని రాజకీయ పార్టీలు మన బతుకులను శాసిస్తున్నారన్నారు. రిజర్వేషన్లు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు.. మన హక్కు కోసం కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాబోవు ఎన్నికల్లో ఏ పార్టీ అయితే ముదిరాజులకు 15 శాతం రిజర్వేషన్ కల్పిస్తుందో ఆ పార్టీకి ముదిరాజుల సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముదిరాజుల డిమాండ్ల సాధనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సురేంద్రబాబు ముదిరాజ్ మాట్లాడుతూ రిజర్వేషన్లపై పోరాడకపోతే జీవించే హక్కును కూడా కోల్పోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీక్షలో ముద్ రాజ్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మైత్రి యాదయ్య, కోనేల శ్రీనివాస్, సాయన్న, బైన శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి, కరాటే రాజన్నతలారి నవీన్, పిట్టల నగేష్, లేఖల సాయి, సురేష్ బాబు, పుష్పలత తదితర నాయకులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యపై చిత్రాన్ని నిర్మిస్తాం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

దొడ్డి కొమురయ్య పై చిత్రాన్ని నిర్మిస్తామని దొడ్డి కొమురయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్, చిత్ర దర్శకుడు ఎం సేనాపతి అన్నారు. శనివారం హనుమాన్ టెక్డిలోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని వివిధ కుల సంఘాలతో రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రపై చిత్రం నిర్మిస్తామని తెలిపారు. 33 జిల్లాల కేంద్రాలలో, కర్ణాటకలోని మూడు జిల్లాలు, మహారాష్ట్రలోని ఐదు జిల్లాల్లో దొడ్డి కొమురయ్య విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంబీసీ మాజీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్, అడ్వకేట్ మహిళా నాయకురాలు శారద గౌడ్, రాష్ట్ర దళిత సోషల్ వర్కర్ సంఘం జాతీయ అధ్యక్షులు దళిత రాజు, రమేష్‌బాబు గౌడ్, కౌలు జగన్నాథం, దాసరం నాయక్, నరహరి, నరసింహారెడ్డి, యాదగిరిరావు పాల్గొన్నారు.



ప్రజల సహకారం అవసరం

- కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్..

నవతెలంగాణ - బంజారాహిల్స్

ప్రజల సహకారంతోనే స్వచ్ఛత సులభతరం అవుతుందని సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని వివిధ బస్తీలలో పర్యటించిన ఆమె రహదారులపై నూతనంగా నిర్మిస్తున్న కంకరచ మరో రహదారిపై ఉన్న డ్రయినేజీ వ్యర్థాలు, మట్టి వేసేసి నీరు వెళ్లకుండా నిర్మాణాలు చేపడుతున్న వారిని పిలిపించి తక్షణం శుభ్రం చేసే విధంగా ఆదేశించారు. ఇటువంటి కార్యకలాపాలు పునరావతమైతే జీహెచ్ఎంసీ ఉపేక్షించదని దానికి తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న ప్రభుత్వం ప్రజల సహకారం లేకుండా ఏది చేయలేదని ఆమె తెలిపారు.

23 నుంచి హైదరాబాద్‌లో ఉచిత ప్లాస్టిక్ సర్జరీ శిబిరం



నవతెలంగాణ-బంజారాహిల్స్

సేవా భారతి, తెలంగాణ, లయన్స్ క్లబ్ గ్రీన్ ల్యాండ్స్ ట్రస్ట్, ఈశ్వర్ చందర్ ఛారిటబుల్ హాస్పిటల్, మెర్సీ మిషన్, బీఎస్ఎంఎస్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పెదవి చీలిక (మొర్రి), పిల్లలలో అంగిలి చీలిక, చేతులు - పాదాల శస్త్ర చికిత్స, పోస్ట్ బర్న్ కాంట్రాక్టర్‌ల కోసం ఉచిత శస్త్రచికిత్సలను అందిస్తున్నాయి. సేవా భారతి, తెలంగాణ,లయన్స్ క్లబ్ గ్రీన్ ల్యాండ్స్ ట్రస్ట్, సంయుక్తంగా హైదరాబాద్ మల్లెపల్లి సీతారాంబాగ్‌లో ఈ నెల 23వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు ఉచిత ప్లాస్టిక్ సర్జరీ క్యాంపును నిర్వహిస్తున్నాయి. ఈ శస్త్రచికిత్సలు అమెరికా,భారత్‌కు చెందిన ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్‌లచే నిర్వహిస్తున్నారు. ఈ ఉచిత ప్లాస్టిక్ సర్జరీ శిబిరానికి సంబంధించి శనివారం అమీర్‌పేట్‌లో డాక్టర్ ప్రవీణ్, ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ సుదర్శన్ రెడ్డి, సేవా భారతి తెలంగాణ ప్రెసిడెంట్ దుర్గారెడ్డి, లయన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులు విద్యాభూషణ్, కమల్ కుమార్, డాక్టర్ గులాబ్ రాణి, సేవా భారతి సభ్యులు సుబ్రమణ్యం చివుకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. డా.సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భవానీ ప్రసాద్ తదితర అమెరికాకు చెందిన వైద్యులు, నర్సుల ఆధ్వర్యంలో మెర్సీ మిషన్స్ సంస్థ కొనసాగుతుంది. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో వైద్య సహాయం అందించడం,ఉచిత శస్త్రచికిత్సలు చేయడం, ఉచిత మందులు ఇవ్వడం తదితర అంశాల్లో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో చికిత్స అవసరమైన ఎవరికైనా ఉచిత చికిత్స సౌకర్యం అందుబాటులో ఉంటుంది. ఈ నెల 9, ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల మధ్య 9848241640/ 7680974918 నెంబర్లలో సంప్రదించి నమోదు చేసుకోవచ్చు. ప్రిలిమినరీ స్క్రీనింగ్ జనవరి 21న ఉదయం 9.00 నుండి సాయంత్రం 4.00 గంటల మధ్య డాక్టర్ ఈశ్వర్ చందర్ ఆస్పత్రిలో, అలాగే తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. సేవ సంస్కార్ సమారాష్ట్ర స్వలంబన అనే నినాదంతో దేశ వ్యాప్తంగా లైన్స్ క్లబ్,సేవ భారతి సంయుక్తంగా కలిసి నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. 2 వేల నుంచి 5 వేల మందికి విద్య ఉపాధి అవకాశాలనూ కల్పిస్తున్నామని చెప్పారు. మరింత సమాచారం కోసం 9177254912/ 9848241640 సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవ భారతి అధ్యక్షులు దుర్గారెడ్డి,సెక్రెటరీ సుబ్రమణ్యం, మేనేజ్ ట్రస్టీ విద్య భూషణ్,గ్రీన్ ల్యాండ్స్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా లక్ష్మి డా గుళ్ళపు రాణి, లయన్స్ క్లబ్ కమల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

నన్ను చంపిన సరే.. జరిమానా చెల్లించను

- వనవాసి చేతన వ్యవస్థాపకులు హిమాంశు కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

ప్రభుత్వాలు, రాజ్యాంగ సంస్థలు నన్ను చంపినా సుప్రీంకోర్టు విధించిన రూ.5 లక్షల జరిమాన చెల్లించబోనని వనవాసి చేతన వ్యవస్థాపకులు, ప్రముఖ సామాజిక కార్యకర్త హిమాంశు కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక వేళ జరిమాన చెల్లించినట్టయితే.. తాను తప్పు ఒప్పుకున్నట్టు అవుతోందని ఆయన పేర్కొన్నారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విప్లవ రచయిత సంఘం (విరసం) ఆధ్వర్యంలో ఫాసిజం.. సాంస్కృతిక ప్రతివ్యూహం అనే అంశంపై 23వ సాహిత్య పాఠశాల నిర్వహించారు. రెండ్రోజుల పాటు జరగనున్న ఈ సాహిత్య పాఠశాలను శనివారం ప్రముఖ సామాజిక కార్యకర్త హిమాంశు కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా హిమాంశు కుమార్ మాట్లాడుతూ దంతెవాడలో పోలీసులు 16 మందిని హత్య చేసిన కేసులో బాధితుల తరుపున న్యాయం పోరాటం చేస్తున్న తనపై సుప్రీంకోర్టు రూ. 5 లక్షల జరిమాన విధించినట్టు చెప్పారు. ఒక వేళ జరిమాన చెల్లిస్తే తప్పును ఒప్పుకున్నట్టు అవుతోంది గనుక తనను చంపినా కూడా జరిమాన చెల్లించని వెల్లడించారు. పాలకుల కారణంగానే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కానీ, ప్రజల వల్ల పాలకులు ఇబ్బందులు పడటం లేదన్నారు. అటవీ ప్రాంతంలోని ఖనిజ సంపదను సామ్రాజ్యవాద బహుళ జాతి కంపెనీలకు కట్టబెట్టేందుకు పాలకులు కుట్ర పన్నుతున్నట్టు ధ్వజమెత్తారు. అరసవిల్లి కృష్ణ మాట్లాడుతూ ఫాసిజానికి మరో రూపమే మనుధర్మం అని నిర్వచించారు. ప్రముఖ రచయిత పాణి మాట్లాడుతూ జాతి అనే భావనను రెచ్చగొట్టేందుకే ఫాసిజం బయలుదేరిందన్నారు. ఫాసిజంతో భారత రాజకీయ, ఆర్థిక, విధానాల వైరుధ్యాలు బట్టబయలు అయినట్టు పేర్కొన్నారు. ఉదారవాద రాజకీయాలు, పీడిత విముక్తి పోరాటాలు, వర్గపోరాటాలు ఉమ్మడి కార్యక్షేత్రాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారానే ఫాసిజాన్ని ఎదుర్కోగలమని అన్నారు. దేశంలో ఫాసిజం ప్రత్యేకతలపై ఆకార్ పటేల్ ప్రసంగించగా, విరసం కార్యదర్శి రివేరా, శివరాత్రి సుధాకర్, సీఎస్ఆర్ ప్రసాద్, మలారెడ్డి, వేణుగోపాల్ తదితరులు మాట్లాడారు. సాహిత్య పాఠశాల ప్రారంభానికి ముందు విరసం జెండా ఆవిష్కరణ చేయగా, సాంస్కృతి కళా ప్రదర్శనలు ఆకటుకున్నాయి.



పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ

నవతెలంగాణ-ఓయూ

ఓయూలోని లేడీస్ హాస్టల్ ఎదురుగా ఉన్న ఎల్లమ్మ గుడికి కానుకగా వచ్చిన చీరలు, బియ్యంను ఓయు ఎస్టేట్ సెల్ డైరెక్టర్ ప్రొ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం పారిశుధ్య కార్మికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ బహుజన విద్యార్థి సంఘాల చైర్మెన్, బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల సంజయ్, ఉపాధ్యక్షుడు పులిగంటి వేణుగోపాల్, నాన్ టీచింగ్ మూడు ఉద్యోగ సంఘాల నాయకులు, వైస్ ప్రెసిడెంట్, ఎన్జీవోస్ శంకరయ్య, భూమారావు , ఎన్జీవోస్ సెక్రటరీ అవినాష్, వైస్ ప్రెసిడెంట్, టెక్నికల్ గోపాల్, సెక్రటరీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పండ్లు అందజేత

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

చిరాక్ అలీ ప్రాంతంలో గల ఎఫ్ఎస్ లైన్‌లోని అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు పండ్లు, సీట్లు, తినుబండారాలను బీఆర్ఎస్ నాయకులు బాబురావు, శ్రీనివాస్, ఆగాపుర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం జ్యోత్స్న, అంగన్వాడి టీచర్ మనోరమాబాయి, ఆయా జయశ్రీ తదితరులు పంపిణీ చేశారు.

మహేందర్ కుమార్‌కు సన్మానం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఎంసీఎల్ క్రికెట్ టోర్నమెంట్ మేరా క్రికెట్ లీగ్ ఆధ్వర్యంలో నిజాం కాలేజ్ గ్రౌండ్‌లో జరిగిన క్రికెట్ మ్యాచ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బీఆర్ఎస్ గోషామహల్ నాయకులు ఆర్వి మహేందర్ కుమార్‌కు నిర్వాహకులు వాడపల్లి మాధవ్ భార్గవ్, వాడపల్లి మాధవ్ మేరు, యాదగిరి, రామస్వామి, నరేంద్ర తదితరులు మెమెంటో అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-దుండిగల్

కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాల్టీ పరిధి మల్లంపేటలోని ప్రణీత లీఫ్ క్లబ్ హౌజ్‌లో డాక్టర్ రంజిత హాస్పిటల్ వారు బ్రెజ్జ, మిలియనీర్ ఫార్మసీ వారి సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంను శనివారం దుండిగల్ పురపాలక చైర్‌పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రంజిత, నవ్య, మౌనిక, సిబ్బంది సురేష్, మధు, నవ్య, తదితరులు పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని ఎమ్మెల్సీకి కుమ్మరి సంఘాల వినతి



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గౌడ, కుమ్మరి సంఘాల ప్రతినిధులు శనివారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును శంభీపూర్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గౌడ, కుమ్మరులకు అవసరమైన సంఘం భవనం, ఇతరత్రా సౌకర్యాల కోసం స్థలం కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్థలం కేటాయించేలా చూస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి.సురేష్‌రెడ్డి, సంఘాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

గ్రేటర్ హైదరాబాద్‌లో 146 ఓపెన్ జిమ్‌లు

- 103 పార్కుల్లో ఏర్పాటు
- దేశంలో ఏ మెట్రో నగరంలో లేని క్రీడా మైదానాలు హైదరాబాద్‌కే సొంతం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నగర ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు జీహెచ్ఎంసీ అధిక ప్రాధాన్యతనిస్తున్న విషయం తెలిసిందే. ప్రజల మౌలిక సదుపాయాలు, సోషల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌తో పాటు నగరవాసుల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని వాతావరణ సమతుల్యత పెంపొందించడం కోసం చర్యలు చేపట్టింది. దానితో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు వ్యాయామం కోసం వసతులను ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తుంది. అందులో భాగంగానే నగరవాసుల ఆరోగ్య పరిస్థితి మెరుగు పరచడం కోసం శారీరక శ్రమ పెంపొందించేందుకు ఓపెన్ జిమ్‌లను అవసరమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేశారు. ఈ ఓపెన్ జిమ్‌లతో సహజ వాతావరణంలో వ్యాయామం చేయడం మూలంగా ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉంటుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా సూర్యరశ్మితో విటమిన్ డి పొందడం మూలంగా మానసిక స్థితిని ప్రభావితం చేసే సెరోటోనిస్ హార్మోన్‌ను పెంచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇండోర్ కంటే అవుట్‌డోర్‌లో చేసే వ్యాయామం వల్ల ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి.

45వేల మందికి ప్రయోజనం

దేశంలో ఏ మెట్రోపాలిటీ నగరంలో లేనివిధంగా ప్లే గ్రౌండ్‌లు జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్నాయి. వీటి ద్వారా 45 వేల మంది ప్రయోజనం పొందుతున్నారు. ఈ నేపథ్యంలో క్రీడా మైదానాల ద్వారా వ్యాయామంతోపాటు సాంప్రదాయక, ఆధునిక క్రీడలను ప్రోత్సహించేందుకు విశేష కృషి చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నగరవాసుల కోసం 146 ఓపెన్ జిమ్‌లను ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. అందులో 137 అందుబాటులోకిరాగా మారో 9 వివిధ అభివృద్ధి దశలో కలవు. దీంతోపాటు ప్రజల సౌకర్యార్థం కోసం 103 పార్కుల్లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేశారు. ఎల్బీనగర్ జోన్‌లో 23 ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేశారు. చార్మినార్ జోన్‌లో 18, ఖైరతాబాద్ జోన్‌లో 30 జిమ్‌లు అందుబాటులోకొచ్చాయి. శేరిలింగంపల్లిలో 24 ఓపెన్ జిమ్‌లకుగాను 23 పూర్తయ్యాయి. కూకట్‌పల్లి జోన్‌లో 37 ఓపెన్ జిమ్‌ల పనులు చేపట్టగా 35 పూర్తయ్యాయి. సికింద్రాబాద్ జోన్‌లో 14లో 5 ఓపెన్ జిమ్‌లు వివిధ దశల్లో ఉన్నాయి.

ఫ్లైఓవర్, రోడ్డు వెడల్పు పనుల పర్యవేక్షణ



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి వద్ద హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న ఫ్లైఓవర్, రోడ్డు వెడల్పు పనులను శనివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్థానిక మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, కమిషనర్ వంశీకృష్ణ, డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్, హెచ్ఎండీఏ, మున్సిపల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు చేపడుతున్న ఫ్లైఓవర్, రోడ్డు వెడల్పు నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా టిఎస్ఎస్పిడిసిఎల్, టౌన్ ప్లానింగ్, హెచ్ఎండిఏ అధికారులు సమన్వయంతో ముందుకు సాగి పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎండీఏ ఎస్ఈ యూసుఫ్ హుస్సేన్, డీఈఈ వేణు గోపాల్, ఎలక్ట్రికల్ ఈఈ నవీన్ కుమార్, ఏఈఈ రమేష్, టిఎస్ఎస్పిడిసిఎల్ కన్స్ట్రక్షన్ డీఈ శ్రీదేవి, ఏడిఈ గాయత్రి, ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్, స్థానిక కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రేవీయార్డు అభివృద్ధి పనుల పరిశీలన



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్‌లో సుమారు రూ.1.20 కోట్లతో చేపడుతున్న మోడల్ గ్రేవీయార్డ్ అభివృద్ధి పనులను శనివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్థానిక మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, కమిషనర్ వంశీకృష్ణ, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తో కలిసి పరిశీలించారు. ఈ మేరకు పూర్తైన సీటింగ్ గ్యాలరీస్, కనోపి, బర్నింగ్ ప్లాట్ ఫాం, కరెంటు, నీటి సదుపాయం, మరుగుదొడ్లు, ప్రహరీ గోడ తదితర పనులను పరిశీలించారు. మిగిలిన పనులన్నీ ఈ నెల 25వ తేదీ వరకు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సత్యనారాయణ, డీఈఈ సుదర్శన్, ఏఈ ధీరజ్, ఫ్లోర్ లీడర్ ఆగం పాండు ముదిరాజ్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రావల్‌కోల్ గ్రామ పంచాయతీ కార్యదర్శిపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని రావల్ కోల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్ పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. శనివారం విధి నిర్వహణలో భాగంగా గ్రామ పరిధిలోని డంపింగ్ యార్డ్‌ను సందర్శించడానికి వెళ్తున్న పంచాయతీ కార్యదర్శి సతీష్‌ను గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు బైక్ పై హెల్మెట్లు ధరించి వచ్చి తలపై తీవ్రంగా దాడి చేశారు. ఈ విషయాన్ని ఎంపీడీవో పద్మావతి, ఎంపీవో వినూత్న రెడ్డి, టీఎన్జీఓ మండల పంచాయతీ కార్యదర్శిల సంఘం అధ్యక్షుడు భాస్కర్ దృష్టికి తీసుకెళ్లి మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తనకు ఎవరిపై అనుమానం లేదనీ, పోలీసులు విచారణ చేసి దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆంగ్ల భాషా నైపుణ్యం పెంపొందించుకోవాలి



నవతెలంగాణ-కూకట్ పల్లి

ఆంగ్ల భాషలో నైపుణ్యాన్ని పెంపొందించుకుని ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా ఆంగ్లంలో సరళంగా మాట్లాడగలిగితే అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగాలు సాధించుకుని జీవితంలో స్థిరపడి ఉన్నత స్థానంలోకి చేరవచ్చని మూసాపేటలోని బాలుర జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ్ పాల్ సింగ్ అన్నారు. రాష్ట్ర స్థాయి స్పెల్ విజర్డ్ అండ్ స్టోరీ టెల్లింగ్ పోటీలో భాగంగా, మండల స్థాయిలో జరిగిన పరీక్షలకు ఆయన ముఖ్య అతిథిగా వ్యవహరించారు, ఈ పరీక్షల్లో గెలుపొందిన మేడ్చల్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన నాగ నందిని జెడ్‌పిహెచ్ఎస్ కూకట్ పల్లి, లక్ష్మీబాయ్ శంశిగూడ, కే.సంధ్య, జెడ్ పి హెచ్ ఎస్ బాలికల మూసపెట్, ప్రవీణ్ కుమార్, జెడ్‌పిహెచ్ఎస్ బాలుర మూసపెట్ విద్యార్థులకు ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్త ప్రభాకర్ చేతి వాచీలను బహుమతులుగా బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి ఆంగ్ల ఉపాధ్యాయుడు, సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ, కృష్ణయ్య, రాములు, ఆయా పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎమ్ఎల్ఆర్ ఐటీఎంలో రంగోలి, స్కై ఫెస్టివల్



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఫార్మసీ కళాశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అధ్యాపకులు, క్లబ్ 64 విభాగం ఆధ్వర్యంలో శనివారం రంగోలి, స్కై ఫెస్టివల్ సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పతంగులను గాలిలో ఎగరేయగా.. విద్యార్థినులు సంక్రాంతి ముగ్గులతో అలంకరించి సంబురాలను సెలవులకు ముందుగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, సెక్రెటరీ మర్రి రాజశేఖర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకటేశ్వర్ రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అర్షాద్ మాలిక్ హాజరయ్యారు. వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉత్తమ రంగోలికి బహుమతులను అందజేశారు. కళాశాల ఫౌండర్ సెక్రెటరీ మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలను పెంపొందించేలా విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ప్రతి ఏడాదీ నిర్వహించడం వల్ల వారికి మన సంస్కృతి పట్ల అవగాహన, అభిరుచిని పెంచనున్నట్టు తెలిపారు. దాదాపుగా రెండు వేలకు పైగా విద్యార్థులు సాంస్కృతిక దుస్తులు ధరించి వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఏడాదీ నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బీఆర్ఎస్ ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి జన్మదినం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డివిజన్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో సమ్మారెడ్డిని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు అనిల్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు జాన్, శివరాజ్ గౌడ్, వాసుదేవరావు, కట్టా శ్రీనివాసరావు, అగ్రవాసు, నరసింహులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, పుట్టం దేవి, మహేష్, సంతోష్, కూర్మయ్య, నాయుడు, ఉమేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై స్థానికులతో చర్చ



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపేటలోని 26వ వార్డులో కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలతో పాటు కాలనీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై స్థానికులతో చర్చించారు. నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా క్రిష్ణ మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. మంజూరైన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తానని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీఆర్ కాలనీ ప్రెసిడెంట్ చంద్ర, ప్రణీత నేచర్ బౌంటీ కాలనీ ప్రెసిడెంట్ కిరణ్, వైస్ ప్రెసిడెంట్ అమృత, కాలనీ సభ్యులు సురేష్, వెంకట్, శ్రీనివాస్, మధుసూధన్, ప్రకాష్, సుధీర్, స్మిత, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే చర్యలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హెచ్చరించారు. శనివారం గాజులరామారం డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీలో జరుగుచున్న సీసీ రోడ్డు. అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు పడకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. రాజకీయాలకతీతంగా డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ సింగారం మల్లేష్, కాలనీవాసులు ఆంజనేయులు, వీరన్న, రామకృష్ణ, సత్యరావు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ లెటర్ అందజేత



నవతెలంగాణ-కూకట్ పల్లి

కూకట్‌పల్లి డివిజన్ దయారుగూడకు చెందిన 13 ఏండ్ల బాలుడు జక్కుల ధనుష్ కుమార్ ఏడేండ్లుగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. చికిత్స నిమిత్తం పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్‌లో చేరాడు. దయారు గూడ కు చెందిన మిత్రులు మేకల రమేష్, గుండమళ్ళ రాజేందర్ బాబు సమస్యను బీఆర్ఎస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు దృష్టికి తీసుకెళ్లడంతో వారి కుటుంబాన్ని కలిసి సమస్యను తెలుసుకుని ఎల్ఓసీ ద్వారా రూ.2,50,000 మంజూరు చేయించి బాలుడిని ఆదుకున్నారు. ఎల్ఓసీ లెటర్‌ని కూకట్ పల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో ధనుష్ తల్లికి అందజేశారు.

ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్, చింతల్ బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ చాటారని పాఠశాల ఈఈఎం శివరామకృష్ణ అన్నారు. ఈ పరీక్షల్లో సత్తా చాటిన 251 విద్యార్థులకు శనివారం పాఠశాల క్యాంపస్‌లో ఆర్.ఐ. పద్మజ, ప్రిన్సిపాల్ బోయపాటి భార్గవితో కలిసి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కో-ఆర్డినేటర్ మురళీకృష్ణ, డీన్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్, సుమ, సీ బ్యాచ్ ఇన్‌చార్జి రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కృషి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంకు చెందిన వివిధ కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘాల సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు శనివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రాలు, ఆహ్వాన పత్రికలు అందజేశారు. సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించకపోతే జిల్లా పరిషత్‌లను రద్దు చేయండి



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సర్వసభ్య సమావేశంలో కాంగ్రెస్ జడ్పీ ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం కేటాయించిన కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయించకుండా ప్ర భుత్వమే వాడుకోవడంతో నిలదీశారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గ్రామాలను ప్రభుత్వమే అభివృద్ధి చేస్తుందనీ, ప్రతి ఊరిలో అన్ని మౌలిక వసతు లు ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందదనీ, తెలంగాణలో ఉన్నట్టు ఏ రాష్ట్రంలో లేదనీ, నిధులను ప్రభుత్వం వాడితే ఏమి, సర్పంచులు, మండల పరిషత్, జిల్లా పరిషత్తుల నుంచి వాడితే ఏమి, అభివృద్ధి కదా అన్నారు. ఇందుకు హరివర్ధన్ రెడ్డి స్పందిస్తూ ప్రభుత్వమే డైరెక్టుగా అభివృద్ధి పనులు చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, మంత్రులు, జిల్లా పరిషత్తులు, మండల పరిషత్‌లు, సర్పంచులు ఎందుకు అని ప్రశ్నించారు. ఇది రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందన్నారు. రాజ్యాంగం ద్వారానే వ్యవస్థలు ఏర్పాటు చేశారన్నారు. సర్పంచులు చేసే పనులు సర్పంచ్‌లు చేయాలనీ, మండల, జిల్లా పరిషత్‌లు చేసే పని అవే చేయాలనీ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేసే పనులు వారు చేయాలనీ, ఇది రాజ్యాంగం సూచించిన నియమావళి అని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నిధులను తానే వాడుకుంటుందన్నారు. స్థానిక సంస్థలకు రావాల్సిన నిధులను ఇవ్వకుండా ప్రభుత్వమే ఖర్చు చేసి ఇదంతా ప్రభుత్వమే చేస్తుందని చూపిస్తుందని నిలదీశారు.

ఎస్సీ, ఎస్టీ గురుకుల డిగ్రీ కళాశాలల్లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-శామీర్‌పేట

ఎస్సీ, ఎస్టీ గురుకుల డిగ్రీ కళాశాలల్లో 2023-24 విద్యాసంవత్సరానికిగాను మొదటి సంవత్సరం ప్రవేశాలకు టిజియుజిసెట్ నిర్వహిస్తున్నట్టు దీనికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్టు వచ్చే మార్చిలో ఇంటర్ పూర్తి చేసే విద్యార్థులు అర్హులనీ, ఈ పరిక్షకు ఫిబ్రవరి 5వ తేదీ చివరి అని శామీర్‌పేట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇశత్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్షా యాభై వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షలు మించకుండా ఉండాలని తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ని సంప్రదించాలన్నారు.

NOTICE

IN THE COURT OF XVII ADDITIONAL SENIOR CIVIL JUDGE : CITY CIVIL COURT: AT HYDERABAD
IA. NO. 454 OF 2019 IN O.S.No.1581 OF 2019

BETWEEN
Mohmmed Sadiq Farooqui .... Petitioner / Plaintiff
AND
Amina Afsar & others ....Respondent No.3/Defendants

To
Mohammad Hamid Farooqui, S/o. Late Mohammed Tahir farooqui, aged about 60 years, Occ: Private Service, R/o. Plot No.28, Road. No.14, Banjara Hills, Hyderabad.

Whereas the above named Plaintiff, has filed suit against the Defendants. Whereas the Hon'ble Court has ordered proclamation notice through paper publication. Therefore please take notice that, the above suit is posted for you appearance to 19.01.2023, and you are directed to appear before the said court on 19.01.2023 at 10.30 A.M. either personally or through an Advocate, failing which the suit will be decided according to law.

(By order of the Court)
B.DHANANJAYA
Advocate

PUBLIC NOTICE

This Public Notice is issued upon the instructions of our client by the name M/s. Varshil Builders and M/s. Varshil Builders and Developers with its registered office of Flat No. 33, SRS peals valley, beside Balaji colony, Nizampet, Hyderabad-500 090 represented by its Managing partner Sri. V. Ravi Kumar S/o. V.K. Naidu, Age:44, R/o. Plot No. 33, SRS peals Valley, beside Balaji colony, Nizampet, Hyderabad-500090.

The general public is hereby informed that Sri. Augam Pandu S/o. Late A. Nagaiah, aged about 45 years, Occ: Business, R/o. H.No. 1-64, Bachupally Village, Bachupally Mandal, Medchal-Malkajgiri District, on 08.01.2020 entered into a written agreement of sale with our client to sell an extent of 6171 square yards of land in survey no.345 of Nizampet Revenue village of Qutbullapur Mandal of Ranga District.

Our client further informed us that because of this agreement of sale, he parted with substantial sale consideration and is ever ready and willing to fulfill his part of the contract including the payment of balance consideration. Yet, due to rising land prices, the said Augam Pandu trying to alienate or dispose of the above property fraudulently and dishonestly to third parties by suppressing the agreement of sale existing in favour of our client besides non-complying his part of obligations agreed under the agreement of sale. Hence, the general public is hereby cautioned not to deal with the said property. In the event of failure, you are running the risk of all legal consequences.

G.Anil Kiran Kumar,
B.Kamalkar, M Yateendra Raju
Advocates – High Court of T.S,
D.No.4-2-71, NFC Colony,
Bandlaguda Jagir, Gandipet Mandal,
Ranga Reddy District-86.

మహారాజశ్రీ మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ (ప్రిన్సిపల్ జిల్లా జడ్జి) కోర్టు, ఖమ్మం.
ఎంవిఒపి నెం. 224/2021

బిట్వీన్ :
1) దారా సోమశేఖర సత్యవతి
2) దారా రాఘవేంద్రరావు ....క్లయిమ్ పిటీషనర్స్
మరియు
వెదురు వెంకటరెడ్డి మరియు ఇతరులు ....రెస్పాండెంట్స్

టు,
ఆర్-2) భారతి కుడుముల, భర్త : యాదగిరిరెడ్డి, వయస్సు : అడల్ట్, వృత్తి : ఓనరల్ ఆఫ్ ది క్రైమ్ వెహికల్, నివాసం : పి.నెం.18, లలిత నిలయం, సిద్ధార్థ నగర్, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్.

పైన తెలిపిన క్లయిమ్ పిటీషనర్స్, రెస్పాండెంట్ నెం.2 అయిన మీపై మోటార్ యాక్సిడెంట్ క్లయిమ్ రాబట్టుకొనుటకు పైన తెలిపిన కోర్టులో దావా వేసినారు. ఇట్టి దావా మీ హాజరు కొరకు ది. 3/2/2023న వాయిదా ఉన్నది. ఆ రోజున మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది గారి ద్వారా గాని జవాబు చెప్పుకొనుటకు పైన తెలిపిన న్యాయస్థానం నందు ఉ.గం. 10.30 ని॥లకు హాజరు కాగలరు. లేని యెడల మీ పరోక్షంలో తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

బీశ రమేష్
ఎల్ఎల్ఎం (గోల్డ్ మెడలిస్ట్)
న్యాయవాది, రోటరీనగర్, ఖమ్మం.
సెల్ : 9949923521

మహారాజశ్రీ గౌరవ ప్రిన్సిపల్ జిల్లా న్యాయస్థానము భువనగిరి., యాదాద్రిభువనగిరి జిల్లా:
O.S NO. 77 of 2015

మధ్యన:
యం.రమేశ్ గౌడ్ ..... వాది
మరియు
1. సోముల సవోదయ D/O(కి.శే) బాలరాజు వయస్సు: 42 సం॥లు వృత్తి: వ్యవసాయం. నివాసం: ప్లాటు నెం. 504, రాఘవేంద్ర టవర్స్, బాలానగర్, హైద్రాబాద్.
2. సోముల స్వప్న D/O(కి.శే) బాల్‌రాజ్ వయస్సు: 43 సం॥లు వృత్తి: వ్యవసాయం, నివాసం: 16-11-477/B/9, దిల్‌సుఖ్‌నగర్, హైద్రాబాద్.

ప్రకటన

ఇందు మూలముగా మీకు తెలియజేయునది ఏమనగా!. వాది మీపైన పై కోర్టు యందు Suit for Specific Performence of Agreement of Sale కేసు వేసినారు. తదుపరి కేసు దివి 23-01-2023 (సోమవారం) పై కోర్టుయందు మీరు హాజరు కావల్సి ఉన్నది. కావున మీరు కాని లేదా మీ తరఫున వకీలు గాని దివి. 23-01-2023 (సోమవారం) ఉదయం 10:30 ని.లకు పై కోర్టు యందు హాజరు కావల్సి ఉన్నది. లేనియెడల మీరు యేక్స్ పార్టీ అయి గౌరవ న్యాయస్థానము వారు తదుపరి ఉత్తర్వులు జారి చేయబడును

//గౌరవ న్యాయస్థానము అనుమతితో//
సం/-
నాగారం అంజయ్య
ఏర్పుల శ్రీనివాస్
న్యాయవాదులు
భువనగిరి.
సెల్: 9948128048

తేది: 5/1/2023

IN THE COURT OF THE XXth JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO.2389 OF 2019

Between:-
CANARA BANK, BANJARA HILLS, Hyderabad ....Plaintiff
AND
Sri. ABDUL KHADER S/o. Sri Gafur Abdul ....Defendant

Suit Summons to Defendant

To
Sri. Abdul Khader S/o. Sri.Gafur Abdul, Resident of 8-3-228/678/1153, Sri Ram Nagar, Yousufguda, Hyderabad -500045. ....Defendant

Please take notice that the above mentioned plaintiff filed money suit for recovery of Rs.2,49,833=16 Plus interest from the date of suit against you. The Hon'ble Court posted the suit on 20-01-2023 at 10-30 a.m. for your appearance either in person or through an advocate, failing which the suit will be heard and determined exparte.

//BY ORDER OF THE COURT//
K.V. Nageswara Rao
Advocate
Hyderabad
Counsel for Plaintiff

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE; RANGAREDDY DISTRICT COURTS: AT.L.B.NAGAR
O.S.NO.1606 OF 2021

Between:-
1. Smt.K.Bharathi, W/o. Late Sri. K.Nagabhushanam, Aged about 65 years, Occ: House hold.
2. Kasoju Prakash, S/o. Late Sri K. Nagabhushanam, Aged about 42 years, Occ: House - Hold.
3. Jaivardan Kasoju, S/o. Late Sri.K.Nagabhushanam, Aged about 42 years, Occ: House-Hold.
4. Kasoju Jai Santhosh, S/o. Late Sri.K. Nagabhushanam, Aged about 41 years, Occ : House - Hold.

All are the resident of H.No.1-8-896, Sri Ram Nagar, Nallakunta, Hyderabad - 500044. ....Plaintiffs

AND

1. Municipal Commissioner, Badangpet Municipal Corporation, Balapur Mandal, R.R.District. ... Defendants

SUMMONS

To
All Concerned

Whereas the above Plaintiffs No.1 to 4 are filed the above Suit for Declaration to declare the Plaintiffs as Absolute Owners of the suit scheduled property and Legal Heirs of the deceased Sri K.Naga bhushanam who had purchased the land bearing Plot Nos.266 & 299 in Sy.Nos.708, 709, 711, 712, 715 & 716 admeasuring 578 Sq.Yards equivalent to 483 Sq.meters situated at Nadergul Village, Saroornagar Mandal, Rangareddy District, under Nadergul Grampanchayat and the matter is posted for any objection/s from any concerned. Hence, if any person/s is/are having any objection/s claim/s they may appear before the above said Hon'ble Court on 30-01-2023 at 10.30 A.M. either in person or through an advocate with all relevant documents, failing which the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//
Sd/-
M/S. K. Vinay Kishore Yadav, S.Prabhakar,Srihari,
Advocates,
Plot No.17-2-314/1/6/A, Hanuman Road, Phoola Thota, Kurmaguda, Madannapet, Hyderabad -59



మహిళా పోరాటాలు మరింత పెరగాలి

ఐద్వా మహాసభలో నాయకుల పిలుపు

ఐద్వా ఏర్పడి 40 ఏండ్లు అవుతున్నది. 75 ఏండ్ల స్వాతంత్ర్యం, 40 ఏండ్ల మన ఉనికిని గుర్తు చేసుకుంటూ ఈ మహాసభలు జరుపుకుంటున్నాం. బీజేపీ వచ్చిన తర్వాత మతం పేరుతో దాడులు పెరిగాయి. వారి అధికారాన్ని కాపాడుకోవడం కోసం చరిత్రను సైతం వక్రీకరిస్తున్నారు. ప్రజలను తమ మాటలతో మతం మత్తులో ముంచేస్తున్నారు. ముస్లింల పట్ల వ్యతిరేకత పెంచుతున్నారు. మరోపక్క ప్రజలపై ఆర్థిక భారం పెరిగింది. అయితే దేశవ్యాప్తంగా చూస్తే కేరళలో మాత్రం మోడీకి వ్యతిరేకంగా మహిళలు ఎక్కువ శాతం ఓట్లు వేశారు. ఇందులో ఐద్వా పాత్ర కీలకం.



తిరువనంతపురం, ఎం.సి.జోసెఫిన్ నగర్ నుంచి సలీమ

తిరువనంతపురంలో జరుగుతున్న ఐద్వా 13వ జాతీయ మహాసభలు రెండో రోజు (శనివారం) ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగాయి. సెషన్ ప్రారంభానికి ముందు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తమ స్థానిక భాషలో ఉద్యమ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ప్రతినిధులను ఉత్సాహపరిచారు. అనంతరం జాతీయ కార్యదర్శి ప్రవేశ పెట్టిన జాతీయ, అంతర్జాతీయ రాజకీయ రిపోర్టుపై వివిధ రాష్ట్రాల ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణ నుంచి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె నాగలక్ష్మి, రత్నమాల, ఆంధ్రప్రదేశ్ నుంచి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు సి. హెచ్.రమణి, రాష్ట్ర కమిటీ సభ్యులు సాయిలక్ష్మీ చర్చల్లో పాల్గొన్నారు.

అలరించిన ఎగ్జిబిషన్

మహాసభల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ అలరిస్తున్నది. అందులో స్ఫూర్తిదాయక మహిళల చిత్రపటా లతో పాటు, చట్టాలు అవి ప్రారంభ మైన సంవత్సరాలతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ప్రతినిధుల్లో ఉత్సాహాన్ని నింపుతున్నది.

సామ్రాజ్యవాదంపై వ్యతిరేకత పెరుగుతోంది : మరియం ధావలె

కరోన సమయంలో 11 కోట్ల 40 లక్షల మంది ప్రజలు ఉపాధిని కోల్పోయారు. అందులో మహిళల సంఖ్య చాలా ఎక్కువ. ఇటీవల కాలంలో పాలస్తీనా, ఇజ్రాయెల్, ఇరాన్ వంటి దేశాల్లోనూ మహిళలు పితృస్వామ్య వ్యవస్థపై పోరాటం చేయడం గొప్ప విషయం. ముఖ్యంగా ఇరాన్‌లో హిజాబ్‌కు వ్యతిరేకంగా పోరాడారు. అలాగే లాటిన్ అమెరికా దేశాలైన వెనుజులా, చిలీ, బ్రెజిల్, బొలీవియా దేశాల్లో వామపక్షాలు అధికారం లోకి వచ్చాయి. ప్రపంచ వ్యాప్తంగా సామ్రా జ్యవాదం పట్ల వ్యతిరేకత ఎక్కువయిందని దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చని ధావలె తెలిపారు. రాజకీయ నివేదికపై 35 మంది చర్చల్లో పాల్గొన్నారు.

మరింతగా ఉద్యమించాలి

ఐద్వా ఏర్పడి 40 ఏండ్లు అవుతున్నది. 75 ఏండ్ల స్వాతంత్ర్యం, 40 ఏండ్ల మన ఉనికిని గుర్తు చేసుకుంటూ ఈ మహాసభలు జరుపుకుంటున్నాం. బీజేపీ వచ్చిన తర్వాత మతం పేరుతో దాడులు పెరిగాయి. వారి అధికారాన్ని కాపాడు కోవడం కోసం చరిత్రను సైతం వక్రీకరిస్తున్నారు. ప్రజలను తమ మాటలతో మతం మత్తులో ముంచే స్తున్నారు. ముస్లింల పట్ల వ్యతిరేకత పెంచుతున్నారు. మరోపక్క ప్రజలపై ఆర్థిక భారం పెరిగింది. అయితే దేశవ్యాప్తంగా చూస్తే కేరళలో మాత్రం మోడీకి వ్యతిరేకంగా మహిళలు ఎక్కువ శాతం ఓట్లు వేశారు. ఇందులో ఐద్వా పాత్ర కీలకం. అలాగే కరోనా సమయంలో పేదలందరికీ 10 కేజీల బియ్యం ఇవ్వాలని మనం డిమాండ్ చేశాం. అయితే కేంద్రం 5 కేజీలు మాత్రమే ఇచ్చింది. అది కూడా అందరికీ దక్కలేదు. ఒడిశా వంటి రాష్ట్రంలో ఒక్కపూట మాత్రమే తింటున్నారు. మధ్యాహ్న భోజన పథకం సరిగా అమలు కావడంలేదు. అలాగే బాల్య వివాహాలకు, మనువాదానికి వ్యతిరేకంగా మన పోరాటాలు మరింత తీవ్రతరం కావాలి. అలాగే అందరిలాగే మహిళలకు కూడా నచ్చినట్టు జీవించే హక్కు రాజ్యాంగం ఇచ్చింది. కానీ బీజేపీ ప్రభుత్వం మన హక్కును కాలరాస్తున్నది. ఈ సమస్యలన్నింటిపై ఈ మహాసభల్లో చర్చించి మన భవిష్యత్ ఉద్యమాలు రూపొందించుకోవాలి. ముఖ్యంగా కులదురహంకార హత్యలు, గృహహింసపైన, యువతులపై జరుగుతున్న లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా పోరాడాలి.



అమ్మాయిలపై దాడులు పెరిగాయి

బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అమ్మాయిలకు, మహిళలకు రక్షణ కరువైంది. దేశవ్యాప్తంగా దాడులు, లైంగిక వేధింపులు పెరిగాయి. తెలంగాణ, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనలు మనం ఎన్నో చూస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం తెస్తున్న నూతన విద్యా విధానాన్ని మనం ఒకసారి పరిశీలిస్తే తెలుస్తుంది. అమ్మాయిలను విద్యకు దూరం చేసే ఓ ప్రణా ళికను మోడీ ప్రభుత్వం రూపొందించింది. ఈ విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో ఐద్వా, ఎస్ఎఫ్ఐ కలిసి పనిచేయాల్సిన అవసరం చాలా వుంది.

– మయూక్ బిశ్వాస్, ఎస్ఎఫ్ఐ జాతీయ కార్యదర్శి



హిజాబ్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహిళలకు అభినందనలు...

ఇరాన్‌లో హిజాబ్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆ దేశ మహిళలకు అభినందనలు. అలాగే లాటిన్ అమెరికా దేశాల్లో వామ పక్షాలు అధికారంలోకి రావటం మనకెంతో స్ఫూర్తి దాయకం. నిత్యావసరాల ధరలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. మహిళలపై దీని ప్రభావం తీవ్రంగా పడుతున్నది. తినటానికి తిండి కూడా దొరక్క ఇబ్బంది పడుతున్నారు. యూరోపియన్ దేశాల్లో ఆర్థిక సంక్షోభం పెరగ డంతో ఐటీ ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు. దీని ప్రభావం మన దేశంపై కూడా పడింది. తెలంగాణలో డ్రగ్స్ మాఫియా వల్ల మాదకద్రవ్యాల వినియోగం బాగా పెరి గింది. దాంతో మహిళలపై లైంగిక దాడులు పెరుగుతున్నాయి. వీటిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

– నాగలక్ష్మి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు

వామపక్ష , పెట్టుబడి దారి దేశాల మధ్య తేడా కరోనా సమయంలో ప్రపంచానికి స్పష్టంగా అర్థమయింది : సాయిలక్ష్మీ, ఐద్వా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు

కోవిడ్ సమయంలో తాము అగ్ర స్థానంలో ఉన్నామని చెప్పుకునే దేశాలు కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డాయి. తమ దేశ ప్రజలకు సరైన వైద్యం అందించడంలో వెనకబడ్డాయి. వామపక్ష దేశాలు మాత్రం దానికి భిన్నంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందించాయి. వామపక్ష దేశాలకు, పెట్టుబడి దారి దేశాలకు మధ్య వున్న తేడా కరోనా సమయంలో ప్రపంచానికి స్పష్టంగా అర్థమయింది.

ఉక్కు పరిశ్రమ అమ్మకాన్ని అడ్డుకున్న ఐద్వా : సి.హెచ్.రమణి, ఐద్వా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు

కోవిడ్ సమయంలో దేశంలో మహిళలపై హింస విపరీతంగా పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో స్టీల్ ప్లాంట్ అమ్మకం పెద్ద సమస్యగా వుంది. దీనివల్ల వేల కుటుంబాలు రోడ్డున పడుతాయి. అందుకే ఉక్కు పరిశ్రమ అమ్మకాన్ని ఐద్వా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది.

పోరాటాల్లో మహిళల పాత్ర పెరిగింది : విజూ కృష్ణన్, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి

2014లో మోడీ అధికారంలోకి రాకముందు ఎన్నో చెప్పారు. బీజేపీ అధికారంలోకి వస్తే.. మహిళలకు రక్షణ కల్పిస్తామన్నారు. కాని ఇప్పటి పరిస్థితి అందుకు భిన్నంగా వుంది. దాడులు మరింత పెరిగాయి. మహిళలకు రక్షణ కరువయింది. అలాగే వ్యవసాయంలో మహిళల శ్రమ ఎక్కువ శాతంలో వుంది. వీరి శ్రమకు గుర్తింపు లేదు. అసలు మహిళలను రైతులుగానే గుర్తించడం లేదు. అందుకే భూమికి జాయింట్ పట్టాలు ఇవ్వాలని మనం డిమాండ్ చేస్తున్నాం. దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 4 లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వీరిలో మహిళలు కూడా ఉన్నారు. మరో పక్క మహిళలు ఉద్యమాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. మొన్నటి రైతు పోరాటమే దీనికి నిదర్శనం. రాబోయే రోజులో ఈ సంఖ్య మరింత పెరగాలి. భవిష్యత్‌లో విద్యార్థి, యువత, ఐద్వా అందరం కలిసి ఐక్య పోరాటాలు చేస్తేనే దేశాన్ని కాపాడుకోగలం.



తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెట్టిన బీజేపీ

దేశంలో రెండవసారి అధికారం లోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెట్టింది. దీనికోసం కులం, మతం వంటి సెంటి మెంట్‌ను వాడుకుం టున్నది. రాష్ట్రంలో అధికారంలో వున్న ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ ప్రస్తుతం బీజేపీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నది. జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయంగా నిలబడతామని చెబుతున్నది. ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా పెరిగిపోయాయి. వీటికి వ్యతిరేకంగా ఐద్వా పనిచేస్తున్నది. అలాగే చాగంటీ, గరికపాటి లాంటి వాళ్ళు తమ ప్రవచనాల్లో మహిళలను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. ఇలాంటి వాటిపై అవగాన కల్పించేందుకు ఐద్వా ఆధ్వర్యంలో కాలేజీల్లో అమ్మాయిలకు సెమినార్లు ఏర్పాటు చేస్తున్నాం.

– రత్నమాల, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

విధానాలు మారకుండా న్యాయం జరగదు విజయరాఘవన్, వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు

దేశ వ్యాప్తంగా సుమారు 57 లక్షల మంది వ్యవసాయ కార్మికులుంటే అందులో 45 లక్షల మంది మహిళలే వున్నారు. అంటే మహిళల పాత్ర ఇందులో కీలకమయింది. మా సంఘంలో కూడా 20శాతం మంది మహిళలు వున్నారు. 23వేల స్థానిక కమిటీలు వుంటే ప్రతి కమిటీకి అధ్యక్షులుగానో, కార్యదర్శిగానో మహిళలు వున్నారు. అంటే మహిళలు నాయకులుగా ముందుకు వస్తున్నారు. ఇది మరింత పెరగాలి. ప్రస్తుతం దేశాన్ని కులం, ప్రాంతం పేరుతో విభజిస్తున్నారు. ప్రభుత్వ విధానాలు మహిళలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దళితులు, ఆదివాసీలపై దాడులు పెరుగుతున్నాయి. పాలకుల విధానాలు మారకుండా మనకు న్యాయం జరగదు. అందుకే ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమిద్దాం.



పుస్తకావిష్కరణలు

- "ఆన్ ఆలిండియా ఉమెన్స్ ఆర్గనైజేషన్ టేక్స్ షేప్".. ఇందులో ఐద్వా మొదటి, రెండో మహాసభల్లో తీసుకున్న నిర్ణయాలను పొందుపరిచారు. దీన్ని ఐద్వా నాయకులు అర్చనాప్రసాద్, ఛాయ, మినతి, విమల ఆవిష్కరించారు.
- "గుమ్ నామ్ వీరంగనాయి" అనే హిందీ పుస్తకం. దీన్ని మంజీత్, చంద్రకళ ఆవిష్కరించారు.
- "ఎర్లీ స్ట్రగుల్ ఫర్ లా రిఫామ్: డౌరీ అండ్ రేప్" అనే పుస్తకాన్ని సతీ, సుధ ఆవిష్కరించారు.
- అలాగే చింత పబ్లికేషన్ వారు 30 మంది మహిళా నాయకుల జీవితాలతో తీసుకొచ్చిన మలయాళ సంపుటిని బృందా కరత్ ఆవిష్కరించారు.

నవచిత్రం

చిరంజీవి, రవితేజతో కలిసి సినిమా చేయడం నా అదష్టం



'వాల్తేరు వీరయ్య'లో కలర్ ఫుల్ ఎంటర్ టైన్ మెంట్ తో పాటు బ్యూటీఫుల్ ఎమోషన్స్ వుంటాయి: దర్శకుడు బాబీ కొల్లి ఇంటర్వ్యూ

మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబీ కొల్లి (కెఎస్ రవీంద్ర)ల మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'వాల్తేరు వీరయ్య' అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించడానికి సిద్ధంగా ఉంది. చిరంజీవి సరసన శృతి హాసన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజల పాత్రల ఇంట్రడక్షన్ గ్లింప్సెస్‌తో పాటు.. ఇద్దరూ కలసి అలరించిన పూనకాలు లోడింగ్ పాటకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అల్బమ్‌లోని బాస్ పార్టీ, నువ్వు శ్రీదేవి నేను చిరంజీవి, వాల్తేరు వీరయ్య టైటిల్ ట్రాక్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'వాల్తేరు వీరయ్య' జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదలౌతున్న నేపథ్యంలో దర్శకుడు బాబీ కొల్లి విలేఖరుల సమావేశంలో 'వాల్తేరు వీరయ్య' విశేషాలని పంచుకున్నారు.

సంక్రాంతికి భారీ పోటీ వుంది కదా.. ఒత్తిడి అనిపిస్తుందా ?

అదేంలేదండీ. వేరే నిర్మాతలు అయితే ఒత్తిడి ఉండొచ్చేమో..ఒకే నిర్మాతలు కాబట్టి రెండు ఫలితాలు బావుండాలని పాజిటివ్‌గా ఎదురుచుస్తున్నాం.

'వాల్తేరు వీరయ్య' బ్యాక్ స్టొరీ చెప్పండి ?

'వాల్తేరు వీరయ్య బ్యాక్ స్టోరీ చెప్పాలంటే ముందు నా బ్యాక్ స్టోరీ చెప్పాలి. చిరంజీవి గారికి ఒక ఫ్యాన్ బాయ్ గా 2003 నా జర్నీ మొదలైయింది. చిరంజీవి గారి సినిమాలో పని చేయా టలనే ఒక కల వుండేది. ఇప్పుడు 2023లో మెగాస్టార్ చిరంజీవి గారిని డైరెక్ట్ చేసిన సినిమా విడుదలౌతుంది. నా జీవితంలో మర్చిపోలేని స్పెషల్ మూమెంట్ ఇది.

స్వయంకషితో ఎదిగిన చిరంజీవి గారు, రవితేజ గారు లాంటి స్టార్స్‌తో వర్క్ చేయడం ఎంత కిక్ ఇచ్చింది ?

చిరంజీవి గారు, రవితేజ గారు ఎలా అయితే ఎవరి సపోర్ట్ లేకుండా వచ్చారో నేను కూడా ఏ సపోర్ట్ లేకుండా వచ్చాను. వాళ్ళిద్దరితో సినిమా చేయడం నా అదష్టం. మాస్ ఆడియన్స్ ఏం కావాలో అనే దానిపై ప్రత్యేకంగా ద్రుష్టి పెట్టి డిజైన్ చేయడం జరిగింది.

చిరంజీవి గారి సినిమా అనేసరికి ఖచ్చితంగా హిట్టు కొట్టాలనే ఒత్తిడి ఉందా ?

లేదండీ. మెగాస్టార్ గారు ఎన్నో విజయాలు బ్లాక్ బస్టర్లు అలాగే కొన్ని అపజయాలు కూడా చూసుంటారు. ఆయనకి ఉన్నంత బ్యాలెన్స్ ఎవరికీ ఉండదని కూడా చెప్పొచ్చు. అలాగే రవితేజ గారు కూడా అంతే. ఒక సినిమాకి చేయాల్సిన న్యాయం కష్టం సర్వస్వం పెడతారు. ఫలితం మాత్రం ప్రేక్షకుల చేతిలో ఉంటుందని బలంగా నమ్ముతారు. నిజానికి ఈ కథ లాక్ డౌన్ కి ముందు ఒక ఫ్యాన్ బాయ్ గానే చెప్పాను. అయితే లాక్ డౌన్ లో పరిస్థితులు మారిపోయాయి. అన్ని వర్గాల ప్రేక్షకులు ఓటీటీకీ అలవాటు పడ్డారు. డిఫరెంట్ కంటెంట్ కి అలవాటు పడ్డారు. ఈ క్రమంలో అందరినీ అలరించే కథ చెప్పాలని ప్రత్యేక ద్రుష్టి పెట్టాం. దాంట్లో నుండి వచ్చిన క్యారెక్టరే రవితేజ గారిది. ఒక ఫ్యాన్ బాయ్‌గా మొదలుపెట్టి ఒక డైరెక్టర్ గా ఇద్దరి పాత్రలని బ్యాలెన్స్ డిజైన్ చేశాను. ఇందులో చివరి వరకూ కథే గొప్పగా కనిపిస్తుంది. బీసి సెంటర్ ఆడియన్స్ తో పాటు మల్టీ ఫ్లెక్స్ ప్రేక్షకులని కూడా అలరించే అన్ని గుణాలు లక్షణాలు వాల్తేరు వీరయ్యలో కనిపిస్తాయి.

చిరంజీవి గారు, రవితేజ గారి కాంబినేషన్ ఎలా వుండబోతుంది ? వాల్తేరు వీరయ్య కథ ఏమిటి ?

ప్రతి సీన్ లో ఎంటర్ టైన్ మెంట్ వుంటుంది. అలాగే అద్భుతమైన ఎమోషన్ వుంటాయి. పండక్కి రాబోతున్న కలర్ ఫుల్ ఎంటర్ టైన్ మెంట్ తో పాటు బ్యూటీఫుల్ ఎమోషన్స్ వున్న చిత్రం వాల్తేరు వీరయ్య.

ఇందులో ముఠామేస్త్రీ గ్యాంగ్ లీడర్ లాంటి వింటేజ్ లుక్ కనిపిస్తోంది. కథ అనుకున్నపుడే ఇలా డిజైన్ చేశారా ?

వాల్తేరు వీరయ్య పాత్రలో ఆ లిబర్టీ వుంది. ఆయన లుంగీ కట్టుకోవచ్చు, బీడీ తాగొచ్చు, రౌడీ అల్లుడు స్వాగ్ ఉండొచ్చు . గ్యాంగ్ లీడర్ లా గన్ పట్టుకొని వార్ కి రావచ్చు. ఆ ఫ్రీడమ్ అంతా వీరయ్య క్యారెక్టర్ డిమాండ్ చేస్తుంది తప్పితే బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయలేదు.

దేవిశ్రీ ప్రసాద్ గారి మ్యూజిక్ గురించి ?

చిరంజీవి గారిది దేవిశ్రీ ది బ్లాక్ బస్టర్ కాంబినేషన్. వాల్తేరు వీరయ్య ఆల్బమ్ బ్లాక్ బస్టర్ అయ్యింది. సినిమా థియేటర్ కి వచ్చే ముందు మొదట గెలిచేది ఆడియో పరంగా. అలా మమ్మల్ని గెలిపించిన దేవిశ్రీ ప్రసాద్ గారికి మా టీం అందరి తరపున కృతజ్ఞతలు.

'వీరసింహారెడ్డి' ఒక విస్ఫోటనం.. చరిత్రలో నిలిచిపోతుంది

గాడ్ అఫ్ మాసస్ నటసింహ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా, బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'వీర సింహారెడ్డి'. శ్రుతి హాసన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన వీరసింహారెడ్డి టీజర్ సెన్సేషనల్ హిట్ అయ్యింది. అలాగే ఆల్బమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. జై బాలయ్య, సుగుణ సుందరి, మా బావ మనోభవాలు దెబ్బతిన్నాయి.. పాటలు బ్లాక్ బస్టర్ హిట్స్ గా ఆలరించాయి. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ఈ నెల 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ నేపథ్యంలో వీరసింహారెడ్డి చిత్ర యూనిట్ లో ఒంగోలులో మాసీవ్ ప్రీరిలీజ్ ఈవెంట్ ని చాలా గ్రాండ్ గా నిర్వహించింది. భారీగా తరలివచ్చిన అభిమానులు సమక్షంలో



మాసీవ్ ప్రీరిలీజ్ ఈవెంట్ లో నటసింహ నందమూరి బాలకష్ణ

'వీరసింహారెడ్డి' ప్రీరిలీజ్ వేడుక కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలో ప్రముఖ దర్శకుడు బి గోపాల్ చేతుల మీదగా విడుదలైన 'వీరసింహారెడ్డి' ట్రైలర్ ప్రేక్షకులు, అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించింది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. ముందుగా నాకు ధన్యమైన జన్మనిచ్చి, నన్ను మీ అందరి గుండెల్లో ఆ మహానుభావుడి స్వరూపంగా నిలిపిన దైవాంశ సంభూతుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నా తండ్రి, నా గురువు, దైవం, ఆ కారణజన్ముడికి శత జయంతి అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మా కుటుంబ సభ్యుడు దర్శకుడు బి గోపాల్ గారికి కతజ్ఞతలు. లారీ డ్రైవర్, రౌడీ ఇన్‌స్పెక్టర్, సమరసింహా రెడ్డి, నరసింహనాయుడు ఇలా చరిత్రలో నిలిచిపోయే చిత్రాలు అందించారని అన్నారు. ఈ వేడుకకు బి గోపాల్ గారు ఒక పెద్దరికాన్ని తీసుకొచ్చారని తెలిపారు.. ఇన్ని కోట్ల మంది అభిమానులని పొందానంటే అది జన్మజన్మల అనుబంధం అనిపిస్తుందని చెప్పారు.

శ్రుతి హాసన్ మాట్లాడుతూ.. మైత్రీ మూవీ మేకర్స్ కి బిగ్ థాంక్స్. వారితో ఇది నాకు మూడో సినిమా. వీరసింహారెడ్డికి పని చేసినం నటీనటులకు, సాంకేతిక నిపుణులందరికీ కతజ్ఞతలు. దర్శకుడు గోపీచంద్ గారితో ఇది నా మూడో సినిమా. పరిశ్రమలకో నాకు అన్నయ లాంటి వ్యక్తితను. తనతో మళ్ళీ మళ్ళీ వర్క్ చేయాలని వుంది. బాలకష్ణ గారితో పని చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. బాలయ్య గారు రియల్ సింహం విత్ గోల్డెన్ హార్ట్. జై బాలయ్య" అన్నారు.



ఉగాదికి టీవీ సీరియల్స్‌కి, దసరాకి సినిమాలకు టీఎఫ్‌సీసీ నంది అవార్డులు

లయన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్

తెలుగు చిత్రపరిశ్రమలోని ఉత్తమ ప్రతిభను కనబరిచిన టీవీ సీరియల్స్ మరియు సౌత్ ఇండియాలో మంచి పేరు తెచ్చుకున్న చిత్రాలకు తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నంది అవార్డులు అందజేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా భాగస్వామ్యం చేసేందుకుగాను ఇటీవల తెలంగాణ రాష్ట్ర టూరిజం, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను టీఎఫ్‌సీసీ సభ్యులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ డా॥ ప్రతాని రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ.. తెలుగు చిత్రపరిశ్రమలోని ఉత్తమ ప్రతిభను కనబరిచిన టీవీ సీరియల్స్‌కు, సౌత్ ఇండియాలో మంచి పేరు తెచ్చుకున్న చిత్రాలకు నంది అవార్డులు అందజేయాలని టూరిజం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గారిని కలవడం జరిగిందన్నారు.

తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా అష్టదిగ్బంధనం ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్

ఎమ్.కె.ఎ.కె.ఎ ఫిల్మ్ ప్రొడక్షన్స్ పతాకంపై మనోజ్ కుమార్ అగర్వాల్ నిర్మాతగా బాబా పి.ఆర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'అష్టదిగ్బం ధనం'. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సినిమాటో గ్రఫీ మినిస్టర్ 'తలసాని శ్రీనివాస్ యాదవ్ రిలీజ్ చేశారు. అష్టదిగ్బంధనం టైటిల్ చాలా బాగుందని, సినిమా విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలియజేశారు.

నటీనటులు: సూర్య భరత్ చంద్ర, విషిక కోట, విశ్వేందర్ రెడ్డి, మహేష్ రావుల్, రంజిత్, రోష్ని రజాక్, వివ రెడ్డి, నవీన్ పరమార్థ్, మణి పటేల్, విజయ్ కందగట్ల, యోగేందర్ సప్పిడి, మహమ్మద్ రజాక్, తదితరులు.

హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో దూసుకెళ్తున్న ఎఫ్ ఎమ్ 2 డబుల్ మస్తీలి



గుల్లు దాదా, తబర్, ప్రియ ప్రధాన పాత్రల్లో నటించిన హైదరాబాదీ సినిమా "ఎఫ్ ఎమ్ 2 డబుల్ మస్తీ" షాన్స్ ఫిలిమ్స్ బ్యానర్ పై మహమ్మద్ మిను ఖాన్ డైరెక్షన్‌లో, మహమ్మద్ షాహిద్ అలీ సిద్ధిక్ నిర్మించారు. ఒలి మహమ్మద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించిన ఈ సినిమా జనవరి 6న రిలిజ్ అయిన ఈ చిత్రం అన్ని సెంటర్స్ లోను హిట్ టాక్‌తో హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో రన్ అవుతోంది.. ఈ సందర్భంగా నిర్మాత మహమ్మద్ షాహిద్ అలీ సిద్ధిక్ మాట్లాడుతూ: నూతన సంవత్సరంకానుకగా జనవరి6న రిలీజ్ అయిన మా ఎఫ్ ఎమ్2 డబుల్ మస్తీ సినిమా ని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదములు. హైదరాబాదీ సినిమాగా అన్ని ఏరియాల్లో రిలీజ్ అయిన ఈ సినిమా మంచి హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో రన్ అవుతుంది. గుల్లు దాదా తమర్ ప్రియ ల నటన కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. మ్యాజిక్ స్క్రీన్ ప్లే తో అద్భుతంగా తెరకెక్కించారు డైరెక్టర్. ఈ సినిమా లో నటించిన నటి నటులకు టెక్నీషియన్స్ కు ధన్య వాదములు అని అన్నారు.


Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

నవతెలంగాణ

బిజినెస్

అమెరికాపై ఆశలు ఆవిరి..!

- భారత టెకీ ఉద్యోగార్థుల్లో నిరాశలు
- తొలగింపులతో ఆందోళనలు



హైదరాబాద్: అమెరికాన్ టెక్ దిగ్గజ కంపెనీలు వరసగా ఉద్యోగుల ను తొలగించడంతో భారత టెకీల్లో గుబులు మొదల య్యింది. మరోవైపు కొత్త నియామకాలను దాదాపుగా నిలిపి వేశాయి. దీంతో ఆ దేశంలో ఐటీ ఉద్యోగం పొందాలనే అభ్యర్థుల ఆశలు ఆవిరవుతున్నాయి. ఆర్థిక సంక్షోభం భయాలు అమెరికన్ కంపెనీలను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో అక్కడి కంపెనీలు పొదుపు చర్యల్లో భాగంగా వేల సంఖ్యల్లో ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఇటీవలి కాలంలో అమెజాన్, సేల్స్‌ఫోర్స్, మెటా, ట్విట్టర్, ఉబెర్ లాంటి దిగ్గజ కంపెనీ లు భారీ సంఖ్యలో సిబ్బందికి ఉద్వాసన పలుకుతున్నట్లు ప్రకటించగా.. కొత్త నియామకాలను దాదాపు నిలిపివేసినట్లు వెల్లడించాయి. దీంతో అమెరికన్ కంపెనీలపై భారత టెకీలు పెట్టుకున్న కలలు కల్లలుగా మారుతున్నాయి.

గడిచిన మూడు మాసాల్లో టెక్ పరిశ్రమల్లో తొలగించ బడిన ఉద్యోగుల్లో దాదాపుగా 21 శాతం మందికి ఇప్పటికీ ఉద్యోగులు లభించలేదని ఓ సర్వేలో వెల్లడయ్యింది. ఐటి పరిశ్రమలో 2023 అత్యంత చెత్త సంవత్సరంగా మారనుందని ఆ రంగం నిపుణులు పేర్కొంటున్నారు. ఇకపై హెచ్-1బి వీసాలు ఉన్నప్పటికీ ఉద్యోగాలు ఉండకపోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2022 చివరిలో అనేక మంది భారతీయ సంతతికి చెందిన ఉద్యోగులు నష్టపోయారు. అమెజాన్, సేల్స్‌ఫోర్స్ తాజాగా ప్రకటించిన ఉద్యోగుల తొలగింపు జాబితాలో అతి త్వరలోనే గూగుల్ కూడా చేరనుందని సంకేతాలు వస్తోన్నాయి. అదే జరిగితే అనేక మంది హెచ్-1బి వీసాదారుల పరిస్థితి తీవ్ర అనిశ్చిత్తిలోకి నెట్టబడే అవకాశాలున్నాయి. వాళ్ల అక్కడ 60 రోజుల్లో కొత్త ఉద్యోగం వెతుక్కోవాల్సి ఉంటుంది. అలా కాకపోతే అమెరికా నుంచి తిరిగి వెళ్లిపోవాల్సి ఉంటుంది. మరోవైపు ఉద్యోగ ఆధారిత వీసాలపై అమెరికా చార్జీలను పెంచుతుంది. హెచ్1-బి వీసా దరఖాస్తు ఫీజును 70 శాతం పెంచి 780 డాలర్లకు చేర్చింది. ఇది కూడా ఉద్యోగార్థులకు భారం కానుంది. అమెరికన్ ఐటి దిగ్గజాలు అయినా అమెజాన్‌లో 10,000 మంది, ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటాలో 11,000 మంది, గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్‌లో 10వేలు, ట్విట్టర్‌లో 5,500 మంది చొప్పున ఉద్యోగాల తొలగింపునకు ఇప్పటికే ప్రకటనలు ఇచ్చాయి. ఈ తొలగింపులు గత ఆరు నెలల నుంచి ప్రారంభమయిన విషయం తెలిసిందే. ఉన్న ఉద్యోగాలు ఊడటం, కొత్త నియామకాలు లేకపోవడంతో ఈ రంగంలోని ఉద్యోగార్థులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారని పరిశ్రమ నిపుణులు పేర్కొంటున్నారు

భారత్‌లో 1000 మందికి ఉద్వాసన

- అమెజాన్ యోచన



న్యూఢిల్లీ : టెక్, ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ భారత్‌లో 1,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా తమ ఉద్యోగుల్లో 18వేల మందికి ఉద్వాసన పలకనున్నట్లు గురువారం ఆ కంపెనీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా భారత్‌లో పని చేస్తున్న లక్ష మంది ఉద్యోగుల్లో వెయ్యి మందిని ఇంటికి పంపించడానికి కసరత్తు చేస్తోందని సమాచారం. దీంతో ఒక్క శాతం ఉద్యోగులపై ప్రభావం పడనుంది. 2022 డిసెంబర్‌లో భారత్‌లో అమెజాన్ అకాడమీని మూసివేస్తున్నట్లు ప్రకటించగా.. ఫుడ్ డెలివరీ వ్యాపార విభాగం అయినా 'అమెజాన్ ఫుడ్' కార్యకలాపాలను కూడా నిలిపి వేసిన విషయం తెలిసిందే.

బీమాలో పన్ను ప్రయోజనాలు అందించాలి

- బడ్జెట్‌పై ఐసిఐసిఐ లాంబర్డ్ జిఐసి ఎండి వినతి



హైదరాబాద్ : ప్రజల జీవితాల్లో బీమా అనేది ఎంతో ముఖ్యమైందని ఐసిఐసిఐ లాంబర్డ్ జిఐసి లిమిటెడ్ ఎండి, సిఇఒ భార్గవ్ దాస్ గుప్తా పేర్కొన్నారు. బీమా అనేది ఆవశ్యకమైన అంశంగా నిలుస్తోందని.. అవసర కాలంలో ఆదుకునే ఈ రంగానికి ఆర్థిక వెసులుబాటుని కల్పించడమే కాక, పన్ను ప్రయోజనాలు అందించాలని ఆయన కోరారు. దీంతో మరింత మంది ప్రజలు వారి కుటుంబాలకు రక్షణ కల్పించేందుకు ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. ఈ రంగానికి పన్నుల విధానంలో బడ్జెట్‌లో మరింత ప్రయోజనాలు అందించాలని కోరుకుంటున్నామన్నారు. అలా చేయడం ద్వారా ప్రజలు స్వయంగా వారికి, వారి కుటుంబాలకి బీమా కల్పించడానికి ఇది అదనపు ప్రేరణగా నిలుస్తుందన్నారు. దీర్ఘకాలంలో ఇది పాలసీదారులకు మెరుగైన అవకాశాలు కల్పించి, పరిశ్రమ ప్రజల్ని లోతుగా చేరుకోడానికి దోహదం చేస్తుందన్నారు.

జాక్‌మాకు యాంట్ గ్రూపు షాక్



బీజింగ్: చైనాకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త అయినా జాక్ మా పట్ల యాంట్ గ్రూపు వాటాదారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫిన్‌టెక్ సంస్థ యాంట్ గ్రూప్‌పై ఓటింగ్ హక్కుల ను మారుస్తూ కంపెనీ వాటాదారులు నిర్ణయం చేశారు. ఈ మేరకు కంపెనీ వ్యవస్థాపకుడు, మేనేజ్‌మెంట్, ఉద్యోగుల ఓటింగ్ హక్కుల్లో మార్పులు చేశారు. ఈ నిర్ణయం వల్ల వాటాదారుల ఆర్థిక ప్రయోజనాలకు ఏమాత్రం ఆటంకం ఏర్పడబోతోందని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. తాజా నిర్ణయంతో జాక్ మా కంపెనీపై తన నియంత్రణను కోల్పోనున్నారు. జాక్ మా చైనా ఇ-కామర్స్ దిగ్గజం అలీబాబా, యాంట్ గ్రూపు వ్యవస్థాపకులు. 2020 అక్టోబర్‌లో చైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జాక్‌మా మాట్లాడటంతో ఆయన పతనం మొదలయ్యింది.

బిఎండబ్ల్యు నుంచి కొత్త ఇవి కారు.. రూ.1.95 కోట్లు



న్యూఢిల్లీ : ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ కంపెనీ బిఎండబ్ల్యు ఇండియా తన కొత్త 2023 బిఎం డబ్ల్యు 740ఐ ఎం స్పోర్ట్, బిఎండబ్ల్యు ఐ7 వేరియంట్లను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. శనివారం ఆవిష్కరించిన బిఎండబ్ల్యు ఐ7 విద్యుత్ కారు ఎక్స్‌షోరూం ధరను రూ.1.95 కోట్లుగా నిర్ణయించింది. దీనికి బుకింగ్స్‌ను తెరిచినట్లు వెల్లడించింది. మార్చి నుంచి డెలివరీలను ప్రారంభించనున్నట్లు పేర్కొంది. చెన్నయ్ ప్లాంట్‌లో దీన్ని తయారు చేసినట్లు తెలిపింది. ఒక్క సారి ఛార్జింగ్ చేస్తే 625 కిలోమీటర్లు ప్రయాణించవచ్చని పేర్కొంది. ఇందులో రెండు విద్యుత్ మోటర్లను అమర్చింది. బిఎండబ్ల్యు740 ఐ ఎం స్పోర్ట్ వేరియంట్‌ను పెట్రోల్ వర్షన్‌లో ఆవిష్కరించగా.. దీని ధరను రూ.1.70 లక్షలుగా ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి దీన్ని డీజిల్ వేరియంట్‌లోనూ తీసుకురానున్నట్లు పేర్కొంది.

20న జిల్లాస్థాయి టీఎల్‌ఎం మేళా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయిలో ప్రాథమిక ఉపాధ్యాయులకు టీఎల్‌ఎం మేళా ఈనెల 10కి బదులుగా 20వ తేదీన నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా విద్యాశాఖాధికారులు (డీఈవో)లు అందుకు సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మానవీయ సంస్కరణలకు ఆద్యుడు పీవీ

మాజీ ప్రధాని మన్మోహన్ మీడియా సలహాదారు సంజయ బారు

- ఎప్పుడు ఏం అందించాలో తెలిసిన విజనరీ పీవీ: మాజీ ఐపీఎస్ లక్ష్మీ నారాయణ



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మానవీయ సంస్కరణలను ప్రవేశపెట్టిన మహనీయుడు మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు అని సీనియర్ జర్నలిస్ట్, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మీడియా సలహాదారు సంజయ బారు అన్నారు. 2015 నుంచి ఐదు నుంచి ఆరు శాతం మధ్యే ఆర్థికవృద్ధి రేటు నడుస్తున్నదనీ, సమీపకాలంలో కోలుకునే అవకాశమూ కనిపించడం లేదని అభిప్రాయ పడ్డారు. ఆర్థిక సంస్కరణల్లోనూ మిడిల్ పాత్ విధానం ద్వారా భవిష్యత్ లక్ష్యాలకు బాటలు వేశారని గుర్తు చేశారు. హైదరాబాద్‌లో పీవీ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "బిట్వీన్ ఇందిరా గాంధీ అండ్ నరేంద్ర మోడీ... ది ట్రాన్స్‌ఫర్మేటివ్ పొలిటికల్ ఎకానమీ ఆఫ్ ప్రైమ్ మినిస్టర్ నరసింహారావు" అనే అంశంపై సంజయబారు స్మారక ఉపన్యాసం చేశారు. విదేశాంగ విధానాల్లోనూ పీవీ తనదైన ముద్ర వేశారని చెప్పారు. పీవీ తర్వాత ప్రధానులుగా బాధ్యతలు చేపట్టిన వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ కూడా పీవీ విధానాల్ని అనుసరించారని వివరించారు. 1994లో కాశ్మీర్‌పై జెనీవాలో జరిగిన యూఎన్ మానవ హక్కుల సమావేశానికి భారదేశ అధికార ప్రతినిధిగా ప్రతిపక్ష నేత వాజ్‌పేయిని పంపించిన రాజనీతిజ్ఞుడు పీవీ అని సంజయ బారు కొనియాడారు. దేశానికి ఎంతో గొప్ప సేవ చేసిన పీవీకి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ భారతరత్న ఇవ్వకపోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.

గురుకుల పాఠశాలలు గొప్ప వనరులు:లక్ష్మినారాయణ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన గురుకుల, ప్రధానిగా ఉన్నప్పుడు తీసుకొచ్చిన నవోదయ విద్యాలయాలు దేశానికి గొప్ప మానవ వనరుల్ని అందించాయని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ అన్నారు. పీవీ ప్రారంభించిన కొడిహనహళ్లి గురుకుల పాఠశాలలో చదువుకున్న విద్యార్థిగా ఆయన గురించి మాట్లాడే అవకాశం లభించడం తన అదృష్టమని అన్నారు. పీవీ రోరింగ్ లయన్, కంప్లీట్ మ్యాన్ అని చెప్పారు.

పీవీ నిరంతర అధ్యయనశీలి: పీవీ ప్రభాకర్ రావు

పంజాబ్, అసోం, కాశ్మీర్, కావేరీ వివాదాల పరిష్కారం పీవీ కృషి ఫలితమేనని పీవీ తనయుడు, పీవీ గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ పీవీ ప్రభాకర్ రావు అన్నారు. పీవీ నరసింహారావు వివిధ రంగాల్లో చేసిన కృషిపై ప్రభాకర్ రావు రాసిన వ్యాస సంకలనం "మబ్బుల చాటున సూరీడు" పుస్త కాన్ని సంజయ బారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, సీనియర్ జర్నలిస్టులు కె.రామ చంద్ర మూర్తి, మాశర్మ, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభా కర్‌రావు, ప్రొఫెసర్ కిషన్‌రావు, పీవీ కుటుంబ సభ్యులు,అభిమానులు, ఆత్మీయులు పాల్గొన్నారు.

పట్టా రైతులతో సమానంగానే అసైన్డ్ భూ రైతులకు కూడా పరిహారం హైకోర్టు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

భూసేకరణలో పట్టా భూములతోపాటు అసైన్డ్ రైతులకు సమానంగా పరిహారం ఇవ్వాల్సిందేనని హైకోర్టు ఇటీవల తీర్పు చెప్పింది. ప్రభుత్వం వేసిన అప్పీల్‌ను డిస్మిస్ చేస్తూ తీర్పు చెప్పింది. నల్లగొండ జిల్లా ఉదయ సముద్రం రిజర్వాయర్ నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం సేకరించిన భూముల్లో పట్టాదారులు, అసైనీలు ఉన్నారు. పట్టాదారులతో సమానంగా అసైనీలకు కూడా పరి హారం ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును జిల్లా కలెక్టర్ సవాల్ చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారించింది. సింగిల్ జడ్జి ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. పట్టాదారు రైతులతో సమానంగానే అసైన్డు భూముల రైతులకు కూడా పరిహారం ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు ఇస్తూ తీర్పు చెప్పింది.

పెరిగిన మధ్యాహ్న భోజనం వంట రేట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మధ్యాహ్న భోజనం వంట రేట్లను కేంద్ర ప్రభుత్వం పెంచింది. పెరిగిన రేట్లు అక్టోబర్ ఒకటి నుంచి అమల్లోకి రానున్నాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పెంచిన రేట్లను రాష్ట్రం 60 శాతం, కేంద్రం 40 నిష్పత్తి ప్రకారం నిధులు భరిస్తాయి. అయితే తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తున్న సంగతి తెలిసిందే. మధ్యాహ్న భోజన పథకంలో వంట రేట్లను కేంద్ర ప్రభుత్వం పెంచింది. ఇప్పటి వరకు ప్రాథమిక పాఠశాలల్లోని ఒక్కో విద్యార్థికి రూ.4.97 చెల్లిస్తుండగా, దాన్ని రూ.5.45పైసలకు పెంచింది. ప్రాథమికోన్నత పాఠశాలల్లోని ఒక్కో విద్యార్థికి ఇప్పటి వరకు రూ.7.45 ఇస్తుండగా, దాన్ని రూ.8.17కు పెంచుతున్నట్టు ప్రకటించింది. ఇది కోడిగుడ్డు ధరతో సంబంధం లేకుండా ప్రభుత్వాలు చెల్లిస్తాయి. తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు ఇస్తున్న రూ.9.95ని రూ.10.67 పైసలకు పెంచింది.

డిసెంబర్‌లో ఎన్నికల బాండ్ల అమ్మకాలు రూ.232 కోట్లు

న్యూఢిల్లీ : డిసెంబర్‌లో కేంద్రం చేపట్టిన 24వ విడత ఎన్నికల బాండ్ల పథకంలో రూ.232.10 కోట్లు విలువజేసే బాండ్లు అమ్ముడుపోయాయని ఎస్‌బీఐ వెల్లడించింది. బాండ్ల అమ్మకాలు అత్యధికంగా ముంబయి నుంచి ఉన్నాయని తెలిపింది. ఆయా రాజకీయ పార్టీలు తమకు అందిన విరాళాల్ని న్యూఢిల్లీలో నగదుగా మార్చుకున్నాయని ఆర్టీఐ దరఖాస్తుకు సమాధానంగా ఎస్‌బీఐ తాజా సమాచారాన్ని విడుదల చేసింది. ఈ వివరాల ప్రకారం, గత ఏడాది డిసెంబర్ 5 నుంచి 12 మధ్య దేశవ్యాప్తంగా ఎస్‌బీఐ ప్రధాన శాఖల్లో ఎన్నికల బాండ్ల అమ్మకాల్ని కేంద్రం ప్రారంభించింది. గుజరాత్ ఎన్నికల పోలింగ్ ఓ వైపు జరుగుతుండగానే, మరోవైపు బాండ్ల అమ్మకాలు మొదలయ్యాయి.

మొత్తం రూ.232 కోట్ల విలువజేసే బాండ్లు అమ్ముడుపోయాయి. ఇందులో రూ.114 కోట్లు ఒక్క ముంబయి నగరం నుంచి వచ్చాయి. ఆ తర్వాత అత్యధికంగా రూ.56 కోట్లు హైదరాబాద్, చెన్నై నుంచి రూ.30 కోట్లు విరాళాలుగా అందాయి. న్యూఢిల్లీ ఎస్‌బీఐ శాఖలో రూ.16.10 కోట్లు, కోల్‌కతాలో రూ.16 కోట్లు విలువజేసే బాండ్లు అమ్ముడుపోయాయి. మొత్తం విరాళాల్లో రూ.194 కోట్ల రూపాయల్ని ఆయా పార్టీలు న్యూఢిల్లీలోని తమ ఖాతాల్లో నగదుగా మార్చుకున్నాయి. మోడీ సర్కార్ ఎన్నికల బాండ్ల పథకాన్ని 2018లో తీసుకొచ్చింది. ఇప్పటివరకూ 20,734 బాండ్లు అమ్ముడుపోయాయి. తద్వారా ఆయా రాజకీయ పార్టీలకు రూ.11,699 కోట్లు విరాళాలుగా అందాయి. హైదరాబాద్ నుంచి రూ.2030 కోట్లు విలువజేసే బాండ్లు అమ్ముడుపోయాయి.

ఘనంగా ఫిన్‌టెక్ ఎడ్వైజర్ లోన్స్ ప్యారడైజ్ ఎనిమిదో వార్షికోత్సవం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రుణదాతలు, రుణ గ్రహీతల నడుమ అంతరాలను పూరించే సుప్రసిద్ధ ఫిన్‌టెక్ ఎడ్వైజర్ లోన్స్ ప్యారడైజ్ సంస్థ ఎనిమిదో వార్షికోత్సవం శనివారం హైదరాబాద్‌లోని లియోనియాలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఫిన్‌ఫ్రీ ఎంటర్ ప్రైజెస్ కో-ఫౌండర్ ఇర్షాద్ మెహమ్మద్, బినోద్‌కుమార్ సాహూ మాట్లాడుతూ..తమ సంస్థ వినియోగదారులు అత్యుత్తమ ఆర్థిక నిర్ణయాలను తీసుకునేలా మార్గనిర్దేశనం చేస్తుందని తెలిపారు. సరసమైన వడ్డీరేట్లు, నియమ నిబంధనలకు లోబడి తక్షణమే రుణాలను పొందేలా సహాయపడుతామని చెప్పారు. ప్రస్తుతం వ్యక్తిగత, వ్యాపార, మార్టిగేజ్, గృహ రుణాలను అందిస్తున్నామని తెలిపారు. ప్రధానంగా దేశ వ్యాప్తంగా అన్ని ప్రయివేటు బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలతో కలిసి పనిచేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం రూ.1200 కోట్ల డిస్బర్స్‌మెంట్ చేశామని తెలిపారు. ప్రస్తుతం తమ సంస్థలో 300కు పైగా సిబ్బంది పనిచేస్తున్నారనీ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంఖ్యను వెయ్యి మందికి పెంచి రూ.2,500 కోట్ల లక్ష్యాన్ని చేరుకోవాలనుకుంటున్నామని తెలిపారు.

రోడ్ల దుస్థితిపై పట్టింపేది..

- సీపీఐ(ఎం) నాయకుల రాస్తారోకో



నవతెలంగాణ- మంచిర్యాల

మంచిర్యాల జిల్లా కేంద్రం లో రోడ్ల దుస్థితిపై ప్రజా ప్రతి నిధులకు, అధికారులకు పంట్టిం పులేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి విమర్శిం చారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక ఫ్లైఓవర్ బ్రిడ్జితోపాటు బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో రోడ్ల దుస్థితిపై రాస్తారోకో చేపట్టగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సంకె రవి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి, బైపాస్, ఇస్లాంపూర్ ప్రాంతాల్లో రోడ్లన్నీ ప్రమాదకరంగా ఉన్నప్పటికీ కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, ఆర్ అండ్ బీ శాఖ, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు వీధి పాలవుతున్నాయని తెలిపారు. దుమ్ము ధూళి వ్యాపించడంతో సమీప ఇండ్ల జనాల పరిస్థితి దయనీయంగా మారిందని, రోడ్ల దుస్థితిపై ఇప్పటికైనా స్పందించకుంటే పట్టణ దిగ్బంధ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి రోడ్ల సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, నాయకులు గోమసా ప్రకాష్, దాసరి రాజేశ్వరి, కనికరం అశోక్, దూలం శ్రీనివాస్, గుమసా అశోక్, దాగం రాజారం, జిల్లా కమిటీ సభ్యులు అబ్బుజు రమణ, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

సైదాబాద్ లోకాయుక్త బస్తీవాసులకు అండగా ఉంటాం : బండి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సైదాబాద్‌లోని లోకాయుక్త బస్తీలో 50 ఏండ్లుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారి నివాసాలను కూల్చేయడం దుర్మార్గమనీ, ఆ బస్తీవాసుల పోరాటానికి తాము అండగా ఉంటామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ప్రకటించారు.శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో లోకాయుక్త బస్తీవాసులు బండిని కలిశారు. 50 ఏండ్లుగా అక్కడే ఉంటున్నామనీ, కరెంటు బిల్లులు కడుతున్నామని చెప్పారు. రాత్రికి రాత్రే తమ గుడిసెలను కూల్చేయడం వల్ల తమ రేషన్, ఆధార్‌కార్డులు, పిల్లల సర్టిఫికెట్లను, సామాగ్రిని కోల్పోవాల్సి వచ్చిందని వాపోయారు.

తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ..బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేసి అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బాధితుల పక్షాన న్యాయపోరాటం చేస్తామన్నారు.

బాబుకు జన్మనిచ్చాక.. తల్లి మృతి

- వైద్యుల నిర్లక్ష్యంతోనే.. : కుటుంబీకుల ఆందోళన
- ఫిట్స్.. గుండెపోటు వచ్చింది : సూపరింటెండెంట్





నవతెలంగాణ-ఆర్మూర్

బాబుకు జన్మనిచ్చాక.. బాలింత మృతిచెందింది. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఆస్పత్రిలో శనివారం జరిగింది. అయితే, వైద్యుల నిర్లక్ష్యంతోనే బాలింత మృతిచెందిందని ఆరోపిస్తూ కుటుంబీకులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. వివరాలిలా ఉన్నాయి.. డొంకేశ్వర్‌కు చెందిన శ్రీలత(27)కు పురిటి నొప్పులు రావడంతో ఆర్మూర్ ప్రభుత్వ ఆస్పత్రికి శుక్రవారం సాయంత్రం తీసుకొచ్చారు. శనివారం ఉదయం గైనకాలజిస్ట్ నార్మల్ డెలివరీ చేయగా బాబు పుట్టాడు. అనంతరం గంట తర్వాత బాలింత మృతి చెందింది. అయితే, వైద్యుల నిర్లక్ష్యం వల్లేనంటూ కుటుంబీకులు ఆరోపించారు. ఈ విషయమై పట్టణ ఆస్పత్రి సూపరింటెండెంట్ నాగరాజును వివరణ కోరగా,, బాలింత శ్రీలతకు ఫీట్స్.. గుండె పోటు రావడం తోనే మృతి చెందినట్టు తెలిపారు.

ఆస్పత్రి ఎదుట కుటుంబీకుల ఆందోళన

కుటుంబీకులు ఆస్పత్రి ఎదుట ధర్నా చేపట్టారు. చికిత్స చేసిన వైద్యురాలు బయటకు వచ్చి సమాధానం చెప్పాలని నినాదాలు చేశారు. పురిటి నొప్పులు బాగా వస్తున్నాయని ఆపరేషన్ చేయాలని ఎంత చెప్పినా వైద్యులు పట్టించుకోలే దని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు వచ్చి వారిని శాంతింపజేశారు.

యమహా షోరూమ్‌లో సీబీఐ సోదాలు

- బ్యాంకు రుణాన్ని దారి మళ్లించారని ఆరోపణలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

కోట్లలో బ్యాంకు రుణాన్ని తీసుకొని ఆ నిధులను దారి మళ్లించారనే ఆరోపణలపై పాతబస్తీలోని ఒక యమహా షోరూమ్ యజమాని కార్యాలయంలో శనివారం సీబీఐ అధికారులు సోదాలు నిర్వహించారు. సీబీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఖాన్ అనే మోటారు వాహనాల డీలరు ఒకరు ప్రభుత్వ బ్యాంకు నుంచి గతంలో భారీ మొత్తంలో రుణాలు తీసుకున్నారు. ఆ రుణాన్ని చంద్రాయణగుట్టలో యమహా షోరూమ్ తెరవడానికని తీసుకున్నారు. అనంతరం ఆ షోరూమ్‌ను కొద్ది రోజుల తర్వాత మూసివేశారు. ఆ రుణాన్ని బ్యాంకుకు ఇచ్చిన మాట ప్రకారం కాకుండా ఇతర పనులను నిధులను మళ్లించారనీ, అంతేగాక దాని బకాయిలు కూడా చెల్లించలేదని బ్యాంకు అధికారులు సీబీఐకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఫిర్యాదు అందుకున్న సీబీఐ అధికారులు ఖాన్‌కు చెందిన యమహా షోరూమ్ కార్యాలయంలో సోదాలు నిర్వహించి కొన్ని కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. సదరు వ్యాపారి పాతబస్తీకి చెందిన ప్రముఖ మహిళా డాక్టర్ భర్త అని తెలుస్తున్నది. ఈ కేసు దర్యాప్తులో ఉన్నట్టు సీబీఐ అధికారులు చెప్పారు.

మోడీకి కేసీఆర్‌కి పెద్ద తేడా ఏమీ లేదు

- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చుతున్నారని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ విమర్శించారు. సీఎం కేసీఆర్ మాత్రం ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కొంటున్నారని తెలిపారు. మోడీకి కేసీఆర్‌కు పెద్ద తేడా ఏమీ లేదని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మాజీ ఎంపీలు బలరాంనాయక్, సిరిసిల్ల రాజయ్య, సురేష్‌శెట్కర్, అంజన్‌కుమార్ యాదవ్, మల్లు రవితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. గారడీ మాటలతో కేసీఆర్ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని రాజకీయ వ్యభిచార కేంద్రంగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలు గమనిస్తున్న తరుణంలో ఎమ్మెల్యేల కొనుగోలు అంశాన్ని ముందుకు తెచ్చారని విమర్శించారు. ఫామ్‌హౌజ్ ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఉన్న ముగ్గురు హస్తం గుర్తుపై గెలిచిన వారేనన్నారు. ఏదో తానే పట్టుకున్నట్టుగా కేసీఆర్ డ్రామాలు చేస్తున్నారని చెప్పారు. రేవంత్‌రెడ్డి పార్టీ మారినప్పుడు స్పీకర్ ఫార్మట్ రాజీనామా సమర్పించారని గుర్తు చేశారు. పార్టీ మారిన 12 మంది ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరారు. విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రరెడ్డిని ఆ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ ఫిరాయింపులపై సీబీఐ విచారణ జరపించాలని కోరారు. ఇదే అంశంపై త్వరలో సీఎస్, గవర్నర్, డీజీపీని కలిసి ఫిర్యాదు చేస్తామని వివరించారు.

వ్యాపారుల కోసం కామారెడ్డి మాస్టర్ ప్లాన్

- కోదండరెడ్డి, అన్వేష్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చేందుకు కామారెడ్డి మాస్టర్‌ప్లాన్ తెచ్చిందని కిసాన్ కాంగ్రెస్ జాతీయ నాయకులు, రాష్ట్ర చైర్మెన్ సుంకేట అన్వేష్‌రెడ్డి విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా రైతులు చేసిన ఉద్యమంలో బీజేపీ హంగామా చేసిందని ఎద్దేవా చేశారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు. కామారెడ్డి జిల్లాలో రైతాంగం పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారని గుర్తు చేశారు. పోలీసులు ఎంత ఇబ్బంది పెట్టినప్పటికీ రైతులు తమ నిరసనను కొనసాగించారని చెప్పారు. తక్కువ ధరకు భూమి సేకరించి, ఆ తర్వాత వ్యాపారవేత్తలకు కట్టబెట్టేందుకు మాస్టర్ ప్లాన్ చేశారని వమిర్శించారు. సమగ్ర వ్యవసాయ ప్రణాళిక కామారెడ్డికి పెడితే, వేల ఎకరాల సాగు జరుగుతుందన్నారు. గ్రామాల్లో పర్యటించి, రైతులకు భరోసా కల్పిస్తామన్నారు.

మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలి

- ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మెన్ మెట్టుసాయి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర చైర్మెన్ మెట్టుసాయికుమార్ డిమాండ్ చేశారు. మూడు నెలల్లో సమస్యలను పరిష్కారించకపోతే మత్స్యశాఖ మంత్రిని జిల్లాల్లో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఫిషర్మెన్ రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామగ్రామాన మత్స్యకారుల సమస్యలపై కమిటీ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. జిల్లా మత్స్యకార అధికారులకు పలు సమస్యలపై వినతిపత్రాలు సమర్పిస్తామనీ, అప్పటికీ పరిష్కారం కాకపోతే మత్స్యభవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. అంతేకాకుండా మత్స్యకారుల సమస్యలపై సిట్టింగ్ జడ్జిగానీ, రిటైర్డ్ ఐఏఎస్‌తో కమిటీ వేయాలని డిమాండ్ చేశారు.

26 నుంచి హాత్‌సే హాత్ జోడో కార్యక్రమం

- మహేష్ కుమార్ గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాహుల్‌గాంధీ భారత్ జోడో మాత్ర స్పూర్తితో ఈనెల 26న హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శనివారం గాంధీభవన్‌లో జూమ్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. రెండు నెలలపాటు అన్ని గ్రామాల్లో పాదయాత్రలు చేయాలని కోరారు. రాహుల్ గాంధీ ప్రసంగాలను, బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాలపై చార్జిషీట్లను ప్రజలకు అందించాలని కోరారు. ఈనెల 9న సర్పంచులసమస్యలపై ధర్నా నిర్వహిస్తామనీ, కార్యకర్తలు కదిలి రావాలన్నారు. జూమ్ సమావేశంలో ఉపాధ్యక్షులు మల్లు రవి, చామల కిరణ్ రెడ్డి, రాములు నాయక్ పాల్గొన్నారు.

కర్ణాటక ఎన్నికల పరిశీలకులుగా పొన్నం, హర్కర

రాబోయే కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల కోసం పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఏఐసీసీ పరిశీలకులను నియమించింది. శనివారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు. హావేరి పార్లమెంట్ నియోజకవర్గానికి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌ను, కోలార్ ఎస్సీ పార్లమెంట్ నియోజక వర్గానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు హర్కర వేణుగోపాల్‌ను పరిశీలకులుగా నియమించారు.

టీచింగ్ స్టాఫ్ భర్తీ జీవోపై స్టే

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గవర్నమెంట్ ఆయుర్వేదిక్ కాలేజీల్లో టీచింగ్ స్టాఫ్ పోస్టుల్ని నేరుగా భర్తీ చేయకపోవడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. నాన్‌టీచింగ్ స్టాఫ్‌ను ఆ పోస్టుల్లో భర్తీ చేసేలా ప్రభుత్వం జీవో ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన రిట్లను ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని డివిజన్ బెంచ్ విచారించింది. నాన్ టీచింగ్ వాళ్లను టీచింగ్ పోస్టుల్లో భర్తీ చేయడాన్ని ఆపాలంది. వరంగల్ జిల్లాకు చెందిన డాక్టర్ నీలిమ, ఇతరులు వేసిన పిటిషన్లల్లో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. నాన్ టీచింగ్ కేడర్ ఉద్యోగులను టీచింగ్‌లో భర్తీ చేయడాన్ని తప్పుపట్టింది.

ఆదివారం, రెండో శనివారం పరీక్షలు తప్పనిసరికాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి విద్యార్థులకు ఆదివారం, రెండో శనివారం ప్రత్యేక పరీక్షలను నిర్వహించడం తప్పనిసరి కాదని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ ఎం రాధారెడ్డి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఆదివారం, రెండో శనివారం ప్రత్యేక పరీక్షలను నిర్వహించాలంటూ పాఠశాల హెడ్మాస్టర్ల (హెచ్‌ఎం)పై ఒత్తిడి చేయొద్దని కోరారు. పాఠశాల పనిదినాల్లోనే ఆ పరీక్షలను నిర్వహించాలని డీఈవోలను ఆదేశించారు.

రైతులపై లాఠీచార్జిని ఖండిస్తున్నాం : తరుణ్‌చుగ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కామారెడ్డిలో రైతులపై పోలీసుల లాఠీచార్జిని, తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇన్‌చార్జి తరుణ్‌చుగ్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.